RNI.No.TELTEL/2000/00272

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam

ASHISH MEDIA SERVICES (AMS)

You can download news from our 'AMS News Agency'

Logon to our website and register.

www.ashishmediaservices.blogspot.com

Contant No. :9247698676

# వుదయం

Simultaneously published from Hyderabad, Adilabad, Khammam, Karimnagar, Guntur & Warangal

**రిపోర్టర్లు కావలెను...**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో
వుదయం తెలుగు దిన పత్రికకు రిపోర్టర్లుగా
పని చేయుటకు ఆసక్తిగల,
అనుభవజ్ఞులైన అభ్యర్థులు కావలెను.

- సిరికొండ అగస్టిన్
BA. L.L.B., M.C.J.
వుదయం ఎడిటర్

సెల్: 9247698676

సంపుటి : 28 ‖ సంచిక :142 ‖ హైదరాబాద్ ‖ మంగళవారం,జూలై 01, 2025 ‖ VOODAYAM Telugu Daily ‖ వెల : రూ. 3.00 ‖ పేజీలు : 12







# పాశమైలారంలో పేలిన రియాక్టర్

- ఫ్యాక్టరీ పేలుడులో 12 మంది మృతి
- శిథిలాల కింద మరికొంతమంది కార్మికులు!
- ఫ్యాక్టరీలో చెల్లాచెదురుగా పడిపోయిన కార్మికులు
- పేలుడు ధాటికి కుప్పకూలిన రియాక్టర్ షెడ్
- శిథిలాల కింద మరికొంతమంది కార్మికులు!
- పాశమైలారంలో పరిశ్రమ వద్ద ఉద్రిక్తత..
- భారీగా పోలీసులు మోహరింపు
- పరిశ్రమలోకి చొచ్చుకెళ్లేందుకు కార్మికుల కుటుంబాలు యత్నించాయి
- తమ వారి ఆచూకీ తెలపాలంటూ బంధువులు ఆవేదన

3

## క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలి

- పాశమైలారం ఘటనపై సీఎం రేవంత్ దిగ్భ్రాంతి..
- సంగారెడ్డి జిల్లా పాశమైలారంలో భారీ పేలుడు ఘటన
- సిగాచీ రసాయన పరిశ్రమలో పేలిన రియాక్టర్
- ప్రమాదంలో 8 మంది కార్మికులు దుర్మరణం
- ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర విచారం, అధికారులకు ఆదేశాలు






## 'మీకో దండం.. మీ పార్టీకో దండం'

- బీజేపీకి రాజాసింగ్ రాజీనామా
- రాంచందర్‌రావుకు పార్టీ పగ్గాలు అప్పగించడంపై తీవ్ర అసంతృప్తితో ఉన్నా
- బీజేపీ అధ్యక్ష పదవికి నామినేషన్ వేయాలనుకున్నా
- కానీ, నా మద్దతుదారుల్ని బెదిరించారు.
- నామినేషన్ వేయడానికి వస్తే.. వేయనివ్వలేదు.
- తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాలని ఎంతో పోరాడాం.

## శాంతి భద్రతలు, దేశ రక్షణ విషయంలో
# రాజీ పడే ప్రసక్తే లేదు

- కేంద్రమంత్రి అమిత్ షాపై టీపీసీసీ చీఫ్ ఫైర్
- దేశంపై దాడి చేసిన టెర్రరిస్ట్‌ల విషయంలో బీజేపీ ఎలాంటి ధోరణి వ్యవహరించిందో అంతా చూశారు
- కాంగ్రెస్ పార్టీ నక్సల్స్‌ను ప్రోత్సహిస్తుందని కేంద్ర మంత్రి చెప్పడం విడ్డురంగా ఉంది
- ఆపరేషన్ కగార్ విషయంలో నక్సల్స్‌తో చర్చలు జరపాలని కోరడం తప్పా
- పాకిస్తాన్‌తో యుద్ధం చేసి ట్రంప్ చెప్తే మధ్యలో ఆపేశారు




హైదరాబాద్

కాంగ్రెస్ పార్టీ గురించి కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తీవ్రంగా ఖండించారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ నక్సల్స్‌ను ప్రోత్సహిస్తుందని కేంద్ర మంత్రి చెప్పడం విడ్డురంగా ఉందన్నారు. ఆపరేషన్ కగార్ విషయంలో నక్సల్స్‌తో చర్చలు జరపాలని కోరడం తప్పా అని ప్రశ్నించారు. దేశంపై దాడి చేసిన టెర్రరిస్ట్‌ల విషయంలో బీజేపీ ఎలాంటి ధోరణి వ్యవహరించిందో అంతా చూశారన్నారు. 'ట్రంప్ ఆదేశిస్తే.. టెర్రరిస్ట్‌ల విషయంలో వెనకడుగు వేసిన మీరా మమ్మల్ని విమర్శలు చేసేది' అంటూ ఫైర్ అయ్యారు. శాంతి భద్రతలు, దేశ రక్షణ విషయంలో కాంగ్రెస్ రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. పాకిస్తాన్‌తో యుద్ధం చేసి ట్రంప్ చెప్తే మధ్యలో ఆపేశారని దుయ్యబట్టారు. దేశ పౌరులు లెఫ్ట్ ఉద్యమంలో ఉంటే వారితో సీజ్ ఫైర్ చేసి వారితో ఎందుకు చర్చలు జరపరని ప్రశ్నించారు. కేంద్రంలో - మిగతా3లో



## పాశమైలారం ఘటన బాధాకరం

- ప్రధాని నరేంద్ర మోదీ
- చాలా మంది ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరం
- క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను
- మృతుల బంధువులకు పీఎంఎన్‌ఆర్‌ఎఫ్ నుండి రూ. 2 లక్షలు, క్షతగాత్రులకు రూ.50,000 ఎక్స్ గ్రేషియా



## లలిత్‌మోదీకి సుప్రీంలో చుక్కెదురు

- చట్టం నిబంధనలను ఉల్లంఘించిన కేసులో లలిత్ మోదీకి ఈడీ రూ.10.65 కోట్ల జరిమానా
- బీసీసీఐ నిబంధనల ప్రకారం ఆఫీస్ బేరర్లు అధికారిక విధుల్లో ఉన్నప్పుడు సమస్య వస్తే ఆ సంస్థే వారికి నష్టపరిహారం చెల్లించాలి

# బీజేపీ హైకమాండ్ కీలక నిర్ణయం..
# తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా రామచందర్ రావు!

- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎవరు అనే సస్పెన్స్‌కు తెర
- మాజీ ఎమ్మెల్సీ రామచందర్ రావు పేరు బీజేపీ అధిష్టానం ఖరారు చేసినట్టు సమాచారం.
- అధ్యక్ష ఎన్నికకు పెద్దగా పోటీ లేకుండానే.. అందరి సమ్మతితో ఎన్నిక జరిపే విధంగా హైకమాండ్ ఈ నిర్ణయం
- రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నికకు సంబంధించిన అంశంపై పార్టీ నాయకత్వం ఇప్పటికే సన్నాహక సమావేశం

హైదరాబాద్

తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎవరు అనే సస్పెన్స్‌కు తెరపడినట్టు తెలుస్తోంది. మాజీ ఎమ్మెల్సీ రామచందర్ రావు పేరు బీజేపీ అధిష్టానం ఖరారు చేసినట్టు సమాచారం. ఈ మేరకు సోమవారం ఉదయం హైకమాండ్ నుంచి ఆయనకు ఫోన్ వచ్చినట్టు తెలిసింది. ఈ నేపథ్యంలో మధ్యాహ్నం రెండు గంటలకు రామచందర్ రావు నామినేషన్ దాఖలు చేయనున్నారు. అధ్యక్ష ఎన్నికకు పెద్దగా పోటీ లేకుండానే.. అందరి సమ్మతితో ఎన్నిక జరిపే విధంగా హైకమాండ్ ఈ నిర్ణయం తీసుకుంది. మరోవైపు.. తెలంగాణలో బీజేపీలోని కీలక నేతలకు హైకమాండ్ నుంచి ఫోన్లు వచ్చినట్టు తెలుస్తోంది. ఉదయం 11 గంటలకు అధికారికంగా అధ్యక్ష అభ్యర్థికి సమాచారం ఇస్తామన్న హైకమాండ్ స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో అందరూ అందుబాటులో ఉండాలంటూ పలువురు నేతలకు సమాచారం ఇచ్చారు. దీంతో, సదరు నేతలంతా 11 గంటలకు వచ్చే కాల్ కోసం ఎదురు చూస్తున్నట్టు సమాచారం. బీజేపీ రాష్ట్ర అధ్యక్ష ఎన్నికకు సోమవారం - మిగతా3లో



## చైనీస్ కంపెనీతో ఒప్పందం..

హెచ్‌పీవీ9 వ్యాక్సిన్ ఉత్పత్తి చేయనున్న బయోలాజికల్ ఈ సంస్థ

## సంపాదకీయం

### విత్తన జీవితం ...
### దేశానికి రైతు సేవ అంకితం

ప్రతి సంవత్సరం జూలై 1న నిర్వహించే ప్రపంచ వ్యవసాయ దినోత్సవం, మానవ జాతి జీవనాధారమైన వ్యవసాయ రంగ ప్రాముఖ్యతను గుర్తుచేసే సందర్భం. ఈ రోజు అన్నదాతల కృషిని గౌరవించడం, వ్యవసాయ రంగానికి అంకితభావంతో పని చేసే ప్రతి ఒక్కరికి అభినందన తెలిపే ఉదాత్త సందేశాన్ని ప్రసారం చేస్తుంది. ఇది కేవలం ఒక దినోత్సవం మాత్రమే కాదు... భవిష్యత్తు ఆహార భద్రతకు, పర్యావరణ పరిరక్షణకు, గ్రామీణాభివృద్ధికి, సమాజ సమతుల్యతకు మూలమైన వ్యవసాయాన్ని మనస్పూర్తిగా ఆలోచించే రోజు.ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం జూలై 1న ప్రపంచ వ్యవసాయ దినోత్సవాన్ని నిర్వహించడం ఒక భావోద్వేగ పూరిత సందేశాన్ని అందిస్తుంది. వ్యవసాయ రంగం కేవలం ఆహారం పండించే వృత్తిగా మాత్రమే కాకుండా మానవ జీవన రేఖగా, పర్యావరణ పరిరక్షకంగా, సమాజాభివృద్ధికి ప్రేరణగా నిలుస్తోంది. ఈ దినోత్సవం సందర్భంగా అన్నదాతల కృషికి అభినందన తెలుపుతూ, భవిష్యత్ సవాళ్లను పరిష్కరించే దిశగా సామూహిక చింతన అవసరమవుతుంది. వ్యవసాయం కేవలం పంటలు పండించడం అనే అర్థానికి మాత్రమే పరిమితమయ్యే రంగం కాదు. ఇది ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక, కోట్లాది మందికి ఉపాధి మార్గం, సమాజ సంస్కృతికి ప్రాణనాడి, పర్యావరణ సమతుల్యతకు నిర్ధారక శక్తి. గ్రామీణ జీవితానికి పునాది వేసే వ్యవసాయం మన సంస్కృతి, ఆచారాలతో సైతం జతపడి ఉంది. పండుగలు, పంటల కట్టుబాట్లు, వర్షాకాలపు వేడుకలు అన్నీ వ్యవసాయ దశల ఆధారంగా రూపుదిద్దుకున్నవే. వ్యవసాయ రంగం ప్రపంచ జనాభాలో దాదాపు 26 శాతం మంది ఉద్యోగ అవకాశాలపై ప్రభావం చూపుతోంది. ప్రపంచ వ్యాప్తంగా రెండు బిలియన్ మందికి పైగా ప్రజలు నేరుగా వ్యవసాయ సంబంధిత రంగాల్లో పని చేస్తున్నారు. భారతదేశంలోనే సుమారు 54 శాతం మంది ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. 2023– 24 గణాంకాల ప్రకారం భారత దేశంలో వ్యవసాయ రంగం జాతీయ స్థూల ఉత్పత్తిలో సుమారు 18.3 శాతం వాటా కలిగి ఉంది. ఈ రంగం ద్వారా ముడి సరుకులు, ఆహారం, జాతికి జీవనాధారం లభించడమే కాకుండా, పలు పరిశ్రమలకు మౌలిక మద్దతు లభిస్తోంది. ఉదాహరణకు, పత్తి, చెరకు, నూనె గింజలు, ధాన్యాలు వంటి పంటల ద్వారా వస్త్ర, చక్కెర, నూనె పరిశ్రమలు అభివృద్ధి చెందుతున్నాయి. వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న ప్రధాన సవాళ్లలో వాతావరణ మార్పులు కీలకంగా ఉన్నాయి. అంతర్జాతీయ స్థాయిలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో పంటల దిగుబడిపై దుష్ప్రభావం పడుతోంది. ఐపీసీసీ నివేదికల ప్రకారం 2050 నాటికి వర్షాధారిత సాగు ప్రాంతాలలో 10–25 శాతం దిగుబడి తగ్గే ప్రమాదం ఉంది. భారత దేశంలో తూర్పు రాష్ట్రాల నుంచి పశ్చిమ ప్రాంతాల దాకా వాతావరణ అస్థిరతలు రైతులకు నష్టాలను కలిగిస్తున్నాయి. నీటి కొరత, భూసార హీనత, వ్యవసాయ రుణ భారం, మార్కెటింగ్ లో అసమతుల్యత, మధ్యవర్తుల వలయంలో రైతు ఆదాయం తగ్గిపోవడం వంటి అంశాలు రైతుల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తున్నాయి. ఇంకా, భారత దేశంలో రైతు ఆదాయం నామమాత్రంగా పెరుగుతోంది. 2017 నుండి 2023 మధ్య కాలంలో దేశ వ్యాప్తంగా రైతుల సగటు నెలవారీ ఆదాయం రూ. 8,000– 10,000 మధ్యగానే ఉందని 'ఎన్ఎస్ఎస్ఓ' నివేదికలు సూచిస్తున్నాయి. ఈ ఆదాయంతో కుటుంబ ఖర్చులు, విత్తనాలు, ఎరువులు, కూలీల ఖర్చులు మిళితం చేస్తే వ్యవసాయాన్ని కొనసాగించటం చాలా కష్టమైనదిగా మారింది. ఫలితంగా యువత వ్యవసాయాన్ని వదిలి ఇతర రంగాల్లో ఉద్యోగాల కోసం వలస బాట పడుతున్నారు. ప్రపంచ జనాభా వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో, భవిష్యత్తు ఆహార అవసరాలను తీర్చాలంటే వ్యవసాయ రంగం సామర్థ్యాన్ని గణనీయంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది. వ్యవసాయ రంగానికి ఆధునికతను చేర్చడం అత్యవసరమవుతోంది. స్మార్ట్ ఫార్మింగ్, డ్రోన్ సాంకేతికత, భూసార పరీక్షా పద్ధతులు, మైక్రో ఇరిగేషన్ పద్ధతులు, డిజిటల్ మార్కెట్ ప్లాట్‌ఫామ్‌లు, రైతు ఉత్పత్తిదారుల సంస్థలు వంటి ఆధునిక విధానాల ద్వారా వ్యవసాయాన్ని సమర్థవంతంగా తీర్చిదిద్దవచ్చు. దీనివల్ల నూతన తరం యువత వ్యవసాయాన్ని ఆదాయ సాధక రంగంగా భావించే అవకాశముంది. అంతేకాదు,

సుస్థిర వ్యవసాయ విధానాలను అవలంబించడం ద్వారా పర్యావరణానికి హాని లేకుండా సాగు కొనసాగించవచ్చు. జీవ వ్యవసాయం, సహజ వ్యవసాయం, మల్చింగ్, ఇంటిగ్రేటెడ్ క్రాప్ మేనేజ్‌మెంట్ వంటి పద్ధతులు భవిష్యత్‌లో వ్యవసాయ భద్రతను నిర్ధారించ గలవు. ప్రపంచ వ్యవసాయ దినోత్సవం వ్యవసాయ రంగానికి నూతన దిశలను సూచించే, రైతులకు మానసిక, సాంకేతిక, ఆర్థిక మద్దతును చాటే ఒక చైతన్య దినంగా నిలవాలి. ఈ రోజు రైతు సమస్యలపై చర్చించడమే కాకుండా, సమగ్ర వ్యవసాయ విధానాలు, గవర్నెన్స్‌లో వ్యవసాయానికి ప్రాధాన్యత, విద్యా రంగంలో వ్యవసాయాన్ని ప్రధానాంశంగా చేర్చడం వంటి అంశాలపై దృష్టి సారించాలి. రైతు చెమటే మన దేశ అభివృద్ధికి మూలాధారం. ఆ చెమట విలువను గుర్తించడం, వ్యవసాయ రంగాన్ని ఆదునికతతో మేళవించడం మనందరి బాధ్యత. వ్యవసాయం మన వంటలపై మాత్రమే కాదు – మన దేశపు భద్రత, మనుగడ, సమాజ సంస్కృతి, పర్యావరణపై ప్రభావం చూపే రంగం. అలాంటి రంగానికి అంకితమైన ఈ దినోత్సవాన్ని కేవలం జ్ఞాపకార్థ దినంగా కాక, రైతు జీవితాన్ని వెలిగించే ఉద్యమ దినంగా మలచుకుందాం.

# ప్రతిభ గల దర్శకులు ప్రకాశరావు

కృషి పట్టుదల ఉంటే ఏదైనా సాధ్యమే అని నిరూపించారు ప్రఖ్యాత సినీ దర్శకులు తాతినేని ప్రకాశరావు. టూరింగ్ టాకీస్‌లో అసిస్టెంట్ ఆపరేటర్ వుద్యోగంతో ప్రారంభించి, అందిన అవకాశాలను అందిపుచ్చుకుని, సహాయ దర్శకునిగా తన లక్ష్యానికి బాటలు వేసుకుని, గొప్ప దర్శకునిగా నిలిచి పోయారు. వివిధ భాషల్లో ఆయన దర్శకత్వం వహించిన చిత్రాలలో అధికంగా శత దినోత్సవాలు జరుపు కోవడం విశేషం. టి.ప్రకాశరావు లేదా తాతినేని ప్రకాశరావు (నవంబరు 24, 1924 – జూలై 1, 1992) సుప్రసిద్ధ తెలుగు, తమిళ, హిందీ సినిమా దర్శకులుగా ఖ్యాతి గడించారు. కృష్ణా జిల్లా కపిలేశ్వర పురంలో జన్మించారు. సినిమా రంగంలో యల్.వి.ప్రసాద్ షావుకారు సినిమాకు, కె.వి.రెడ్డి గారి వద్ద పాతాళ భైరవి సినిమాకు అసిస్టెంటుగా పని చేశారు. తర్వాత పరివర్తన, పల్లెటూరు, జయం మనదేరా మొదలైన ఎన్నో తెలుగు చిత్రాలకు దర్శకత్వం వహించారు. శివాజీ గణేశన్, జెమినీ గణేశన్, యం.జి.ఆర్. మొదలైన అగ్రనటులతో ఎన్నో తమిళ చిత్రాలకు దర్శకత్వం వహించారు. హిందీలో దాదాపు పెద్ద నటులందరితోనూ 25 పైగా చిత్రాలకు దర్శకత్వం వహించారు. సుమారు 60 పైగా దర్శకత్వం వహించిన వాటిలో కొన్ని చిత్రాలు శతదినోత్సవాలు జరుపు కున్నాయి. ఆయన తాష్కెంట్ చలన చిత్రోత్సవం లోను, ఉజ్ బెకిస్థాన్ లోను రెండు సార్లు డెలిగేషన్ లో పాల్గొన్నారు. కొత్త తరం దర్శకులుగా, తెలుగు చిత్రసీమకు చక్కని చిత్రాలు అందించగల ప్రతిభ గల దర్శకులుగా 50వ దశకంలో తాతినేని ప్రకాశరావు, సి.ఎస్.రావు, డి. యోగానంద్, కె.బి. తిలక్, ఆదుర్తి సుబ్బారావు లను పరిగణించేవారు. వారంతా యువరక్త ప్రభావ ఫలితంగా కుటుంబ కథా చిత్రాలు, ప్రయోగాత్మక, ప్రయోజనాత్మక చిత్రాలను రూపొందించినవారే. అంతేకాదు వారి చిత్రాల్లో మనోల్లాస పాటలకూ ప్రాధాన్యత ఉండేది. తాతినేని ప్రకాశరావు పుట్టింది 1924లో నవంబరు 24. కృష్ణాజిల్లాలోని కపిలేశ్వరపురంలో. తండ్రి వీరరాఘవయ్య కాంగ్రెస్‌వాది. అయినా విప్లవ భావాలుండేవి. ప్రకాశరావుని దత్తత తీసుకున్న చిన్న తాత సుబ్బయ్య ఆయనలోని విప్లవ ఆలోచనల కారణంగానే ప్రకాశరావును తండ్రి వద్దకు పంపేసారు. తండ్రి నుంచి రాజకీయం, విప్లవ భావాలు వారసత్వంగా సంక్రమించడంతో పాటు, అదనంగా సినిమా ఆసక్తి ఏర్పడింది. టూరింగ్ టాకీస్‌లో ఉచితంగా సినిమాలు చూసే అవకాశం కలిగించుకున్నారు. చిన్న తనంలోనే విద్యార్థిగా వుంటూనే రాజకీయాలు వేపు ఆసక్తి చూపారు. ఆయన ఉచితంగా సినిమా చూసే టూరింగ్ టాకీస్‌లో అసిస్టెంట్ ఆపరేటర్ వుద్యోగం సంపాదించు కున్నారు. అదీ వదిలేయాల్సి వచ్చింది కొంత కాలానికి. ప్రజానాట్య మండలి వేపు, కమ్యూనిస్ట్ సిద్ధాంతాలు వేపు ఆకర్షితులయ్యారు తాతినేని ప్రకాశరావు. ప్రజానాట్యమండలి ప్రదర్శించే కళా కార్యక్రమాలను నిర్వహించే పనిలో పడ్డారు. మీటింగు కని ప్రకాశరావు 1946లో మద్రాసు వెళ్లగా, అక్కడ దర్శకుడు ఎల్.వి.ప్రసాద్‌తో పరిచయం ఏర్పడగా అది పెంపొందించు కున్నారు. మళ్ళీ కృష్ణాజిల్లాక తిరిగి వచ్చేసినా, ఏడాది పూర్తి కాకుండానే తను నిర్వహించే రాజకీయ సాంస్కృతిక వ్యవహారాలకు స్వస్తి చెప్పి, మద్రాసు చేరుకుని ఎల్.వి.ప్రసాద్ దర్శకత్వంలో కె.ఎస్.ప్రకాశరావు హీరోగా రూపొందిన ద్రోహి చిత్రానికి అసిస్టెంట్ డైరక్టర్ అయ్యారు. ఎల్.వి.ప్రసాద్ వద్దనే మనదేశం, సంసారం, షావుకారు, పెళ్ళి చేసి చూడు చిత్రాలకు. కె.వి.రెడ్డి వద్ద పాతాళ భైరవి చిత్రానికి సహాయ దర్శకుడుగా పనిచేసారు. పీపుల్స్ ఆర్ట్స్ సంస్థ నిర్మించిన పల్లెటూరు చిత్రంలో దర్శకుడయ్యారు ప్రకాశరావు. సంక్రాంతి పండుగ సందర్భంగా సంబరాలు, గ్రామాల్లో ఉండే చెడుగుడు ఆట వంటివి అత్యంత సహజంగా చిత్రీకరించడమే కాకుండా సంక్రాంతి పండుగ గురించి ఒక పాట, దేశభక్తిని ప్రబోధించే పాట ఒకటి, తెలుగు తేజం వివరించే చెయ్యెత్తి జైకొట్టు తెలుగోడా.. పాటని చిత్రీకరించారు. ఎన్టీఆర్, ఎస్వీఆర్, సావిత్రి, నాగభూషణం ఈ చిత్రాలకి ముఖ్య పాత్రధారులు. పల్లెటూరు అందాలు, ఆనందాలు వర్ణించిన ఈ చిత్రం 1952లో విడుదలై విజయం సాధించింది. 1953లో ఎన్టీఆర్ నటించిన పిచ్చి పుల్లయ్యని డైరక్ట్ చేసారు. తరువాత అన్నాచెల్లెలు నాటకం ఆధారంగా అక్కినేని, ఎన్టీఆర్, సావిత్రి ప్రధాన పాత్రలు పోషించగా పరివర్తన చిత్రం రూపొందించారు. ఈ చిత్రం తమిళంలో డబ్ అయి ఘన విజయం సాధించింది. 1954లో విడుదలైన ఆ చిత్రంలో నీతి నియమాలు, మానవతా విలువులు ఆదర్శాలు చక్కగా చిత్రీకరించారు. అక్కినేనితో నిరుపేదలు చిత్రాన్ని తీసి 1954లోనే విడుదల చేసారు. 1959లో విడుదలైన ఇల్లరికం సాధించిన విజయం అందరికీ తెలిసిందే. 1958లో 'అమర్‌దీప్' అనే హిందీ చిత్రానికి దర్శకత్వం వహించడం ద్వారా బాలీవుడ్ లోనూ ప్రవేశించారు. జయం మనదే, మా బాబు, మైనర్ బాబు, సంసారం, చిరంజీవి రాంబాబు, గాలి పటాలు, గంగా భవాని, పొగరు బోతు, ఆశా జ్యోతి, భారతంలో అర్జునుడు తదితర చిత్రాలకు తెలుగులో దర్శకత్వం వహించారు. తాతినేని ప్రకాశరావు కజిన్ అయిన తాతినేని రామారావు, ప్రకాశరావు వద్ద అసిస్టెంట్ డైరక్టర్‌గా పనిచేసి ఆయన కూడా ఆయన బాటలో ప్రయాణం చేసి, తెలుగు చిత్రాలు, హిందీ చిత్రాలు డైరక్ట్ చేసారు. హిందీలో స్టార్ డైరక్టర్‌గా పేరు తెచ్చుకున్నారు. కె.ప్రత్యగాత్మ కూడా తాతినేని ప్రకాశరావు శిష్యుడే. ప్రత్యగాత్మ హిందీ చిత్ర రంగాన్నీ ఏలారు కె.పి.ఆత్మగా. వి.మధుసూదన రావు, గుత్తా రామినీడు, కె. హేమాంబరధర రావు, తాతినేని ప్రకాశరావు వద్దనే దర్శకత్వ శాఖలో శిక్షణ పొంది హిట్ చిత్రాల దర్శకులుగా రాణించారు. తెలుగు హిందీ భాషలలో కొన్ని చిత్రాలను డైరక్ట్ చేసిన టి.ఎల్.వి.ప్రసాద్, తాతినేని ప్రకాశరావు కుమారుడు. ఆయన తాతినేని ప్రసాద్ కూడా కొన్ని చిత్రాలను డైరక్ట్ చేసారు. వినోదంతో పాటు విజ్ఞానం కూడా అందించాలని సమాజంలోని సమస్యలను కూడా చర్చించాలని, కుటుంబ పరమైన సమస్యలు, సరదాలు చక్కగా చూపించాలని ప్రయత్నించి, సఫలం చెందేవారు. దర్శకుడుగా, అందుకే తాతినేని ప్రకాశరావు చిత్రాలలో కథబీ కథనం నాటకీయంతో ఆకట్టుకునేలా ఉండేది. తాతినేని ప్రకాశరావు 1992, జూలై 1న మృతి చెందారు.

# అలనాటి మేటి గాయకులు ఏ. ఎం.రాజా

ఏ.ఎం.రాజా పేరు ఈ తరానికి అంతగా తెలియక పోవచ్చు. ఒకనాడు దక్షిణ భారత సినీ నేపథ్య గాయకుడుగా, అల నాటి కథానాయకులకు అందరికి తన మధురమైన గొంతును అందిం చారు. కేవలం పాటలతో సినిమాల విజయ వంతానికి చేయూత అందించారు. హిందీలో మొట్ట మొదట ప్లేబాక్ పాడిన దక్షిణ దేశ గాయకుడైన ఘనత ఎ.ఎం. రాజాదే. బహుత్ దిన్ హుయె (1952)లో పాడారు. తమిళ, తెలుగు సినిమా రంగాలలో విశిష్టమైన నేపథ్య గాయకులు, సంగీత దర్శకులు, నటుడు, ఏ.యం.రాజా 1950వ దశకంలో తమిళ, తెలుగు సినిమా రంగాలలో విశిష్టమైన నేపథ్య గాయకులు, సంగీత దర్శకులు, నటులు. రాజా కంఠస్వరం ప్రత్యేక మైనది. ఎక్కడ వినబడినా గుర్తించడం కష్టం కాదు. కాని అనుకరించడం మాత్రం సులభం కాదు. రాజా గళంలో ఒక వినూత్నమయిన సౌకుమార్యం, మార్దవం, మాధు ర్యం ఉండేది. ఆ ప్రత్యేకత వల్లనే సినిమా రంగంలో రాజా మెల్లమెల్ల గా పైకెదిగారు. ఆయన సంగీత దర్శకత్వంలో ప్రాధాన్యత మెలడీకే ఇచ్చే వారు. రాసిలో తక్కువైనా వాసిలో ఏమాత్రమూ తక్కువ కానివి రాజా పాటలు. ఏ. ఎం. రాజాగా సుప్రసిద్ధులైన ఏమల మన్మథరాజు రాజా 1929 సంవత్సరం జూలై 1వ తేదీన చిత్తూరు జిల్లాలోని రామచంద్ర పురంలో మన్మథరాజు – లక్ష్మమ్మ దంపతులకు పుట్టారు. పచ్చయప్ప కళాశాల నుండి 1951లో బీ. ఏ. పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు. కళాశాలలో చదివేటప్పుడే ఎన్నో పాటల పోటీలలో పాల్గొని బహుమతులను పొందారు. మాస్టర్ నటరాజన్ వద్ద సంగీతా భ్యాసం పొందారు. రాజా స్వంతగా రాసి స్వరపరచిన రెండు పాటలను హెచ్.ఎం.వీ రికార్డు చేశారు. ఈ పాటలు ఆకాశవాణి 1951లో తరచూ ప్రసారం చేసేది. ఆయన పాడిన మొదటి రికార్డు 'ఎంత దూర మీ పయనం'. ఈ పాటలను విన్న జెమినీ స్టూడియో అధినేత వాసన్ తాను తమిళంలో నిర్మిస్తున్న సంసారం చిత్రంలో రాజాను పాడమన్నారు. తమిళంలో సుసర్ల దక్షిణా మూర్తి దర్శకత్వంలో సంసారం, సంసారం అనే పాట (తెలుగు లో దీనిని ఘంటసాల పాడారు) రాజా పాడిన మొట్టమొదటి సినిమా పాట. తెలుగు లో ఆయన పాడిన మొదటి పాటలు 'ఆకలి' 'ఆదర్శం', 'సంక్రాంతి' (1952) చిత్రాల లోనివి. కానీ గాయకుడిగా గుర్తింపు పొందింది పక్కింటి అమ్మాయి (1953) సినిమాలో పాడిన పాటలతో. రాజా సరదాగా నటించి, పాడిన హాస్యరస చిత్రం పక్కింటి అమ్మాయి. చిత్రంలోని గీతాలు హాయి గొలిపే లలిత గాన మాధు ర్యానికి సంకేతాలుగా నిలిచాయి. అమర సందేశం గీతాలు కూడా రాజా శక్తిని నిరూపించాయి. శోభ, పెళ్ళి కానుక చిత్రాలకు, మరికొన్ని తమిళ చిత్రాలకు ఏ.యం.రాజా సంగీత దర్శకత్వం వహించారు. అన్ని భాషలలో పాడుతున్నా, తెలుగు తమిళ సినిమాలలోనే రాజా ఎక్కువగా పాడేవారు. ఆ సమయంలోనే ఎం. జీ. రామ చంద్రన్ నటించిన 'జెనోవా' చిత్ర నిర్మాణ సమయంలో పీ. జీ. కృష్ణవేణిని (జిక్కీగా మనకు చిరపరి చితం ఆమె గాత్రం) చూడడం తటస్థించింది. ఇద్దరూ కలిసి సినిమాలలో యుగళ గీతాలు పాడేవారు.

అలా ఆ పరిచయం ప్రేమగా మారింది. ఆ ప్రేమ అలా పెరిగి పాటలలోనే కాకుండా జీవితం లో కూడా భాగస్వాము లయ్యారు. రాజా సంగీత జీవితపు ఆరంభ దశలో అతనికి ఎక్కువ ఖ్యాతిని తెచ్చినవి మూడు చిత్రాలు – ప్రేమలేఖలు (1953), అమర సందేశం, విప్ర నారాయణ (1954). విప్ర నారాయణ లోని 'చూడుమదే చెలియా' లాంటి, పాటలు ఇప్పటికీ ఏమాత్రం వన్నె తగ్గనివే. సుశీలతో పాడిన మిస్సమ్మ (1955) చిత్రంలోని 'బృందావనమది అందరిది గోవిందుడు అందరి వాడేలే' ఒక మరపు రాని పాట. సంగీత ప్రధానమైన 'అమర సందేశం'లో ముఖ్యంగా చెప్పుకోవలసినవి ఆయన పాడిన రెండు సోలోలు: మధురం మధురం మనోహరం, ఆనతి కావలెనా గానానికి సమయము రావలెనా ఏనాటికీ మరిచి పోలేనివే..బంగారు పాప (1954), భాగ్యరేఖ(1957) చిత్రాలలో రాజా పాడిన పాటలు కూడా తీపి గుర్తులే. నేనూ ఒక మనిషినా (మేలు కొలుపు, 1956), అందాల రాణీ వీరకంకణం, 1957), తానేమి తలంచేనో (దాంపత్యం, 1957), ప్రభూ తొలిసంజ (సిపాయి కూతురు, 1959). ఇలా 1953–57 మధ్య కాలంలో రాజా నక్షత్రంలా ఒక వెలుగు వెలిగారు. ముఖ్యంగా ఒక రెండు సంవత్సరాల పాటు (1953 – 55) ఘంటసాల కంటే రాజా గాత్రానికే నిర్మాతలు, సంగీత దర్శకులు ప్రాధాన్యత నిచ్చారు. మద్రాస్ ఫిల్మ్ ఫ్యాన్స్ అసోసియేషన్ రాజాను 1959లో అత్యుత్తమ సంగీత దర్శకునిగా గౌరవించింది. రాజా గాయకుడు దర్శకుడు మాత్రమే కాదు, ఒక నటుడు కూడా. పక్కింటి అమ్మాయి (1953) చిత్రంలో రాజా నటనను అందరూ మెచ్చు కొన్నారు. ఇందులో ఒక విచిత్రమేమంటే, ఇదే పాత్రను హిందీ చిత్రంలో (పడోసన్, 1968) గాయక దర్శకుడు కిశోర్ కుమార్ వేయగా, మళ్లీ తీసిన (1976) తెలుగు చిత్రంలో ఈనాటి గాయక దర్శకుడు బాలసుబ్రహ్మణ్యం పోషించారు.

ఆయన కన్యాకుమారి జిల్లా లోని ఒక గుడిలో సంగీతకచ్చేరి చేసి తిరిగి వస్తుండగా తిరున ల్వేలి జిల్లాలోని వల్లియూరులో జరిగిన రైలు ప్రమాదంలో 1989, ఏప్రిల్ 9న మరణించారు.

# రాజకీయాలలో చెరగని ముద్ర వేసిన పిడతల

ఆయన ఒక అరుదైన నాయకుడు. ఏకగ్రీవంగా శాసన మండలికి ఎన్నికైన వ్యక్తి. శాసన సభ, శాసన మండలి రెండింటికీ అధ్యక్షునిగా ఎన్నికైన అరుదైన, అపూర్వ రికార్డును సొంతం చేసుకుని సమర్థ వంతంగా ఉభయ సభలను నడిపి, సామర్థ్యాన్ని చాటి చెప్పిన ఘనుడు. పలు మార్లు జైలు శిక్ష అనుభవించిన ఉద్యమ కారుడు. ప్రావెన్షియల్ పార్లమెంటేరియన్. ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ తొలి అధ్యక్షుడు. బహుభాషా కోవిదుడు. పాత్రికేయుడు. ఆయనే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలలో తనదైన ముద్ర వేసిన పిడతల రంగారెడ్డి. పిడతల రంగారెడ్డి (నవంబర్ 10, 1917 – జూలై 1, 1991), ఆంధ్రప్రదేశ్ కు చెందిన రాజకీయ నాయకుడు. ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకరు, శాసనమండలి అధ్యక్షుడు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెండు సభలకు (శాసనసభ, శాసనమండలి) అధ్యక్షుడిగా పనిచేసిన ఏకైక వ్యక్తి. గిద్దలూరు శాసనసభ నియోజకవర్గం నుండి నాలుగుసార్లు శాసన సభకు ఎన్నికయ్యారు. గిద్దలూరు శాసనసభ నియోజవర్గం ఏర్పడక ముందు 1952లో తొలిసారిగా కంభం శాసనసభ నియోజవర్గం నుండి గెలిచి శాసనసభ సభ్యుడయ్యారు. పిడతల రంగారెడ్డి... ప్రకాశం జిల్లా, రాచర్ల మండలం అనుమలవీడు గ్రామానికి చెందిన పిడతల వెంగళరెడ్డి, పిచ్చమ్మలకు 1917, నవంబర్ 10న రంగారెడ్డి జన్మించారు. 1937లో కొత్తపట్నంలో కాంగ్రెసు పార్టీ సోషలిష్టు విభాగం నేతృత్వంలో జరిగిన రాజకీయ పాఠశాలలో శిక్షణ పొందారు. 1939లో గిద్దలూరులో వ్యక్తిగత సత్యాగ్రహంలో పాల్గొని ఐదు వందల రూపాయల జరిమానా చెల్లించడంతో పాటు ఆరు నెలల జైలు శిక్ష అనుభవించారు. 1940 కర్నూలు జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా, సత్యాగ్రహంలో పాల్గొని జరిమానా చెల్లించటంతో పాటు జైలు శిక్షను కూడా అనుభవించారు. 1941లో కర్నూలు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు. 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని, 500 రూపాయలు జరిమానా తో బాటు 3సంవత్సరముల జైలు శిక్ష అనుభవించారు. 1950వ సంవత్సరములో మద్రాసు శాసనసభ నుండి ప్రావెన్షియల్ పార్లమెంట్‌కు ఎన్నికైనారు. విశాలాంధ్ర రాష్ట్రం ఏర్పడిన తర్వాత పిడతల రంగారెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ తొలి అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. 1952–1959 వరకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా వ్యవహరించారు. పిడతల 1952వ సంవత్సరములో ఉమ్మడి మద్రాసు శాసనసభకు నేటి ప్రకాశం జిల్లా కంభం నియోజకవర్గం నుండి ఎన్నికైనారు. 1955వ సంవత్సరములో గిద్దలూరు నియోజకవర్గం మండి ఆంధ్ర శాసనసభకు శాసనసభ్యుడిగా ఎన్నికైనారు. ఆయన దామోదరం సంజీవయ్య మంత్రివర్గంలో 1960వ సంవత్సరం జనవరి 11వ తేదీ నుండి 1962వ సంవత్సరం మార్చి 11వ తేదీ వరకు ప్రణాళిక అభివృద్ధి, పంచాయతీరాజ్, సమాచార, ప్రచారం, పర్యాటక శాఖ మంత్రిగా పనిచేసారు. ప్రణాళిక శాఖా మంత్రిగా ఆయన చేపట్టిన కార్యక్రమాలు, ఆ శాఖను ఆయన నడిపించిన తీరు తెన్నులు జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు పొంది ఆంధ్రప్రదేశ్ గౌరవ ప్రతిష్టలను ఇనుమడింప చేసాయి..ఒకప్పటి పాత్రికేయుడిగా, ప్రతిరోజూ ఒక ప్రెస్‌నోట్‌తో పాత్రికేయులకు బాగా పని కల్పించేవారు. భాషావేత్త అయిన రంగారెడ్డి ఇంగ్లీషు, తమిళం, తెలుగు, హిందీ, ఉర్దూలలో అనర్గళంగా మాట్లాడేవారు. 1968వ సంవత్సరములో స్థానిక సంస్థల నియోజకవర్గం నుండి విధాన పరిషత్తుకు పోటీ లేకుండా ఎన్నికైన రంగారెడ్డి 15.07.1968 నుండి 13.03.1972 వరకు విధాన పరిషత్తు చైర్మన్ గా పనిచేశారు. ఆయన విధాన పరిషత్తు చైర్మన్ గా సభా కార్యక్రమాలను నడిపించిన తీరు, అవలంభించిన విధానాలు, అన్ని పక్షాల సభ్యుల మన్ననలు, ప్రశంసలను పొందాయి. 1970వ దశకపు చివర్లో ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ మూడు వర్గాలుగా చీలిపోయినప్పుడు, ఇందిరా గాంధీకి ససేమిరా మద్దతును ఇవ్వకూడదని నిశ్చయించుకొని, పిడతల రంగారెడ్డి తన వర్గంతో అప్పుడు కేంద్రంలో అధికారంలో ఉన్న జనతా పార్టీలో చేరారు. 1972వ సంవత్సరములో గిద్దలూరు నియోజకవర్గం నుండి ఐదవ శాసనసభకు ఎన్నికైన ఆయన, 1972–1974 సంవత్సరాల మధ్య కాలంలో స్పీకరుగా పనిచేసి ఆ పదవికి కీర్తి ప్రతిష్టలు తీసుకు వచ్చారు. జలగం వెంగళరావు మంత్రి వర్గంలో రంగారెడ్డి ఆర్థిక, వాణిజ్య పన్నులు గృహనిర్మాణం, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రిగా పనిచేసారు. ఆయన 1978వ సంవత్సరము ఆరవ శాసనసభకు, 1985వ సంవత్సరము ఎనిమిదవ శాసనసభకు గిద్దలూరు నియోజకవర్గం మండి ఎన్నికైనారు. 1985 ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసినప్పుడు తెలుగుదేశం పార్టీ ఆయనకు మద్దతునిస్తూ గిద్దలూరు శాసనసభా నియోజక వర్గంలో అభ్యర్థిని నిలబెట్టలేదు. ఆ ఎన్నికలలో గెలిచిన రంగారెడ్డి, ఆ తరువాత తెలుగుదేశం పార్టీలో చేరి, మరణించే దాకా తెలుగుదేశం లోనే కొనసాగారు. 1985వ సంవత్సరములో ప్రోటెం స్పీకరుగా బాధ్యతలను నిర్వహించారు. శాసనసభకు మంత్రి మండలి సమిష్టి బాధ్యత వహించే పేరుతో ఒక మంత్రి తరపున వేరొక మంత్రి సమాధానాలు ఇవ్వడం, ముఖ్యమంత్రి పేరున వున్న సభా కార్యక్రమాన్ని ఇతర మంత్రులు నిర్వహించడం ఒక అలవాటుగా మారకూడదని అనివార్య కారణాల వల్లనో లేదా కొన్ని ప్రత్యేక పరిస్థితుల కారణంగానే ఆ విధంగా చేయాలని పేర్కొంటూ 1974 జనవరి 23వ తేదీన పిడతల రంగారెడ్డి స్పష్టంగా రూలింగు ఇచ్చి తమ వ్యక్తిత్వాన్ని చాటి చెప్పారు. రంగారెడ్డి, 1969లో ట్రినిడాడ్, టుబాగో, 1971లో మాల్టాయ్ దేశాలలో జరిగిన కామన్ వెల్త్ పార్లమెంటరీ సదస్సులలో పాల్గొన్నారు. అమెరికా, ఇంగ్లాండ్, ఫ్రాన్స్, జర్మనీ రష్యా మొదలైన దేశాలలో పర్యటించారు. విధాన పరిషత్తు చైర్మన్ గా, శాసనసభ స్పీకరుగా ఎంతోమందికి ఆదర్శ ప్రాయులైన పిడతల రంగారెడ్డి 1991 సంవత్సరము జూలై ఒకటవ తేదీన మరణించారు.

# వైద్యో నారాయనో హరిః

వైద్యులు దేవుళ్లతో సమానం. అమ్మానాన్నలు జన్మనిస్తే అనారోగ్య సమయంలో ప్రాణాలు నిలుపుతూ వైద్యులు పునర్జన్మనిస్తారు. స్వచ్ఛమైన తెల్లని కోటు, ఆత్మీయ చెరగని చిరునవ్వు, మొక్కవోని నిబ్బరం, అలుపెరుగని అంకిత భావం, విసుగెరుగని వృత్తి నిబద్ధత, స్వస్థత వర్షించే స్పర్శలు, రోగుల పాలిటి దైవ హస్తాలు, ధైర్యాన్ని నూరిపోసే వాక్చాతుర్యాలు, కరుణ కుమ్మరించే సుగుణాలు లాంటి అనేక ఆదర్శ వ్యక్తిత్వ లక్షణాలు కలిగిన వైద్యులు మన ముందు కనిపిస్తున్న దైవ స్వరూపాలు. వైద్యులు వేసే ప్రతి అడుగు, మాట్లాడే ప్రతి పదం, చేసే ప్రతి చికిత్స, ఇచ్చే ప్రతి సలహా లాంటివి అన్నీ రోగులకు ఆరోగ్య భాగ్యం కలిగించడానికే అంకితం అని తెలుసుకోవాలి. వైద్యుల మానవీయ సంబంధాలు, పాటించే జీవన/వృత్తిపరమైన విలువలు, ఆధునిక వైద్య శాస్త్ర పరిజ్ఞానం, అపార త్యాగ గుణం, తన శ్రేయస్సును పక్కనపెట్టి రోగుల శ్రేయస్సుకు పాటుపడే నిస్వార్థ జీవి ఓ అసాధారణ వైద్యుడు. కరోనా లాంటి విపత్తుల సమయంలో తమ ప్రాణాలను అడ్డుపెట్టి కోట్ల మందికి పునర్జన్మను ఇచ్చిన వైద్యుల అమూల్య సేవలకు తత్సమాన్ని లేదు, వైద్యుడికి ప్రత్యామ్నాయం లేదు. పశ్చిమ బెంగాల్ 2వ సిఎంగా సేవలు అందించిన భారత రత్న డా: బిధన్ చంద్ర రాయ్ లేదా డా : బి. సి. రాయ్ జన్మదినం (01 జూలై 1882), వర్ధంతి (01 జూలై 1962) సందర్భంగా భారత దేశవ్యాప్తంగా 01 జూలై రోజున "జాతీయ వైద్యుల దినోత్సవం (నేషనల్ డాక్టర్స్ డే)" పాటించుట ఆనవాయితీగా మారింది. ప్రఖ్యాత ఫిజీసియన్‌గా వైద్య సేవలు అందించిన డా: బి సి రాయ్ చొరవతో ఇండియన్ మెడికల్ కౌన్సిల్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్లు ప్రారంభం కావడం విశేషం. త్యాగ నిరతి, వృత్తి నిబద్ధత, ప్రేమ మూర్తి అనే పదాలకు నిదర్శనం వైద్యులు మాత్రమే. 2025 జాతీయ వైద్యుల దినోత్సవం ఇతివృత్తంగా "తెర వెనుక : వైద్యుల చేసే వారికి నయం చేయడం" అనే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు. పేదరికం, నిరక్షరాస్యత, అధిక జనాభా, నిరుద్యోగం లాంటి ప్రధాన సమస్యలు భారతీయులకు అనారోగ్య సమస్యలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతాయి. వ్యక్తిగతంగా, కుటుంబ పరంగా పలు సవాళ్లను ఎదుర్కొంటూనే, అధిక పని గంటలు పని చేస్తూ, శారీరక అలసట, మానసిక ఒత్తిడిని పక్కన పెట్టి రోగులకు వైద్యం చేయడంలోనే దృష్టిని కేంద్రీకరించే వైద్యుల మానసిక స్థితిని అర్థం చేసుకున్న వారికి డాక్టర్లపై అపారమైన ప్రేమాభిమానాలు జనిస్తాయి. పౌర సమాజ ఆరోగ్యమే ఆయనకు ఆనందానిస్తుంది. రోగులకు వ్యాధి నయం అయితే వైద్యులు అపూర్వ విజయంగా భావిస్తారు. రోగుల వేదనలు తన మనసును కలిచి వేస్తాయి. అధిక పని గంటలు, విశ్రాంతి లేని వృత్తి నిబద్ధతలను ప్రదర్శించే వైద్యులు రోగుల పాలిటి ఆపన్నహస్తాలు, ఆయురారోగ్య ప్రదాతలు. రోగాలను నయం చేయడం మాత్రమే కాకుండా ఆత్మ విశ్వాసం నింపే అద్భుత మాటలు, సకాలంలో రోగ లక్షణాలను బట్టి వైద్య చికిత్స చేయడం, దీర్ఘకాలిక రోగాలకు ఉపశమనం కల్పించడం, ఆరోగ్యకరమైన జీవనశైలిని వివరించడం, వ్యాధుల వ్యాప్తి పట్ల అవగాహన కల్పించడం, రోగాల నివారణకు మార్గాలను చూపడం, భావోద్వేగ మద్దతు ఇవ్వడం, రోగులకు తగు సూచనలు చేయడం, అత్యవసర వైద్య సేవలను అందించడం, ఆరోగ్యకర పౌర సమాజాన్ని నిర్మించడం, రోగికి మానసిక/శారీరక సాంత్వన కల్పించడం లాంటి లక్ష్యాలతో వైద్యులు అద్వితీయ అసమాన సేవలను అందిస్తున్నారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా మన కుటుంబ వైద్యులను కలిసి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలపడం, తగు రీతిలో డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియజేయడం, ప్రేమగా బహుమతులు అందజేయడం, సామాజిక మాద్యమాల్లో వైద్య వృత్తి పట్ల అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం, మన ఊరు వాడల్లో వైద్యులను సన్మానించుకోవడం లాంటి పలు కార్యక్రమాలను నిర్వహించవచ్చు. భవిష్యత్తుపై ఆశలను కలిగించడం, రోగుల శ్రేయస్సుకు పాల్పడడం, రోగుల్లో విశ్వాసం నింపడం లాంటివి నిరంతరం తమ విధులుగా భావిస్తున్న ఆదర్శ వైద్యులకు వందనాలు, వారి సేవలకు శతకోటి కృతజ్ఞతలు. ప్రతి 1,000 మంది జనాభాకు ఒక వైద్యుడు, ముగ్గురు నర్సులు ఉండాలి. నేడు భారతంలో ప్రతి 1,456 మందికి ఒక వైద్యుడు, 1.7 నర్సులు మాత్రమే ఉన్నారు. మన దేశంలో వైద్యులు, నర్సుల కొరత ఉండడంతో వైద్యం అందరికీ అందడం లేదు.

## అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సమస్యలపై బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం



మధిర జూన్ 30 (వుదయం ప్రతినిధి) మధిర మున్సిపాలిటీ పరిధిలో ప్రస్తుతం జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం వార్డుల వారీగా క్రమ పద్ధతిలో కాకుండా ఇష్టానుసారంగా ఆయా వార్డులలో సిసి రోడ్లు తవ్వి రోజుల తరబడి గుంటలు పూడ్చకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు దీని వలన ఆయా వార్డులలో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులకు గురి అవుతున్నారు దీనివలన స్కూళ్లకు వెళ్లే పిల్లలు బస్సుల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతున్నది. పిల్లలు ప్రజలు వృద్ధులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. వార్డులలో కొన్నిచోట్ల పైపులు వేసి చాంబర్ల వద్ద పని పూర్తి చేయకుండా అలాగే వదిలి పైపుల వద్ద వేసిన మట్టిని కూడా సరిగా పూడచనందువలన ఆయా ప్రదేశాలలో గుంటలు పడి ముఖ్యంగా రాత్రి వేళలో కిందపడి ప్రమాదానికి గురి అవుతున్నారు అత్యవసరంగా చికిత్సఅవసరమైన వారికి ఎమర్జెన్సీ వెహికల్స్ రాకుండా ఉండటం వల్ల అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారు ప్రజలు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే మల్లు బట్టి విక్రమార్క ఈ విషయాన్ని గుర్తించి అన్నిచోట్ల పనులు ఇష్టం వచ్చినట్లు చేయకుండా వార్డుల వారీగా ఆయా అవార్డులలో రోడ్లవారీగా ప్రారంభించిన పనులను పూర్తి చేయించి తర్వాతమిగిలినటువంటి వార్డుల్లో పని చేయవలసిందిగా విషయాన్ని స్థానిక శాసనసభ్యులు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకి తెలియపరచమని మధిర పట్టణంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులకు కలగకుండా చేయగలరని మధిర బి ఆర్ ఎస్ పట్టణ పార్టీ తరపున పట్టణ పార్టీ కమిటీ ఆయా అవార్డు కమిటీలు మధిర మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం ఇవ్వటం జరిగింది.

## మృతురాలి కుటుంబానికి 50 కేజీల బియ్యం పంపిణీ.

### కొత్తూరు తండా ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో.



ఖానాపురం జూన్ 30(వుదయం ప్రతినిధి): మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన జాటోత్ మంగమ్మ ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందిగా మృతురాలి చిత్రపటానికి పూలమాలు చేసి నివాళులర్పించి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేసి మృతురాలి కుటుంబానికి 50 కేజీల బియ్యం పంపిణీ చేసినట్లు కొత్తూరు తండా ఎంప్లాయిస్ యూనియన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు తండా ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు బోడ చందునాయక్, ప్రధాన కార్యదర్శి జాటోత్ వినోద్, కోశాధికారి గుగులోత్ భాస్కర్,
కమిటీ సభ్యులు నునావత్ కిషనలాల్, జాటోత్ రాజ్ కుమార్, జాటోత్ రామన్న, సులోచన తదితరులు పాల్గొన్నారు.

## జూరాలడ్యాం నుండి 14గేట్లు ద్వారా లక్ష 56వేల క్యూసెక్ ల నీరు దిగువకు విడుదల

### కృష్ణ నది తీర ప్రాంత గ్రామల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు

గద్వాల జూన్ 30 (వుదయం ప్రతినిధి) కర్ణాటక రాష్ట్రంలో ఎగువ ప్రాంతంలో కురుస్తున్న అధిక వర్షాల కారణంగా పై నుండి కృష్ణ నదికి భారీగా వరద వస్తున్నందున జిల్లాలోని నది తీర గ్రామల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఇప్పటికే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలీస్ సిబ్బందిని నది తీర ప్రాంతంలో అందుబాటులో ఉంచినట్లు జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు తెలిపారు. సోమవారం జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి జూరాల డ్యాం నుండి లక్ష 56 వేల క్యూ సెక్ ల వరద వస్తున్నందున పోలీస్ శాఖ పరంగా చేపట్టవలసిన చర్యల గురించి పోలీస్ అధికారులకు పలు ఆదేశాలు జారీచేశారు. ఎగువ ప్రాంతం కర్ణాటక రాష్ట్రం లో భారీ వర్షాలు కురుస్తునందున కృష్ణ నది ఉధృతంగా ప్రవహిస్తుంది అని, నది పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు ఎప్పటికప్పుడు వాగులు నదులు ఉధృతిని అంచనా వేస్తూ నది తీరా వ్యవసాయ పొలాలలో అన్న రైతులను, గొర్రెలు , పశువుల కాపరులను అప్రమత్తం చేయాలనీ అన్నారు. అలాగే నది తీరానికి మరింత దగ్గర ఉన్న ఉన్న గ్రామాలలో టామ్ టామ్ వేయించి ప్రజలను అప్రమత్తం చేయాలని, నది ప్రవహక ప్రాంతాలలో ప్రధాన పుష్కర ఘాట్లు అయిన బీచుపల్లి, జూరాల డ్యా%శీ% ఘాట్, గుందిమల్ల లోని పుష్కర ఘాట్ లలో పర్యాటకులు నదిలోకి వెళ్లకుండా హెచ్చరిక




బోర్డు లు/ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయించాలని అధికారులను సిబ్బందిని ఆదేశించారు. బ్లూ కోల్ట్స్ సిబ్బందితో 24 గంటలు నది తీరా గ్రామాల్లో గస్తీ ఏర్పాటు చేయాలనీ అధికారులను ఎస్పీ అదేశించారు. పోలీస్ అధికారులు నది తీర గ్రామాల మాజీ సర్పంచులు , ప్రజా ప్రతినిధులతో ఎప్పటికప్పుడు వరద ఉధృతి గురించి అడిగి తెలుసుకొని ప్రమాద నివారణ చర్యలను చేపట్టడానికి సిద్దంగా వుండాలని సూచించారు.

ఆనందం ను విషాదం చేసుకోవద్దు

సెలవు రోజులలో, సాధారణ రోజులలో జిల్లా లోని జూరాల డ్యాం, బిచుపల్లి వంటి పర్యాటక ప్రదేశాలకు వచ్చే వారు వరదల సమయం లో చాలా అప్రమత్తంగా ఉండాలని, అక్కడి పోలీస్ వారి సూచనలను తప్పకుండా పాటించాలని, సెల్ఫీ ల మోజులో పడి, అజాగ్రత్తగా వెళ్లి సంతోషంగా ఉండే తమ కుటుంబాలను విషాదం చేసుకోవద్దని, ముఖ్యంగా యువత ఈ విషయం లో అజాగ్రత్తగా ఉండొద్దని ఎస్పీ సూచించారు.
నది తీరా గ్రామల ప్రజలకు ఏమైనా ఇబ్బందులు తలెత్తిన దయల్ 100 కి కాల్ చేయాలని తెలిపారు. జిల్లాలో శాంతి భద్రతలను కాపాడుతూ, జిల్లా ప్రజల సంక్షేమం లో కూడా పోలీస్ అధికారులు ఎల్లపుడూ ముందు వరసలో ఉంటారని జిల్లా ఎస్పీ తెలియజేయడం జరిగింది.

## రైతు భరోసా డబ్బులను సిఎమ్ సహాయనిధికి అందజేసిన గోరంట్ల లక్ష్మీకాంతా రెడ్డి



గద్వాల జూన్ 30 (వుదయం ప్రతినిధి) రైతు భరోసా పథకం ద్వారా జమైన రూ.95,400 రూపాయలను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధికి అందజేసిన గోరంట్ల లక్ష్మికాంతా రెడ్డి ని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అభినందించారు. సోమవారం కలెక్టర్ ఐడీఓసీ సమావేశం హాల్ నందు వడ్డేపల్లి మండలం కోయిల దిన్నె గ్రామానికి చెందిన గోరంట్ల లక్ష్మికాంతా రెడ్డి రైతు, విశ్రాంత ఉపాధ్యాయులు గా, సమాజ సేవకు అంకితమై ఉన్న ఆయన, ప్రజా సంక్షేమాన్ని తన జీవిత లక్ష్యంగా మార్చుకున్నారని తెలిపారు. రైతు భరోసా పథకం ద్వారా తన బ్యాంక్ ఖాతాలో జమ అయిన రూ.95,400 మొత్తాన్ని పూర్తి విరాళంగా సీఎం రిలీఫ్ ఫండ్‌కు అందజేయడం జరిగిందని తెలిపారు. ఆయన చేసిన విరాళం కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాకుండా, సహృదయతకు, బాధ్యతాయుతమైన పౌరసత్వానికి ప్రతీకగా నిలిచిందని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలను తిరిగి సమాజానికి అందించాలన్న దృక్పథం ప్రతిఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు.

## చిన్నారిని ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు



మధిర జూన్ 30(వుదయం ప్రతినిధి): దెందుకూరు శ్రీరస్తు ఫంక్షన్ హాల్ నందు దేశినేని పాలెం గ్రామ కాంగ్రెస్ నాయకులు ఆవుల కిరణ్ కుమార్, ఝాన్సీ దంపతుల కుమార్తె చిరంజీవి సుప్రీత నూతన వస్త్రాలంకరణ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగా హనుమంతరావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు,పాటిబండ్ల సత్యంబాబు, నిడమనూరు వంశీకృష్ణ, పత్తిపరపు సంగయ్య, దుంప వెంకటేశ్వరరెడ్డి అల్లాడి గోపాలరావు, షేక్ జహంగీర్, జాకిర్ హుస్సేన్, పోచేపల్లి సురేష్, సాలిక సురేష్, బాహటం వనజ, సూర్యదేవర కోటేశ్వరరావు, మైలవరపు చక్రి, బాహట శ్రీనివాసరాజు తదితరులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు

## జులై 5 న మధిరకు రానున్న రిటైర్డ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్.బి చంద్రకుమార్

మధిర జూన్ 30 (వుదయం ప్రతినిధి) ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐ ఏ ఎల్) ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో జులై 5వ తేదీన మధిరలో నిర్వహించనున్న న్యాయవాద అవగాహన తరగతులకు హైకోర్టు రిటైర్డ్ జస్టిస్ బి.చంద్రకుమార్ హాజరుకానున్నారని సీనియర్ న్యాయవాది వాసిరెడ్డి వెంకటేశ్వరరావు తెలియజేశారు. మధిరలో జరిగిన న్యాయవాదుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం న్యాయవ్యవస్థలో వచ్చిన మార్పులను న్యాయవాదులకు అవగాహన కలిగించాలనే ఉద్దేశంతో ఈ తరగతులను ఏర్పాటు చేశామన్నారు. 2024జూలై 1వ తేదీ నుండి అమలవుతున్న నూతన చట్టాలైన భారతీయ నాగరిక సురక్ష సంహిత 2023, భారతీయ న్యాయ సంహిత -2023 , భారతీయ సాక్ష్య అధికారనియం 2023 చట్టాలపై అవగాహన కల్పిస్తారన్నారు. న్యాయవాదిగా ఎంతో అనుభవం కలిగి అనంతరం న్యాయమూర్తిగా ఎంపికై విశేష సేవలు అందించిన రిటైర్డ్ జస్టిస్ బి చంద్రకుమార్ ఆర్ట్ ఆఫ్ క్రాస్ ఎగ్జామినేషన్ ఇన్ క్రిమినల్ కేసెస్



తోపాటు ప్రొఫెషనల్ ఎథిక్స్ అండ్ న్యూ క్రిమినల్ మేజర్ యాక్ట్స్ అను అంశములపై వివరణాత్మకంగా బోధించనున్నట్లు ఆయన తెలిపారు. జస్టిస్ చంద్రకుమార్ పదవి వివరణ తర్వాత కూడా సమాజంలో మార్పు తీసుకురావటానికి అనునిత్యం కృషి చేస్తున్నారన్నారు. మొదటిసారిగా మధిర ప్రాంతంలో నిర్వహిస్తున్న అత్యంత విలువైన ఈ తరగతులను మధిర పరిసర ప్రాంత న్యాయవాదులందరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఏఎల్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు షేక్ లతీఫ్, ఓరుగంటి శేషగిరిరావు, మధిర బార్ అసోసియేషన్ అధ్యక్షులు పుల్లారావు , ప్రధాన కార్యదర్శి జె రమేష్, ఐఏఎల్ జిల్లా ఉపాధ్యక్షులు కావూరి రమేష్, తేలపోలు వెంకట్రావు, ప్రచార కార్యదర్శి జీవీ లక్ష్మీనారాయణ, కార్యవర్గ సభ్యులు తోటరామాంజనేయులు,న్యాయవాదులు డి జగన్మోహన్ రావు,కోట జ్ఞానేష్, సిహెచ్ రామరాజు,జి శ్రీనివాసరావు , తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన ఉపాధ్యాయులుని సన్మానించిన ఎమ్మెల్యే జారె





దమ్మపేట,జూన్ 30(వుదయం ప్రతినిధి): దమ్మపేట మండలం గండుగులవల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొంది విద్యార్థుల సౌకర్యార్థం పాఠశాలకు స్టేషనరి అందించిన కె, నరసింహారావు, మర్యాదపూర్వకంగా సన్మానించి అభినందించిన గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అదేవిధంగా దమ్మపేట మండలం నాచారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీనియర్ ఉపాధ్యాయులు టి ఎస్ పి ఆర్ టి యు స్టేట్ సెక్రటరీగా విశిష్ట సేవలు అందించిన పాల సత్యనారాయణ రెడ్డి పదవి విరమణ వేడుకల్లో పాల్గొని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకొనుటకు మార్క్ అవుట్ ఇచ్చిన ఎంపీడీవో



ఊర్కొండ జూన్ 30(వుదయం ప్రతినిధి): , ఊర్కొండ మండల ఈరోజు మాదారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకొనుటకు మార్క్ అవుట్ ఇవ్వడం జరిగింది. ఊర్కొండ మండలంలోనే ఎక్కువ ఇండ్లు మంజూరు కాబడిన పెద్ద గ్రామమైన మాదారంలో త్వరగా ఇండ్లు నిర్మించుకొనుటకు లబ్ధిదారులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ తరుణ్, అసిస్టెంట్ ఇంజనీర్ హౌజింగ్, శ్రీ లక్ష్మణ్, ఎంపీఓ, శ్రీ కృష్ణయ్య, పంచాయతీ కార్యదర్శి, శ్రీ ద్యాప నిఖిల్ రెడ్డి, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్, ఇందిరమ్మ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా చాటాలి...

### - బోయినపల్లి యుగంధర్ రావు బిఆర్ఎస్ ఉద్యమకారుడు, మాజీ ఏఎంసీ డైరెక్టర్..

పర్వతగిరి, జూన్ 30(వుదయం ప్రతినిధి ): పర్వతగిరి మండలంలోని గోపనపల్లి ఎంపీటీసీ పరిధిలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కొరకు మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు అనంతారం గ్రామ పార్టీ అధ్యక్షుడు పేర్వరం రతన్ బాబు, మాజీ సర్పంచ్ తౌటి దేవేందర్ అధ్యక్షతన సన్నాహక సమావేశాలు ఏర్పాటు చేయగా బీఆర్ఎస్ పార్టీ ఉద్యమ నాయకులు మాజీ ఏఎంసి డైరెక్టర్ బోయినపల్లి యుగంధర్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ గెలుపు దిశగా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కెసిఆర్ ముఖ్యమంత్రి ఆశీస్సులతో అనంతారం గ్రామం అభివృద్ధి పథంలో నడిచింది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇప్పటివరకు చేసింది ఏమీ లేదు అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాలలో కోతలు ఎగవేతలు తప్ప చేసింది ఇచ్చింది శూన్యం అన్నారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తగిన బుద్ధి చేపట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. రైతుబంధు రెండు పంటలకు ఎగా నామం పెట్టారని రైతు రుణమాఫీ కూడా రెండు లక్షల పైన ఉన్న రైతులకు మాఫీ కూడా జరగలేదని రెండు లక్షల లోపు ఉన్న రైతులకు కూడా కుంటి సాకుతో మాఫీ చేయలేక



పోయినారని తెలిపారు. మహిళలకు తులం బంగారం 4,000 పింఛన్లు ఇస్తానని మోసం చేశారని భూమిలేని పేదలకు 12,000 ఇస్తామని ప్రజలను మభ్య రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చినట్లు తెలిపారు. అనంతారం గ్రామంలో 100% సిసి రోడ్లు కేసిఆర్ లో వేశామని,గ్రామపంచాయతీ బిల్డింగు,స్కూల్ బిల్డింగు, వైకుంఠధామం, 10 మందికి దళిత బంధు దళితులకు 80%, బీసీ బందు 20%, అనంతారం నుండి లోహిత వరకు రోడ్డు కోటి 70 లక్షలతో, అనంతారం నుండి నల్లబెల్లిరోడ్డు వరకు 70 లక్షలు మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు మంజూరు చేపించిన నిధులతో ప్రస్తుత ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారన్నారు. సోలార్ లైట్లు 35,కళ్యాణి లక్ష్మి, కెసిఆర్ కిట్లు అన్ని మన తెలంగాణ ప్రభుత్వం మంజూరు అయ్యి ప్రజలకు అందినాయని తెలిపారు. కెసిఆర్ అందించిన సంక్షేమ పథకాలు అభివృద్ధి పథకములు రానున్న పంచాయితీ సర్పంచ్,ఎంపీటీసీ ఎన్నికలలో ప్రజల వద్దకు తీసుకెళ్లి బిఆర్ఎస్ పార్టీ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పేర్వరం రవిందర్, తిరుమల్ రావు,మేకిరి మల్లికార్జున్, కౌడగాని తిరుపతిరావు,మేకిరి రాజు,పెర్వరం చందర్ రావు,అబ్బారాబోయిన రాజు,కిషన్,రమణాచారి,బి.కుమారస్వామి,సాంబయ్య,బాలరాజు,సాంబయ్ కార్తీక్,రమేష్,శంకర్ పి.రాజుజి.హరి ధర్మతేజ రాజు పాల్గొన్నారు.

## ప్రజావాణికి (73 ) ఫిర్యాదులు



రంగారెడ్డి జిల్లా జూన్ 30(వుదయం ప్రతినిధి): ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ పెట్టకుండా ఎప్పటికప్పుడుపరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ అధికారులనుఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించినప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చినఫిర్యాదుదారులు అందజేసిన అర్జీలను జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్,జిల్లా రెవెన్యూ అధికారి సంగీతతో కలసి స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారంకోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలనుండి తమ సమస్యల పరిష్కారానికై ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖలజిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూపరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖ 32, ఇతర శాఖలకు 41, మొత్తం 73 దరఖస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు,మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## మహా టీవీ పై దాడికి నిరసనగా పేటలో జర్నలిస్టుల బైక్ ర్యాలీ



నారాయణపేట టౌన్ జూన్ 30(వుయం ప్రతినిధి) హైదరాబాదులోని మాహాటీవీ కార్యాలయం పై టిఆర్ఎస్ గుండాలు దాడికి నిరసనగా నారాయణపేట జిల్లా కేంద్రంలో టియుడబ్ల్యూజె (ఐజెయు )ఆధ్వర్యంలో సోమవారం జర్నలిస్టులు బైక్ ర్యాలీ నిర్వహించారు. జర్నలిస్టులందరు నల్ల బ్యాడ్జీలతో బైక్ ర్యాలీ నిర్వహించి, అంబేద్కర్ చౌరస్తా వద్ద డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నిరసన తెలిపి వినతిపత్రాన్ని అందచేశారు.
అనంతరం ఎస్పీ యోగేష్ గౌతమ్ కి పిర్యాదును అందజేసి మహా టివి కార్యాలయం పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని వారు ఎస్పీని కోరారు. ఈ కార్యక్రమంలో పత్రిక ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులందరూ పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల రహిత సమాజానికి ప్రజలంతా కృషి చేయాలి

నిర్మల్, జూన్ 30(వుదయం ప్రతినిధి): అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగ, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం నిర్మల్ నిర్వహించిన అవగాహన ర్యాలీని కలెక్టర్ అభిలాష అభినవ్ ప్రారంభించారు. సమాజ అభివృద్ధిలో యువత పాత్ర కీలకమని, మాదకద్రవ్యాల బారిన పడకుండా యువతను రక్షించటం, వారికి సరైన దిశానిర్దేశం చేయటం ద్వారా దేశాన్ని శక్తివంతంగా తీర్చిదిద్దవచ్చన్నారు. మాదకద్రవ్యాల దుర్వినియోగం సమాజాన్ని నాశనం చేస్తోందని పేర్కొన్నారు

## బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ లో చేరిన మాజీ సర్పంచ్ నరేష్

చొప్పదండి, జూన్ 30(వుదయం ప్రతినిధి): కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలతో పాటు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై బోయినిపల్లి మండలం మల్కాపూర్ తాజా మాజీ సర్పంచ్ కొరెపు నరేష్ శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రమణారెడ్డి, తదితరులు ఉన్నారు.

# జులై 9న నిర్వహించబోయే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి.

## ఏ ఐ ఎఫ్ టి యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు. ఎం రాజమల్లు. చంద్రగిరి శంకర్.



భూపాలపల్లి జూన్ 30(వుదయం ప్రతినిధి): హిందుత్వ బిజెపి మోడీ ప్రభుత్వం.కార్మిక-కర్షక-రైతు-ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగ జులై. 9న దేశవ్యాప్తంగా జరగబోయే సమ్మెలో . సంఘటిత. అసంఘటిత. కార్మిక వర్గం పాల్గొని విజయవంతం చేయాలని .29-6-25-న. భూపాలపల్లి లో ఏ ఐ ఎఫ్ టి యు. ముఖ్యుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి లి ఏ ఐ ఎఫ్ టి యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు. ఎం రాయమల్ల చంద్రగిరి శంకర్ . హాజరై మాట్లాడుతు .మోడీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా లాభాల్లో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలన్నీటిని . ప్రవేట్ పారం కొనసాగిస్తూ. అమ్మి వేస్తూ .అంబానీ,ఆదాని లాంటి మోడీ మిత్రులకు దేశవ్యాప్తంగా .బొగ్గు పరిశ్రమలు. అడివిలో ఉన్న అపార ఖనిజ సంపాదను అప్పగించేందుకు ప్రయత్నిస్తుదని ఇందులో భాగంగానే 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కొడ్ ల ను తీసుకు వస్తుందని బొగ్గు పరిశ్రమరక్షణకోసం సింగరేణిబొగ్గు గనులను కాపాడుకునేందుకు జూలై 9న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మె

పరిశ్రమల రక్షణకోసం,ఉద్యోగ భద్రతకోసం,అసంఘటిత కార్మికులకు నెలకు 26వేల రూపాయల వేతనం చెల్లించాలని, లేదా పర్మనెంట్ చేయాలని సుప్రీంకోర్టు తీర్పుప్రకారం సమాన పనికి సమానవేతనాలు చెల్లించాలని . 18.86నుండి. కార్మిక వర్గం అనేక ఉద్యమాలు నిర్మించి తమ ప్రాణాలను అర్పించి సాధించుకున్నా 44 కార్మిక చట్టాలను. నాలుగు కోడ్ లుగా అమలు చేస్తూ కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా. చేసే విధానానికి వ్యతిరేకంగా. ఉద్యమించాలని.సింగరేణి సంస్థ ను వేలంపాట పేరుతో కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పడానికి ప్రయత్నం చేస్తున్నారని. వేలం పాట లేకుండా సింగరేణి సంస్థను సింగరేణికే ఇవ్వాలని కార్మికులకు సొంతింటి కల సాకారం చేయాలని కార్మికులకు ఇన్కమ్ టాక్స్.రద్దు చేయాలని. విజిలెన్స్ లో ఉన్న మారు పేర్ల సమస్యను వెంటనే పరిష్కరించాలని 24.25. సంవత్సరపు. లాభాల వాటా.40 శాతం . వెంటనే కార్మికులకు ఇవ్వాలని. %బాజా%.లను. రద్దుచేసి. బొగ్గు బావులను నిర్మించాలని ఏ ఐ ఎఫ్ టి యు. రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తూజులై 9న. జరగబోయే సార్వత్రిక సమ్మెను. సింగరేణి కార్మికులు. ప్రభుత్వ రంగ పరిశ్రమ కార్మికులు. వ్యాపారస్తులు. చిరు వ్యాపారస్తులు ఎవరికి వారే స్వచ్ఛంతంగా .అన్ని వర్గాల ప్రజలు దేశవ్యాప్తం గా మోడీ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా జరిగే సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగిందిఈ కార్యక్రమంలో. ఏ ఐ ఎఫ్ టి యు. నాయకులు. కలే పెల్లి శంకర్ శివ దర్శన్. శంకర్. రాజేశం తదితరులు పాల్గొనడం జరిగింది.

# ప్రజలకు ఇబ్బంది కలగకుండా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేయాలని అధికారులకు సూచించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



మధిర జూన్ 30 (వుదయం ప్రతినిధి) మధిర పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ మాట్లాడుతూ మధిర నియోజకవర్గ శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక విద్యుత్ శాఖ, మంత్రివర్యులు మల్లు భట్టివిక్రమార్క మధిర పట్టణంలో అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజ్ వ్యవస్థను సరి చేయడం కోసం దేశ విదేశాలలో నిర్మిస్తున్న ప్రెషర్, వ్యాక్యూమ్ టెక్నాలజీని 130 కోట్ల రూపాయలతో మధిర పట్టణంలో ఏర్పాటు చేస్తున్నారు, రోడ్డు మధ్యలో నూతన టెక్నాలజీ ద్వారా పైపు సైజ్ వరకు కట్ చేసి పైపు వేసిన తరువాత పూడ్చి వేయడం జరుగుతుంది, అభివృద్ధి పనులు జరుగుతూ ఉంటే వర్షాకాలం కనుక కొన్ని చోట్ల ప్రజలకు కొద్దిగా ఇబ్బంది కలగటం వాస్తవమే కానీ అభివృద్ధి అడ్డుకోవడం కోసం ప్రతిపక్షాలు కుట్ర బుని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను అడ్డుకోవాలని దుష్ప్రచారం చూస్తున్నారు. గత ప్రభుత్వంలో మిషన్ భగీరథ పనులు చేసినప్పుడు మధిరలోని రోడ్లు మొత్తం తవ్వి అస్తవ్యస్తం చేసినప్పుడు పట్టణ అభివృద్ధి ముఖ్యమని ఆనాడు కాంగ్రెస్ పార్టీ సంయమనం పాటించింది. కానీ నేడు ప్రతిపక్షాలు పట్టణ అభివృద్ధిని అడ్డుకోవాలని ప్రజలకు ఇబ్బంది కలుగుతుంది అని భూతద్దం లో పెట్టి చూపిస్తున్నారు.ప్రజలకు ఇబ్బంది కలుగుతుందనే ఉద్దేశంతోనే మల్లు భట్టి విక్రమార్క నిన్న సంబంధిత ఇంజనీర్లను పంపించి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఏర్పాటు చేశారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా రోడ్లు మొత్తం ఒకేసారి తవ్వకుండా విడతలవారీగా పనులు చేయాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి జరుగుతుంటే ప్రజలకు కూడా కొద్దిపాటి ఇబ్బందులు కలగక తప్పదు.ఇకపై ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పైపు వేసిన వెంటనే గోతులను పూడ్చి వేయాలని అధికారులకు సూచించారు. ప్రజలు,ప్రతిపక్ష పార్టీలు మధిర పట్టణ అభివృద్ధికి సహకరించాలని కోరారు. మధిర పట్టణాన్ని అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలోమార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అయిలూరి సత్యనారాయణరెడ్డి,కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షుడు చిలువేరు బుచ్చి రామయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, పత్తి పరపు సంగయ్య, మువ్వ వెంకయ్య బాబు, నిడమనూరు వంశీకృష్ణ, మైలవరపు చక్రి,తుమ్మల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ



జయశంకర్ భూపాలపల్లి జూన్ 30(వుదయం ప్రతినిధి) ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ విద్యను బోధిస్తున్నారు మహాదేవపూర్ మండల కేంద్రంలో ఎస్సీ కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో రోజుకొక కొత్త ప్రయోగాలతో ముందుకు వెళ్తుంది,ఇదే క్రమంలో మండలంలోనున్న ప్రైవేటు విద్యాసంస్థలకు ధీటుగా పాఠశాలను నిర్వహించేందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రత్న తిరుపతి తోపాటు తమ ఉపాధ్యాయ బృందంతో కలిసి విద్యార్థులను తీర్చిదిద్దడంలో కీలక పాత్ర వహిస్తున్నారు. ఈ క్రమంలో విద్యార్థులలో క్రమశిక్షణ మరియు సమానత్వ భావం కలిగించుటకు ప్రధానోపాధ్యాయులు తమ సొంత ఖర్చులతో శనివారం విద్యార్థిని విద్యార్థులకు నూతన ఏకరూప దుస్తుల(యూనిఫామ్స్) పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాలల సముదాయ ప్రధానోపాధ్యాయులు బండం రాజిరెడ్డి పాల్గొని, మాట్లాడుతూ మండల కేంద్రంలోనున్న ఈ పాఠశాలలో ప్రతి సంవత్సరం నూతన ఒరవడితో విద్యార్థులను క్రమశిక్షణతో పాటు నాణ్యమైన విద్యను అందించడంలో ప్రాథమిక పాఠశాల ముందుందని ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు చేసే సేవలను అభినందించారు విద్యార్థుల తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ పిల్లలు ప్రైవేట్ విద్యా సంస్థలతో పోటీగా చదవడంతో పాటు వివిధ కళల్లో రాణిస్తున్నందున ఆనందం వ్యక్తం చేస్తూ ప్రధానోపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను అభినందించారు. తదనంతరం విద్యార్థుల తల్లిదండ్రులతో ఏకరూప దుస్తులను బహూకరించారు ఈ కార్యక్రమంలో ఉర్దూ మీడియం పాఠశాల తెలుగు భాషోపాధ్యాయులు ఎల్కటి శరత్ మహారాజ్ , పసుల శంకర్ నేత,సునీత రాజకుమార్,రామచంద్ర మూర్తి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆర్టీసీలో ఉద్యోగం చాలా శ్రమతో కూడుకున్నది ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



జయశంకర్ భూపాలపల్లి జూన్ 30(వుదయం ప్రతినిధి) టీజీఎస్ఆర్టీసీలో ఉద్యోగం చేయడం అంటే చాలా శ్రమతో కూడుకున్నదని, ప్రతీ ఉద్యోగి సంస్థ యొక్క అభివృద్ధి కోసం విధుల్లో చేరిన నాటి నుండి అహర్నిశలు కృషి చేస్తారని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. భూపాలపల్లి నియోజకవర్గం గణపురం మండలం కర్కపల్లి గ్రామానికి చెందిన అంబాల సాంబయ్య గత 28 ఏళ్లుగా టీజీఎస్ఆర్టీసీలో బస్సు డ్రైవర్ విధులు నిర్వర్తిస్తున్న ఆయన పదవీ విరమణ సన్మాన మహోత్సవం శనివారం భూపాలపల్లి లోని ఆర్టీసీ డిపోలో జరిగింది. ఈ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హాజరయ్యారు. ముందుగా సాంబయ్య దంపతులకు ఎమ్మెల్యే పూలమాల వేసి శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. గణపురం మండలం కరకపల్లి గ్రామానికి చెందిన సాంబయ్య గత 28 ఏళ్లుగా ఆర్టీసీలో బస్సు డ్రైవర్ గా పనిచేసి భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలతో పాటు అధికారుల, తోటి ఉద్యోగుల మన్ననలను పొందారని ఎమ్మెల్యే అన్నారు. ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పదని.. అయితే ఇన్ని రోజులు వారు ఎలాంటి సేవలందించారన్నది చాలా రోజుల పాటు గుర్తుంటుందన్నారు. ముఖ్యంగా ఆర్టీసీలో సుదీర్ఘకాలం పాటు చేయడం చాలా శ్రమతో కూడుకున్నదన్నారు. డ్రైవర్లు, కండక్టర్లు, డిపోలో పని చేసే ఇతర సిబ్బంది శారీరక శ్రమ అంతా ఇంతా కాదన్నారు. వీరంతా ప్రతి రోజు పని చేస్తేనే ఎన్నో వేల మంది తమ తమ గమ్యస్థానాలకు సురక్షితంగా చేరుతారన్నారు. ఈరోజు పదవీ విరమణ పొందుతున్న సాంబయ్య ఇన్ని రోజులు పాటు చాలా కష్టపడ్డారని, ఇక నుంచి కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ సన్మాన కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నేతలు, ఆర్టీసీ కార్మికులు ఉన్నారు.

# ప్రజావాణి అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ శిక్త పట్నాయక్



నారాయణపేట టౌన్ జూన్ 30(వుయం ప్రతినిధి) ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 46 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్, ట్రైని కలెక్టర్ ప్రణయ్ కుమార్,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మైనారిటీ విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి

## జిల్లా అధికారి ఎంఏ రషీద్



నారాయణపేట టౌన్ జూన్ 30(వుయం ప్రతినిధి) మైనారిటీ విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తున్నదని జిల్లా మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ ఎం. ఎ. రషీద్ అన్నారు. సోమవారం నారాయణపేట పట్టణంలోని మైనార్టీ జూనియర్ కళాశాలలో జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ ఎం. ఎ. రషీద్ విద్యార్థులకు రెగ్యులర్ యూనిఫామ్ పంపిణీ చేశారు. విద్యార్థులకు ప్రభుత్వం కల్పించిన వసతులను సద్వినియోగం చేసుకుంటూ చక్కగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని డిఎండబ్ల్యూఓ అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఏ జగదీశ్వర్ రెడ్డి, అధ్యాపకులు విద్యార్థులు హాజరయ్యారు.

# సిసి రోడ్డు డ్రైనేజీ స్లాబ్ నిర్మాణ పనులకు భూమి పూజ...

## ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్



జగిత్యాల జూన్ 30 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణ 35వ వార్డులో 13 లక్షలతో చేపట్టబోయే సీసీ రోడ్డు డ్రైనేజీ స్లాబ్ నిర్మాణ పనులకు భూమిపూజ చేసిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ మాట్లాడుతూ భజన మందిరం ఏర్పాటుకు నిధులు మంజూరు చేయటం జరిగిందని ప్రజలు ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని తడి పొడి చెత్త వేరు చేయాల్సి అవసరం ఉందన్నారు డంపింగ్ యార్డుతో డబల్ బెడ్ రూం ఇండ్ల లబ్ధిదారులు ఇబ్బంది పడరాదని పట్టణ ప్రజలు ఆలోచన చేయాలన్నారు ప్రజల సహాకారం ఉండాలని అందరి భాగస్వామ్యంతోనే పట్టణం అభివృద్ధి సాధ్యమన్నారు రామాలయం అభివృద్ధికి తమ వంతుగా కృషి చేస్తానని జగిత్యాల పట్టణానికి ఏడాది కాలంలో 50 కోట్ల పనులు పూర్తి అయ్యాయని జగిత్యాల పట్టణానికి 50 కోట్లు మంజూరు అయ్యాయన్నారు జగిత్యాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ అడువాల లక్ష్మణ్ బాలే శంకర్ బొలుసాని పద్మావతి శ్రీనివాస్ సిరిసిల్ల శ్రీనివాస్ టివి సత్యం ఉమాభారతి టివి సూర్యం ఏఓ శ్రీనివాస్ ఈఈ శ్రీనివాస్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ లు పట్టణ నాయకులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేసిన పీసీఆర్ ఫౌండేషన్



జన్నారం, జూన్ 30(వుదయం విలేకరి) కెసిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కూల్ బ్యాగులను అందజేశారు.జన్నారం పట్టణంలోని గాంధీనగర్ ఎంపీపీఎస్ పాఠశాల విద్యార్థులకు సోమవారం రోజున పీసీఆర్ (పూర్ణచంద్రరావు) ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముడుగు ప్రవీణ్ 30మంది విద్యార్థులకు బ్యాగులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు రాగుల శంకర్,ప్రశాంత్,మూల భాస్కర్ గౌడ్, షార్పొద్దీన్,దుర్గం తిరుపతి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు నగురు సతీష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి సర్కారు పెద్దపీట

## మంత్రి జూపల్లి

## రూ. లక్షలతో నిర్మించిన కేజీబీవీ భవనాన్ని ప్రారంభించిన మంత్రి



కొల్లాపూర్ జూన్ 30(వుదయం ప్రతినిధి)తెలంగాణలో విద్యాభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. నియోజకవర్గ పరిధిలోనిపాన్గల్ మండల కేంద్రంలో రూ. 85 లక్షల ఖర్చుతో నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ భవనాన్ని మంత్రి జూపల్లి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి, ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యయులపైన ఉందని అన్నారు. యువజన, రైతు, ప్రజా, పౌర సంఘాలు కూడా విద్యార్థులతో పాటు యువతను సన్మార్గంలో నడిపే బాధ్యత తీసుకుకోవాలని కోరారు. విద్య, వైద్యానికి లక్షల రూపాయిలను వెచ్చిస్తున్నారని, పిల్లలను కార్పోరేట్ కు బదులు ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని, ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు వ్యాయమం, యోగా, ధ్యానం లాంటి వాటికి సమయాన్ని కేటాయించాలని సూచించారు.

అంతకుముందు పాన్గల్ మండలం మల్లాయిపల్లిలోని పాఠశాలలో రోటరీ క్లబ్ ఆద్వర్యంలో రూ. 10 లక్షల ఖర్చుతో మరమ్మత్తు పనులు పూర్తి కాగా వాటిని మంత్రి ప్రారంభించారు.

# పరకాల సబ్ జైలు ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా జడ్జి.



పరకాల జూన్ 30 (వుదయం ప్రతినిధి: హనుమకొండ జిల్లా పరకాల పట్టణంలో గల సబ్ జైలు ని సోమవారం రోజున హనుమకొండ జిల్లా జడ్జి డాక్టర్ కే పట్టాభి రామారావు అకస్మిక తనికి చేశారు. ఈ సందర్భంగా జైలులోని ఖైదీలందరిని కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారికీ అందుతున్న వసతుల గురించి ఆరా తీశారు. మరియు ఖైదీలకు ప్రభుత్వ ఉచిత న్యాయ సహాయం గురించి వివరించారు. అనంతరం జైలు పరిసరాలను మొత్తం తిరిగి పరిశీలించి సంతృతి చెందారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్ శ్రీమతి క్షమా దేశపాండే పరకాల సీనియర్ సివిల్ జడ్జి జి. సాయి శరత్ పరకాల సబ్ జైలు సూపరింటెండెంట్ ఎన్. ప్రభాకర్ రెడ్డి మరియు డి.లీగల్ ఎయిడ్ కౌన్సిల్ శ్రీమతి యం. కవిత , స్థానిక లీగల్ ఎయిడ్ అడ్వకేట్ సబ్ జైలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 67 దరఖాస్తుల స్వీకరణ

## జిల్లా కలెక్టర్ బి యం సంతోష్



గద్వాల జూన్ 30 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయము లోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 67 మంది తమ సమస్యల పరిష్కరం కోసం దరఖాస్తు చేసుకున్నారని కలెక్టర్ బియం సంతోష్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నట్లు కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగ్ రావులతో కలసి కలెక్టర్ ఫిర్యాదులను స్వీకరించారు. వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ పై కాంగ్రెస్ నాయకుల విమర్శలు అర్ధరహితం

సతీష్ కుమార్ హయాంలో నే   పది వేల కోట్లతో నియోజకవర్గన్ని అభివృద్ధి చేసిన ఘనత మాది




హుస్నాబాద్ జూన్ 30(వుదయం ప్రతినిధి): భూ కబ్జా ఆరోపణల పై మీ ప్రభుత్వమే ఉంది కదా మీకు దమ్ము ఉంటే విచారణ జరిపించండి.... కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ పై అనవసరపు విమర్శలు మానుకొని ప్రజా సమస్య లపై దృష్టి పెట్టాలని బి ఆర్ యస్ పార్టీ పక్షాన పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిది అయిలేని మల్లికార్జున్ రెడ్డి డిమాండ్ చేశారు, మాజీ శాసన సభ్యులు సతీష్ కుమార్ హయాంలోనే గత ప్రభుత్వం న%శీ%డి పది వేల కోట్ల రూపాయలు తీసుక వచ్చి నియోజకవర్గన్ని అభివృద్ధి చేసిన ఘనత ఉంది ఇప్పుడు ఉన్న మంత్రి పొన్నం ప్రభాకర్ సతీష్ కుమార్ తీసుక వచ్చిన పది వేల కోట్ల రూపాయల కంటే ఒక్క రూపాయి ఎక్కువ తీసుక వచ్చి నియోజకవర్గన్ని అభివృద్ధి చేసిన బి ఆర్ యస్ పార్టీ మంత్రి ని అభిందిస్తుంది అని అన్నారు, అదేవిధంగా గత నాలుగు రోజుల క్రితం హుస్నాబాద్ కు అభివృద్ధి పనులకు, ప్రారంభత్సవల పర్యటనకు వచ్చిన నప్పుడు నియోజకవర్గ అభివృద్ధి మాట్లాడి నప్పుడు ఇక్కడ సరిగా అభివృద్ధి పనులు జరగలేదు మా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన తరువాత నే హుస్నాబాద్ నియోజకవర్గన్ని అభివృద్ధి చేస్తున్నాం అని మాట్లాడడం సరైంది కాదని దానికి మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ హయాంలో జరిగిన పనుల గురించి చెప్పారు, కాని దానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవేశం తో మా నాయకుని పై అనవసరపు విమర్శలు చేస్తున్నారు మీ హయాంలో చేసిన అభివృద్ధి పనుల గురించి చెప్పుకోండి కానీ ప్రజల కోసం మాట్లాడే బి ఆర్ యస్ పార్టీ పై కాంగ్రెస్ పార్టీ నాయకులు బెదిరింపులకు దిగుతున్నారు మీరు చేసే బెదిరింపులకు బి ఆర్ యస్ పార్టీ భయపడదు అని హెచ్చరించారు అదేవిధంగా మా నాయకులు భూ కబ్జాలకు పాల్పడ్డారు అనేక అవినీతి పనులు చేసినారు అని విమర్శలు చేసినారు మేము సవాల్ చేసున్నాం మీరు అధికారం లోనే ఉన్నారు కదా మీకు దమ్ముంటే మీరు చేసిన ఆరోపణల పై విచారణ జరిపించ%శీ%డి కనీసం ఇ ప్పటికై కాంగ్రెస్ పార్టీ నాయకులు బి ఆర్ యస్ పార్టీ నాయకులపై విమర్శలు మానుకొని ప్రజలు ఇచ్చిన అవకాశన్ని వియోగించుకోని నియోజకవర్గన్ని అభివృద్ధి పై దృష్టి పెట్టాలని కోరారు, ఈ విలేకరుల సమావేశం లో బి ఆర్ యస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అన్వర్ పాషా, నియోజకవర్గ అధికార ప్రతినిధి
అధికార ప్రతినిధులు సుద్దాల చంద్రయ్య అయిలేని మల్లికార్జున రెడ్డి, నాయకులు బొజ్జ హరీష్,
మేకల వికాస్ యాదవ్, ప్రభాకర్ రెడ్డి, గడ్డం సదాన%శీ%దం భూక్యా రాజు నాయక్, రాజేందర్ రెడ్డి, కందుకూరి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# గోదావరిఖనిలో గిద్యోను ప్రార్థనా సభ: 'పరిస్థితులను తారుమారు చేసే ప్రభువు' యేసయ్య పై బోధన



పెద్దపల్లి జిల్లా జూన్ 30(వుదయం ప్రతినిధి): గోదావరిఖని ప్రగతి నగర్‌లోని జే. బాలరాజు ప్రార్థన మందిరంలో గిద్యోను సహవాసం ఆధ్వర్యంలో ప్రార్థన సహవాసం ఘనంగా నిర్వహించబడింది. సంగీత వాయిద్యాలతభక్తి గీతాలు, కీర్తనలు, పరిశుద్ధాత్మ నింపిన ప్రార్థనలతో ఈ సభ ఆధ్యాత్మికంగా ఉత్సాహభరితంగా కొనసాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు జాతీయ సంచాలకులు సంతోష్ అబ్రహం (నెల్లూరు), ఉపాధ్యక్షుడు వై. శేఖర్ బాబు, (విజయవాడ), వై శేఖర్ బాబు, అమూల్యమైన వర్తమానం అందజేశారు,, తెలంగాణ సమన్వయకులు కే. కుమార్, యు. తిమోతి పాల్ అధ్యక్షత నిర్వహించారు , ఐదు విడతలుగా బైబిలు బోధకుల ద్వారా బోధనలు అందించారు. బోధనలలో విశ్వాస జీవితం, విధేయత, ఆత్మీయ నిబద్ధత, పరిష్కారమైన లక్ష్యాలు వంటి అంశాలపై ఉపదేశాలు అందించబడ్డాయి. సాయంత్రం సమావేశంలో, జాతీయ సంచాలకులు సంతోష్ అబ్రహం లూకా సువార్త 5వ అధ్యాయాన్ని ఆధారంగా తీసుకుని"పరిస్థితులను తారుమారు చేయగల సామర్థుడు యేసయ్య" అనే అంశంపై ప్రభావవంతమైన ఉపన్యాసం చేశారు. వారు ముఖ్యంగా యేసయ్య శిష్యులతో అన్న ఈ మాటలను ప్రస్తావించారు:

౧ "లోతుకి తోలి వలలు వేయుడి" (లూకా 5:4)"భయపడకుము, ఇకమీదట నీవు మనుషులను పట్టుకొనువాడివవుదువు." (లూకా 5:10)

ఈ వాక్యాల ఆధారంగా, శ్రమల మధ్యలోనూ, నిరాశల సమయంలోనూ, యేసయ్య పరిస్థితులను తారుమారు చేసే విధానం గురించి ఐదు ఆధ్యాత్మిక పాయింట్లు వివరించారు:

?యేసయ్య మార్పును తీసుకువచ్చే ఐదు పాయింట్లు:

1. నిరాశను ఆశగా మార్చే ప్రభువు
 రాత్రంతా శ్రమించిన పేతురుకు లాభం లేకపోయినా, యేసయ్య మాట చొప్పున వల వేసినపుడు అధిక ఫలితాన్ని పొందాడు.
2. అవిశ్వాసాన్ని విశ్వాసంగా మార్చే ప్రభువు
 మొదట శంకించిన పేతురు, యేసయ్యపై విశ్వాసంతో ముందుకు వెళ్లాడు.
3. తలవంపు పరిస్థితిని మార్గదర్శకతగా మార్చే ప్రభువు
 పేతురు నౌకకు నిండిన చేపలతో భయపడిపోయినప్పుడు, యేసయ్య అతనిని మానవ జాలరుడిగా మార్చాడు.
4. సాధారణుడిని సేవకుడిగా మార్చే ప్రభువు
 పేతురు, యాకోబు, యోహాను వంటి మత్స్యకారులు దేవుని రాజ్యంలో శిష్యులుగా తయారయ్యారు.
5. ప్రతి హృదయాన్ని ఉద్దేశ్యంతో నడిపించే ప్రభువు
 యేసయ్య పిలుపు ఒక్కో వ్యక్తిలో దేవుని యోచనను నాటుతుంది, అది వారి జీవిత లక్ష్యాన్ని నిర్దేశిస్తుంది.

ఈ బోధనలు, ప్రార్థనలు హాజరైన ప్రతి ఒక్కరికీ విశ్వాసాన్ని కొత్తగా వెలిగించాయి.

గిద్యోను సేవకులు, వారి కుటుంబ భాగస్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రార్థనల ద్వారా పరిశుద్ధాత్మ అనుభవాన్ని పొందారు. సంఘంలో మార్పుకు, మేలుకు, సేవకు నూతనంగా నిబద్ధత ప్రకటించారు

# పదవీ విరమణ పొందిన హెడ్‌మాస్టర్ సత్యలక్ష్మికి ఘన సన్మానం





పెద్దపల్లి జిల్లా జూన్ 30(వుదయం ప్రతినిధి): కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మల్యాల, మల్యాల జెడ్పీ హైస్కూల్‌లో హెడ్‌మాస్టర్‌గా సేవలందించిన దివిటి సత్యలక్ష్మి పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా సోమవారం ఆమెకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించబడింది. విద్యారంగంలో నాలుగు దశాబ్దాలకు పైగా ఆమె అందించిన సేవలు ప్రజల అభినందనకు పాత్రమయ్యాయి. క్రమశిక్షణ, కఠినమైన నిబద్ధత, విద్యార్థులపై ప్రేమతో కూడిన దృఢమైన నాయకత్వం ఆమె వ్యక్తిత్వ లక్షణాలుగా నిలిచాయి. సత్యలక్ష్మి చేతిలో విద్యనభ్యసించిన అనేక మంది విద్యార్థులు జీవితంలో మంచి స్థానాలకు చేరుకున్నారని పూర్వ విద్యార్థులు భావోద్వేగంగా గుర్తు చేసుకున్నారు. ఆమె మాటలు, బోధన, ప్రేరణ చాలా మందికి మార్గదర్శకంగా నిలిచిందని పేర్కొన్నారు. పదవీ విరమణ చేస్తూ కూడా విద్యార్థుల శ్రేయస్సే తనకు ప్రధానమైన ఆశయమని ఆమె తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య, మాజీ జెడ్పీటీసీ లంక సదయ్య, మాజీ సర్పంచులు మాదాసు సతీష్, రమేష్, సుజాత, సునీల్ రావు పాల్గొన్నారు. పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, గ్రామస్తులు భారీగా హాజరై ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు. తల్లితండ్రుల కన్నా ఎక్కువగా విద్యార్థులను చూసుకున్న గురువు అల అని పలువురు వ్యాఖ్యానించారు. అంతటితో ఆగకుండా, ఆమె సేవలకు గుర్తింపుగా ప్రత్యేకంగా జ్ఞాపికలు అందజేసారు. ఈ సందర్భాన్ని సంతోషకరంగా, భావోద్వేగంగా గుర్తు చేసుకుంటూ కార్యక్రమం ముగిసింది.

# మీడియాపై దాడులను అరికట్టాలి

-కలెక్టర్ కు టీయూడబ్ల్యూజే (హెచ్ 143), తెంజు ఆధ్వర్యంలో వినతి



నాగర్ కర్నూల్ జూన్ 30(వుదయం ప్రతినిధి) రాష్ట్రంలో మీడియాపై జరుగుతున్న దాడులను అరికట్టాలని సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ కు తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (%౧%143), తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందించారు. మహా న్యూస్ ఛానల్ కార్యాలయం పై బీఆర్ఎస్ పార్టీకి చెందిన కొందరు దుండగులు దాడి చేయడాన్నీ వారు తీవ్రంగా ఖండించారు. మీడియా కార్యాలయం పై దాడులు చేసి ధ్వంసం చేయడమే కాకుండా ఉద్యోగులు సిబ్బందిపై చేయి చేసుకోవడం పట్ల వారు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. మీడియాపై దాడికి పాల్పడిన దుండగులను గుర్తించి కఠినంగా శిక్షించాలని కోరారు. అదేవిధంగా రాష్ట్రంలో మీడియాపై దాడులను అరికట్టే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తమకు ఎలాంటి ఇబ్బందులు కలిగితే చట్టం ప్రకారం వెళ్లాలి తప్ప దాడులకు పూను కోవడం తగదని ఆయా సంఘాల నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ స్టు (హెచ్143) రాష్ట్ర సహాయ కార్యదర్శి అబ్దుల్లా ఖాన్, జాతీయ నాయకులు జెమిని సురేష్, హాదేకార్ ఉమా శంకర్, రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ గౌడ్, జిల్లా కార్యదర్శి రాజేష్ గౌడ్, తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు సంఘం జిల్లా అధ్యక్షుడు ఖానాపురం ప్రదీప్, ఫోటో జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కపిలవాయి రాజు, సీనియర్ జర్నలిస్టులు అహ్మదుల్లా ఖాన్, నాగశేశి,ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు, ఫోటో ,వీడియో జర్నలిస్టులు పుల్జాల సత్యం, బాలస్వామి, విజయేంద్ర రెడ్డి,శేఖర్,సాజిద్, జంగిటి రాజేష్, సాదిక్, వాజిద్ , సునిగిరిసురేష్,రమేష్,వెంకటేష్,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల మంజూరుతో అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభం



పెద్దపల్లి జిల్లా జూన్ 30(వుదయం ప్రతినిధి): సుల్తానాబాద్ మండలంలోని ఐతరాజ్ పల్లి, భూపతిపూర్ గ్రామాల్లో సోమవారం పలు సిసి రోడ్లకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ అందజేసి, మూలపురాణం ప్రకారం మట్టిపొసే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు హామీల అమలుతోపాటు ౧ రైతులకు రుణమాఫీ, సన్నబియ్యం పంపిణీ, వడ్లకు బోనస్, ఇసుక ఉచితం, కటింగ్‌లేని ధాన్యం కొనుగోలు వంటి పథకాలతో ప్రజలకు మద్దతుగా నిలుస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు మంజూరు చేస్తున్నట్టు తెలిపారు. నిజాయితీగా పనిచేస్తున్న తన ప్రభుత్వం పథకాలను గుర్తించి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. వచ్చే మూడున్నరేళ్లలో మరిన్ని అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలుకు, స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ నేతలు అవసరమని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, హౌసింగ్ %ూజు%, జిల్లా లైబ్రరీ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, ఏఎంసీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, మండల పార్టీ అధ్యక్షుడు చిలుక సతీష్, కాంగ్రెస్ నాయకులు దానాయక్ దామోదర్ రావు, పన్నాల రాములు, కాల్లపల్లి జానీ, తీర్మాల్ రావు, వెంకటరమణ రావు, గుజ్జేటి వెంకన్న, ఎర్రం రాజిరెడ్డి, పోచంపల్లి రాజు, రమేష్ బక్కయ్య, శ్రీనివాస్ రెడ్డి, రాజిరెడ్డి, చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# ములకలపల్లి మండలంలో ఎంపి రామసహాయం రఘురామ్ రెడ్డి ఎమ్మెల్యే జారె పర్యటన





ములకలపల్లి,(జూన్ 30(వుదయం ప్రతినిధి): అశ్వారావుపేట నియోజకవర్గంఖమ్మం పార్లమెంట్ సభ్యులు శ్రీ రామసహాయం రఘురామ్ రెడ్డి స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ ములకలపల్లి మండలంలో పలు గ్రామపంచాయతీలలో పర్యటించారు ఈ సందర్భంగా రెండు కోట్ల అరవైఎనిమిది లక్షలతో పూర్తయిన అభివృద్ధి పనులైన సీసీ రోడ్లు గ్రామపంచాయతీ భవనాలు బీటీ రోడ్లు అంగన్వాడీ భవనాలకు ప్రారంభోత్సవాలు శంకుస్థాపలు చేశారు ములకలపల్లి రైతువేదిక నందు క్రిస్టియన్ మైనారిటీ ద్వారా మంజూరైన కుట్టుమిషన్లు లబ్ధిదారులకు అందించారు

అదేవిధంగా కళ్యాణలక్ష్మి షాదీముబారక్ మరియు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వచ్చిన చెక్కులను బాధితులకు అందించారు

# ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి...

## ప్రజావాణి ఫిర్యాదులు :37

## జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్




జగిత్యాల జూన్ 30 (వుదయం ప్రతినిధి) ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలించి వెంటవెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి పిర్యాదులు వినతులను జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ స్వయంగా స్వీకరించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 37 పిర్యాదులు వినతులు వచ్చాయని. వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బిఎస్ లత జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ కోరుట్ల ఆర్డీఓ జివాకర్ రెడ్డి మెట్పల్లి ఆర్డీవో శ్రీనివాస్ వివిధ జిల్లా అధికారులు తహసీల్దర్లు కలెక్టరేట్ పర్యవేక్షకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మద్యంమత్తులోసెల్ టవర్ ఎక్కి యువకుడి హల్ చల్



ధర్మపురి జూన్ 30 ( వుదయం విలేఖరి ) ధర్మపురి పట్టణంలోని పోలీస్ స్టేషన్ సమీపంలోనీ సెల్ టవర్ ఎక్కి మద్యం మత్తులో ఓ యువకుడు హల్ చల్ చేశాడు. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం సోమవారం ధర్మపురి పట్టణానికి చెందిన గడిపెల్లి గోపి (42) అనే వ్యక్తి తన భార్యతో గొడవపడి మద్యం మత్తులో సెల్ టవర్ ఎక్కాడు. సమాచారం తెలుసుకున్న సి.ఐ రాంనర్సింహ రెడ్డి వెంటనే స్పందించి,హుటాహుటిన పోలీస్ సిబ్బంది తో కలిసి సంఘటన స్థలానికి చేరుకుని,ఫైర్ సిబ్బందికి సమాచారం అందించడంతో ఫైర్ ఇంజన్ లో వున్న వైర్లెస్ మైక్ తో గోపి కూతురు, భార్యతో మాట్లాడించి, సిఐ కూడా అతనితో మాట్లాడి నచ్చచెప్పి,ఎట్టకేలకు టవర్ పైనుంచి కిందికి దించారు. అనంతరం సిఐ మాట్లాడుతూ,గోపిని పోలీస్ వాహనంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించామని,చికిత్స అనంతరం అతనికి కౌన్సెలింగ్ ఇస్తామని తెలిపారు. కాగా పోలీసులు సమయస్ఫూర్తితో ఒక వ్యక్తి ప్రాణాలను కాపాడారని స్థానికులు సిఐ తో పాటు,పోలీస్,ఫైర్ సిబ్బందిని అభినందించారు.

# ఇరిగేషన్ సబ్ డివిజన్ భవనానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే



జన్నారం,జూన్ 30 ( వుదయం విలేకరి) జన్నారం మండల కేంద్రములో ఇరిగేషన్ సబ్ డివిజన్ భవనానికి ఖానాపూర్ ఎమ్మెల్యే వేడుమ బొజ్జు పటేల్ భూమి పూజ చేశారు. సోమవారం రోజున జన్నారం పట్టణంలోని ఇరిగేషన్ భవన కార్యాలయ ఆవరణలో ముప్పై ఐదు లక్షల యాభై వేలు రూపాయల నిధులతో నిర్మించ తలపెట్టిన ఇరిగేషన్ సబ్ డివిజన్ భవనానికి ఎమ్మెల్యే కొబ్బరికాయ కొట్టి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో మండలం కాంగ్రెస్ మండల అధ్యక్షులు ముజఫర్ అలీ,ప్రధాన కార్యదర్శి వేమకల మాణిక్యం,మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ వైస్ చైర్మన్ పసివుల్లా, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బెడద సత్తయ్య,నాయకులు మోహన్ రెడ్డి, గాజుల సత్తన్న, పాదం రాకేష్ ముత్యం సతీష్,దుమల రమేష్,కార్యకర్తలు, ఇరిగేషన్ అధికారులు, తదితరులు ఉన్నారు.

# వట్టుపల్లి నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన లవ కుమార్

ఆందోల్, జూన్ 30(వుదయం ప్రతినిధి): సంగారెడ్డి జిల్లా వట్టుపల్లి మండల కేంద్రంలో నూతన ఎస్సైగా లవ కుమార్ శనివారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ సంఘాల నాయకులు, వివిధ పార్టీల నాయకులు నూతనంగా వచ్చిన ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపారు.

# సంగారెడ్డి శ్రీ వైకుంఠాపురంలో సుదర్శన నరసింహ హోమం

నారాయణఖేడ్, జూన్ 30(వుదయం ప్రతినిధి): సంగారెడ్డి పట్టణ శివారులోని శ్రీ వైకుంఠాపురంలో సుదర్శన నరసింహ హోమ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. దేవాలయ ప్రధాన అర్చకులు కందాడై వరదాచార్యులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. అనంతరం వెంకటేశ్వర స్వామి పల్లకి సేవా కార్యక్రమాన్ని ఆలయ పురవీధుల మీదుగా జరిపించారు. భక్తులు జై శ్రీమన్నారాయణ అంటూ నామస్మరణ చేశారు.

# సీజనల్ వ్యాధుల పట్ల పర్వతగిరి మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-దోమల వృద్ధి వల్ల డెంగ్యూ, మలేరియా, గున్యా వంటి విష జ్వరాలు వచ్చే ప్రమాదం ఉంది.**

**-మండల వైద్యాధికారి డాక్టర్.వి.ఉదయరాజ్.**



పర్వతగిరి జూన్ 30 ( వృదయం ప్రతినిధి): పర్వతగిరి మండల కేంద్రంలో మండల వైద్యాధికారివి.ఉదయరాజ్ మాట్లాడుతూ. వర్షాలు కురుస్తున్న కారణంగా సీజనల్ వ్యాధులు, అంటు వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.ముఖ్యంగా దోమలు, ఈగలు,ఆహారం మరియు నీటి ద్వారా వ్యాప్తి చెందే వ్యాధుల పట్ల జాగ్రత్తగాఉండాలని కోరారు. దోమల వృద్ధి వల్ల డెంగ్యూ, మలేరియా, గున్యా వంటి విష జ్వరాలు వచ్చే ప్రమాదం ఉంది. దోమలు ఇంట్లోకి రాకుండా తలుపులు, కిటికీలకు దోమతెరలు అమర్చుకోవాలని, ప్రతి శుక్రవారం ఇంటి లోని నీటి నిల్వలను పారబోసి, శుభ్రం చేసుకోవాలి. నిల్వ చేసుకునే నీటిపై మూతలు ఉంచాలని , పూల కుండీలు, టైర్స్, కూలర్స్,కొబ్బరి బోండాలు/చిప్పలు, ఇతర వాడని కంటైనర్లు లోని నీటిని పారబోయాలని, వ్యక్తిగత పరిశుభ్రత మరియు పరిసరాల పరిశుభ్రత కచ్చితంగా పాటించని ,ఇంటి పరిసరాల్లో చెత్త చెదారం, మురుగు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని , రక్షిత మంచినీరు, కాచి చల్లార్చిన నీటిని తాగాలి.కలుషిత నీటినీ త్రాగడం వలన వాంతులు, విరేచనాలు, కామెర్లు,టైఫాయిడ్ వచ్చే అవకాశం ఉంది.ఇంట్లో వండిన ఆహార పదార్థాలు వేడిగా తినాలి. ఆహార పాత్రలపై మూతలు సరిగా ఉంచాలి. బయట ఆహారం తినకుండా ఉండడం మంచిది.ఏదైనా అనారోగ్య సమస్య ఉంటే వెంటనే ఆసుపత్రికి వెళ్లి తగు చికిత్స పొందాలని మండల వైద్యాధికారి డాక్టర్.వి.ఉదయరాజ్ తెలిపారు.

# బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం కోసమే జై భీమ్ జై సంవిధాన్ : సూరంశెట్టి కిషోర్




మధిర జూన్ 30 (వృదయం ప్రతినిధి) రాజ్యాంగ పరిరక్షణ లో భాగంగా జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళాలనే ఉద్దేశంతోజాతీయ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు, లోకసభ సభ్యులు రాహుల్ గాంధీ, జాతీయ పార్టీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే మరియు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు మధిర మండలం నాగవరప్పాడు, బుచ్చిరెడ్డిపాలెం, నక్కలగరుబు గ్రామాలలో జై బాబు జై భీమ్ జై సంవిధా న్ కార్యక్రమం లో భాగంగా నిర్వహించిన రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర లో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ ముఖ్య ఉదేశం ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు, ఈ సందర్భంగా మాట్లాడుతూభారతదేశ రాజ్యాంగం అమలుకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.నేడు పేద,బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని,ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబులు ముఖ్యం అన్నారు.రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదు,అంబెద్కర్, గాంధీ,పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథం అన్నారు.పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. అమిత్ షా అంబెద్కర్ని పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు.గ్రామ మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని కోరారు.గాంధీ అంబెద్కర్ ఆశయాలను సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు.గత పదేళ్లకు పైగా దేశాన్ని పాలిస్తున్న బీజేపీ రాజ్యాంగాన్నీ అవమానపరుస్తూ రాజ్యాంగ స్పూర్తిని దెబ్బ తీస్తూ అప్రజాస్వామ్య పాలన సాగిస్తుంది,ప్రజల సమాన హక్కులు,సమ న్యాయం కల్పించాల్సిన పాలకులు రాజ్యాంగ ఇచ్చిన స్వేచ్ఛను కాలరాస్తూన్న తీరు తీవ్ర ఆక్షేపనియంగా ఉంది ఇలాంటి తరుణంలో రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని అన్నారు.అందుకే రాజ్య గాన్ని రచించి ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా అందరికీ సమాన హక్కులు కల్పించిన రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ గారి ఆలోచనలను కాపాడుకుంటూ జై బాపు,జై భీమ్,జై సంవీదాన్ నినాదంతో ఉద్యమిద్దామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలోఏఎంసీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణరెడ్డి, మదిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్,ఆత్మ కమిటీ డైరెక్టర్ దుంప వెంకటేశ్వర రెడ్డి,మండల బీసీ సెల్ అధ్యక్షుడు చిలువేరు బుచ్చి రామయ్య, మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు, నిడమానూరు వంశీకృష్ణ, గ్రామ శాఖ అధ్యక్షులు లక్ష్మయ్య, ముచ్చు నరసింహారావు మాజీ సర్పంచ్ చావలి రామరాజు, మోరబోయిన కిషోర్, కోట అచ్చారావు,బుచ్చిరెడ్డిపాలెం గ్రామ శాఖ అధ్యక్షులు దేవిశెట్టి సురేష్, మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు సంపసాల రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ భూములను పరిరక్షించండీ



నాగర్ కర్నూల్ జూన్ 30(వృదయం ప్రతినిధి) నాగర్‌కర్నూల్ జిల్లా పరిసర ప్రాంతాలలో కు0టల ఆక్రమణలు,చెరువు శిఖ0 భూములలో అక్రమ నిర్మాణాలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక సామాజిక ఉద్యమకారుడు రాజశేఖర శర్మ సోమవారం నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఇచ్చిన పిర్యాదు లో పేర్కొన్నారు. నాగర్‌కర్నూల్ పట్టణం కొత్త జిల్లా గా ఏర్పడిన నాటి నుండి జిల్లా పరిసర ప్రాంతాలలో చాలా వరకు కు0టలు,చెరువు శిఖ0 భూములు ఆక్రమణలు జరిగినట్లు వివిధ పత్రికలలో వార్తలు వినవస్తున్నాయని ఇట్టి భూఆక్రమణల పై గతంలో కలెక్టర్ గారు కూడ నివేదికలు ఇవ్వమని స0బ0ధిత అధికారులను ఆదేశించినా స0బ0ధిత అధికారులు చర్యల విషయంలో అధికారాలు,ఆధారాలు ఉన్నా ఆలస్యం చేస్తూ నివేదికల పేరుతో కాలయాపన చేయడం వల్ల ప్రభుత్వ భూములు కబ్జాలకు గురవుతున్నాయని,పట్టణ ప్రజలకు,రైతులకు మేలు చేసే చెరువులను,కు0టలను కాపాడవలిసిన తక్షణ కర్తవ్యం జిల్లా ఉన్నతాధికారులపై ఉందని ప్రకృతి వనరులను రాజకీయ అ0డద0డలతో చెరబట్టి ధ్వంసం" చేసి కాంక్రీట్ జంగిల్ గా క0దనూలు చెరువు"లను మారుస్తున్నా.జిల్లా ఉన్నతాధికారుల లో ఏమాత్రం చలనం కలగడం లేదని వాపోయారు. జల వనరులను ఎవరు ఆక్రమించుకున్నా విచక్షణాధికారం ఉపయోగించి ప్రభుత్వ ఆధీనం లోకి తెచ్చుకునే అవకాశం ఉన్నా,ఆ దిశగా ఉన్నతాధికారులు ప్రయత్నించకపోవడం బాధాకరమని,ఆక్రమణలపై కోర్టుకేసులు ఉన్నా కబ్జాదారుల విషయాన్ని ప్రభుత్వ న్యాయవాదుల ద్వారా కోర్టుల దృష్టికి తీసుకెళ్లి కూల్చివేసే అధికారం జిల్లా ఉన్నతాధికారులకు ఉందని,ప్రజల ఆస్తులకు ఏ మాత్రం నష్టం వాటిల్లినా,తమ అధికార దండాన్ని ప్రయోగించే అవకాశం ఉన్నతాధికారులకు ఉన్నా చర్యలు తీసుకోకుండా..ప్రేక్షక పాత్ర వహిస్తే,మిగిలిన ప్రభుత్వ భూమి కూడ కబ్జా ల పాలుకావడంతో పాటు భవిష్యత్తు తరాలకు తీరని నష్టం"చేసిన వారు అవుతారని సూచించారు.చెరువు బఫర్ జోన్,శిఖ0 పరిధి లో ఎలాంటి నిర్మాణాలు చేయకూడదని చట్టంలో ఉన్నా భూ ఆక్రమణదారులు నిర్మాణాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి కు0టలను ధ్వంసం చేస్తూ,చెరువు శిఖ0 భూములలో నిర్మాణాలు చేసిన వారిపై పీ.డి యాక్ట్ ఉపయోగించి అక్రమ నిర్మాణాలను కూల్చివేతలు చేపట్టాల్సి0దిగా పిర్యాదు లో విజ్ఞప్తి చేసారు.

# మాజీ ఎంపీపీ కమల పంతులు కుమారుడు బాధితున్ని పరామర్శించిన

**-మాజీ జడ్పీటీసీ, బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు. మెడిశెట్టి రాములు.**



పర్వతగిరి జూన్ 30 ( వృదయం ప్రతినిధి):పర్వతగిరి మండలం పెద్దతండ గ్రామంలో మిత్రుడు, రాజకీయ శిష్యుడు మాజీ ఎంపీపీ లూనావత్ కమల – పంతులు ల కుమారుడు లూనావత్ సతీష్ బైక్ ప్రమాదం లొ గాయపడిన విషయము తెలుసుకొని మాజీ జడ్పీటీసీ, బిఆర్ఎస్ జిల్లా నాయకులు. మెడిశెట్టి రాములు ఇంటి వద్ద పరామర్శించినారు. వీరి వెంట మాజీ జడ్పీ కో. ఆప్షన్ సభ్యులు ఎండీ సర్వర్ , బిఆర్ఎస్ మండల నాయకులు గొనె సంపత్ , మాజీ వార్డ్ మెంబర్ కంటేం ఏకాంతం , పర్వతగిరి ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షుడు కొండా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు..


# డిఈఈ ని మర్యాదపూర్వకంగా కలిసిన 327 ఐఎన్టియుసి నేతలు.



కోరుట్ల జూన్ 30 (వృదయం ప్రతినిధి) మెట్పల్లి డివిజన్ విద్యుత్ శాఖ నూతన డిఈఈ గా పదవి బాధ్యతలు చేపట్టిన మధుసూదన్ ని జగిత్యాల జిల్లా 327 (ఐఎన్టీయూసీ) అధ్యక్షులు 327 యూనియన్ ప్రధాన కార్యదర్శి రాంజీ నాయక్ ఆధ్వర్యంలో దీనిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందజేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం డఈఈ మాట్లాడుతూ ప్రతి ఒక్క ఉద్యోగి తన వృత్తి కర్తవ్యాన్ని అన్ని రకాల సురక్షిత బాధ్యత పద్ధతులు పాటిస్తూ నిర్వహించాలని సమస్త అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు ఈ కార్యక్రమంలో మెట్పల్లి డివిజన్ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి కార్యదర్శులు హరిప్రసాద్ జగిత్యాల అధ్యక్షులు శంకర్ కార్యదర్శి రాజమల్లు బాలు ప్రకాష్ ఈ శంకర్ లక్ష్మణ్ వెంకటేష్ స్వామి శ్రీకాంత్ శ్రీనివాస్ విష్ణు ప్రాంక్లిన్ ప్రశాంత్ ఇతర ఉద్యోగులు 327 సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## అత్యవసర సమయంలో రక్తదానం.

**-రక్త దానం ప్రాణదానం.**



మెట్ పల్లి జూన్ 30 (వృదయం విలేఖరి) అన్నా అని పిలవగానే ఎప్పుడు మా వెన్నంటే ఉండి మాకు ఏదైనా సమస్య వస్తే ఎంత పనిలో ఉన్న పని వదులుకొని మాతో ఉండే మా ఆత్మీయ అన్నయ్య పగడల నవీన్ అన్న (అరుణ్ హెయిర్ కటింగ్) మెట్పల్లి నుండి హైదరాబాద్ వరకు వెళ్లి రక్తదానం చేయడం జరిగింది మెట్పల్లి పట్టణానికి చెందిన ముత్యాల తరభయ్ హైదరాబాద్ పట్టణంలోని బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా అత్యవసర చికిత్స నిమిత్తం ఒ పాజిటివ్ రక్తం అవసరమని డాక్టర్ చెప్పడంతో పేషెంట్ కుటుంబ సభ్యులు హైదరాబాద్ లో ఎవరు తెలియక డోనర్ కోసం ప్రయత్నిస్తూ ఉండగా మెట్పల్లి పట్టణంలోని అరుణ్ హెయిర్ కటింగ్ నిర్వాహకులు పగడల నవీన్ సమాచారం తెలుసుకొని మెట్పల్లి నుండి హైదరాబాద్ వరకు వెళ్లి రక్త దానం చేయడం జరిగింది అత్యవసర సమయంలో రక్తదానం చేసి ప్రాణధాతగా నిలిచిన పగడల నవీన్ ని బ్లడ్ బ్యాంక్ సిబ్బంది యువజన సంఘాల సభ్యులు పేషెంట్ బంధువులు స్నేహితులు అభినందించారు

# గ్రీవెన్స్ డే

**-బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు**

**-జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్**



బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం అనేక రకాల సమస్యలతో పోలీసులను ఆశ్రయించే బాధితులకు సత్వర న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవడమే గ్రీవెన్స్ డే ముఖ్య లక్ష్యమని జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ అన్నారు ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా తేదీ 30 6 2025 సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 11 మంది అర్జీదారులతో ఎస్పీ స్వయంగా కలసి వారి సమస్యలను తెలుసుకున్నారు సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి ఫిర్యాదుల పూర్తి వివరాలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు గ్రీవెన్స్ డే లో వచ్చే ఫిర్యాదులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడంతో పాటు పెండింగులో లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు

# పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారుల సేవలు స్పూర్తి వంతం

**-పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని ఆకాంక్ష.**

**-జిల్లా సుపరేండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్**



జగిత్యాల జూన్ 30 (వృదయం ప్రతినిధి) విధి నిర్వహణలో అందరి మన్ననలు అందుకొని పదవీ విరమణ పొందుతున్న ఎస్ఐ మన్మధ రావు ఏఎస్ఐ ఖాజా నజముద్దీన్ లను సేవలు స్పూర్తి వంతమని జగిత్యాల జిల్లా సుపరేండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ అన్నారు ఉద్యోగ విరమణ పొందీని ఇద్దరు పోలీస్ అధికారుల కార్యక్రమంలో ఆ ఇద్దరిని ఎస్పీ శాలువా పూల మాలలో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు సోమవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జరిగిన పదవీ విరమణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన ఎస్పీ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్నో రకాల త్యాగాలతో పాటు కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలకు సేవలందించడం ఎంతో గర్వకారణమన్నారు ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పదన్నారు విజయవంతంగా సర్వీస్ పూర్తి చేసిన అధికారుల సేవలను ఈ సందర్భంగా గుర్తు చేస్తూ వారి అనుభవం సేవలు భవిష్యత్ తరాలకు ఎంతో స్పూర్తివంతంగా నిలుస్తాయని తెలిపారు సుధీర్ఘకాంగా విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన సేవను మరువమని పదవీ విరమణ చేసిన మీరు కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించ వచ్చని పోలీసు రిటైర్ మెంట్ కేవలం తన వృత్తికే కాని తన వ్యక్తిత్వానికి కాదన్నారు పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షినారు అనంతరం పదవి విరమణ పొందిన ఎస్ఐ మన్మధ రావు ఏఎస్ఐ లు ఖాజా నజీ ముద్దీన్ లను పోలీసు వాహనంలో ఎక్కించి పోలీస్ బ్యాండ్ తో ఘనంగా వీడ్కోలు పలికారు ఈకార్యక్రమంలో ఆర్ఐ సైదులు ఆర్ఎస్ఐ రమేష్ సిబ్బంది పాల్గొన్నారు

# భుత్వ పాఠశాలలో నోటు బుక్కులు పంపిణీ.

జగిత్యాల జూన్ 30 (వృదయం ప్రతినిధి) ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం పరిధిలో ప్రతి పున్నమి రోజు గిరి ప్రదక్షణ అనే కార్యక్రమం ప్రారంభకులు ఆత్మరామ్ మహారాజ్ నోటు బుక్కులు అందజేయడంతో మల్యాల మండలంలోని మధుట్ల పోతారం నూకపల్లి రామన్నపేట గొల్లపల్లె ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు 200 ల నోటు బుక్కులు మండల విద్యాధికారి జయసింహారావు నాయకులతో కలిసి నోటు బుక్కులు విద్యార్థులకు అందజేశారు ఈ కార్యక్రమంలో వెలమ లక్ష్మారెడ్డి కెల్లేటి రమేష్ మేకల మహేష్ నేరెళ్ల సతీష్ రెడ్డి కిషన్ రెడ్డి కొత్తకొండ శ్రీనివాస్ కంటే అరుణ్ ముద్దం శ్రీనివాస్ మిస్త్రీ శీను ఉపాధ్యాయులు హనుమాన్ భక్తులు పాల్గొన్నారు

# పలుగుల గ్రామంలో పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమం




జయశంకర్ భూపాలపల్లి జూన్30(వృదయం ప్రతినిధి) మహాదేవపూర్ మండలంలో పలుగుల గ్రామంలో అధికారులు శనివారం పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు గ్రామంలోని గ్రామపంచాయతీ అవారణలో ఉదయము.9.00 గంటలకు అధికారులు పౌర హక్కుల దినోత్సవం నిర్వహించి కార్యక్రమములో షెడ్యుల్డ్ తెగలు మరియు కులాల పై గ్రామంలో ఏదేని అంటరానితనం గాని, అస్పృశ్యత గాని, వివక్షత గాని ఉన్న ఎడల వాటి గురించి చర్చించుటకు, వాటిని నిర్మూలించుటకు చట్ట పరమైన ఎటువంటి చర్యలు తీసుకోవాలని అవగాహనా కల్పించారు ఈ కార్యక్రమం లో గిర్దావర్ జగన్మోహన్ రెడ్డి కాళేశ్వరం ఎసై -2 భగవత్, జూనియర్ సహాయకులు బాలరాజు,రికార్డు సహాయకులు పూతల శ్యాం, మరియు జూనియర్ సహాయకులు అరుణ్ కుమార్,పంచాయతీ కార్యదర్శి సమ్మయ్య, పోలిస్ సిబ్బంది, ప్రజాప్రతినిదులు పలుగుల గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మీడియా సంస్థలపై దాడి తగదు

**-భావ ప్రకటన స్వేచ్ఛ అణచివేత చర్యలు దారుణం**

**-జూన్ 8న జిల్లా స్థాయి మహాసభను విజయవంతం చేయాలి**

**-టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్**



నాగర్ కర్నూలు జూన్ 30(వృదయం ప్రతినిధి) మీడియా సంస్థలపై దాడి తగదని టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని రూబీ గార్డెన్ ఫంక్షన్ హాల్లో సోమవారం డివిజన్ అధ్యక్షుడు సందు యాదగిరి అధ్యక్షతన నిర్వహించిన టీయూడబ్ల్యుజె(ఐజేయూ) నాగర్ కర్నూల్ డివిజన్ విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్ మాట్లాడుతూ మహా న్యూస్ కార్యాలయంపై జరిగిన దాడి చేయడం దారుణమన్నారు. ప్రజాస్వామ్య దేశంలో భావ ప్రకటన స్వేచ్ఛను హరించివేసే ప్రయత్నం విచారకరమన్నారు. వార్తా సంస్థల కథనాలపై స్పందించి దాడులకు పాల్పడే సంస్కృతి సరికాదన్నారు. సంఘటనను తీవ్రంగా ఖండించారు. దాడికి పాల్పడ్డ బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. జర్నలిస్టుగా, కవి, రచయితగా జీవనం కొనసాగించిన జర్నలిస్టు స్వేచ్ఛ అకాల మరణం తీరానిలోటు అన్నారు. ఆమె మృతి పట్ల మౌనం పాటించి జర్నలిస్టులు సంతాపం తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమానికి టియుడబ్ల్యూజే (ఐజేయు) కట్టుబడి ఉన్నదన్నారు. సమిష్టిగా పని చేసి యూనియన్ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా కన్వీనర్ సుదర్శన్ రెడ్డి, కో-కన్వీనర్ ఎం.రాములు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కంచర్ల శ్యాంసుందర్, సీనియర్ నాయకులు విజయ్ కుమార్, కందికొండ మోహన్, పి.వెంకటస్వామి, కొండకింది మాధవరెడ్డి, కిషోర్, వంగిడి చెర్వు వెంకటస్వామి, అవుట వెంకటస్వామి, సీనియర్ జర్నలిస్టులు ప్రహ్లాద్, వెంకటేష్, నాగర్ కర్నూల్ డివిజన్ కార్యదర్శి గుంటి సాయిలు సాగర్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ మొహమ్మద్ దర్వేష్, కోశాధికారి అల్లం పల్లి రమేష్, నజీర్ అహ్మద్, ముబీన్ అహ్మద్ ఖాన్ పాల్గొన్నారు.

# పద్మశాలి సంఘం మండల కన్వీనర్ గా అంబల్ల సుదర్శన్.

**-నియామక ఉత్తర్వులు జారీ చేసిన రుద్ర శ్రీనివాస్**



కోరుట్ల జూన్ 30 (వృదయం ప్రతినిధి) కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామానికి చెందిన అంబల్ల సుదర్శన్ ను తేదీ 30 6 2025 న కోరుట్ల పద్మశాలి సంఘం కన్వీనర్ గా నియమిస్తూ జిల్లా అధ్యక్షులు రాష్ట్ర తెలంగాణ పద్మశాలి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ రుద్ర శ్రీనివాస్ ఉత్తర్వులు జారీ చేశారు ఇట్టి నియామకం నేటి నుండి అమల్లోకి వస్తుందన్నారు వెంటనే మండల గ్రామాలను కలుపుకొని పూర్తి కమిటీని ఏర్పాటు చేసుకొని మండల పద్మశాలి సంఘాన్ని బలోపేతం చేయాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో రుద్ర శ్రీనివాస్ తో పాటు పద్మశాలి సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



జయశంకర్ భూపాలపల్లి జూన్ 30(వుదయం ప్రతినిధి) మహాదేవపూర్ లో ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కు ఫిర్యాదు చేసినట్లు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మహాదేవపూర్ మండల అధ్యక్షుడు మెరుగు లక్ష్మణ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు మహాదేవపూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ భూమి అన్యక్రాంతని గురవుతుందని భూమి ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని 23: 12: 2024 తేదీన ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేసిన నేటి వరకు విచారణ చేపట్టలేదని చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు మండల కేంద్రానికి చెందిన ఓ వ్యక్తి పేరు మీద ప్రభుత్వ భూములు ఎక్కడెక్కడ ఉన్నాయో ఆధారాలతో ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోలేదని అదే కాక నకిలీ లావని పట్టాలని సృష్టించి ప్రభుత్వ భూములను ఆక్రమించుకుంటున్నారని బీద ప్రజలకు ప్రభుత్వ అవసరాలకు ఉపయోగపడవలసిన ప్రభుత్వ భూములు అనహర్వుల చేతిలోకి వెళ్తుందని మహాదేవపూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ భూమి లేదన్న షాకుతో మహాదేవపూర్ లో ఏర్పాటు చేయాల్సిన ప్రభుత్వ కార్యాలయాలు పక్క మండలాలకు తరుగుతున్నాయని రెవెన్యూ రికార్డులతో ఏమాత్రం సంబంధం లేని ధనికుల చేతుల్లో ప్రభుత్వ భూములు ఉండడంతోపాటు మండల కేంద్రానికి చెందిన ఓ వ్యక్తికి పలుచోట్ల ప్రభుత్వ భూములు ఉన్నట్లుగా రికార్డులలో పేర్కొబడి ఉందని ప్రభుత్వ భూములను నిబంధనలకు విరుద్ధంగా ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని మరోసారి ప్రజావాణిలో కలెక్టర్కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు అంతేకాక ప్రభుత్వ భూములను సంరక్షించుకుంటే మహాదేవపూర్ లో మంజూరైన ప్రభుత్వ కార్యాలయాల భవనాలు నిర్మించుకోవచ్చు అని దానితో మహాదేవపూర్ ప్రాంతం అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు.

# హామీలు నెరవేర్చాలని ఉద్యమకారుల దీక్షలు



జయశంకర్ భూపాలపల్లి జూన్ 30(వుదయం ప్రతినిధి) మహాదేవపూర్ మండల కేంద్రంలోని వివేకానంద విగ్రహం ఆవరణలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం – టఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఒక రోజు శాంతి యుత దీక్ష నిర్వహించారు.తెలంగాణ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న శాంతియుత దీక్షల్లో భాగంగా ఉద్యమకారులు ఈ దీక్ష స్వీకరించడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి అయుబుద్దిన్, మండల అధ్యక్షులు సట్ల సత్యనారాయణ అన్నారు.ప్రభుత్వం వెంటనే ఉద్యమకారులను గుర్తించి గుర్తింపు కార్డులు ఇవ్వాలని,అర్హులైన వారికి ఇంటి స్థలాలతో పాటు ప్రతి నెల ఉద్యమకారుల ఫించన్ అందజేయాలని వారు అన్నారు.విద్య,రాజకీయ,ఉపాధి రంగాల్లో తగిన ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.ఈ దీక్ష కార్యక్రమంలో టఫ్ రాష్ట్ర నాయకులు ఆయూబోద్దీన్,జిల్లా అధికార ప్రతినిధి ఎండీ అక్రమెాద్దిన్,మండల ప్రధాన కార్యదర్శి కలికోట దేవేందర్,నాయకులు ఆన్కారి ప్రభాకర్, జాడి గట్టయ్య,మెసినేని వేంకటేశ్వర్ రావు,చాగర్ల రవీందర్,జనగామ పోచం,పిడుగు సమ్మయ్య, చాగర్ల మహేందర్, చిటికేసి కిషన్, వామన్ రావు,మేసినేని గోపాల్ రావు,పిడుగు నర్సింహులు తదితరులు ఉన్నారు.ఉద్యమకారుల దీక్షలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని తమ పూర్తి సంఘీభావం తెలిపారు.

# ఎఫ్ టి ఎల్ మరియు బఫర్ జోన్ల హద్దులను గుర్తించాలి

**– పిఏసి చైర్మన్ అరికపూడి గాంధీ**



శేర్లింగంపల్లి జూన్ 30(వుదయం ప్రతినిధి): శేర్లింగంపల్లి నియోజకవర్గంలోని మాదాపూర్ డివిజన్ పరిధిలో గల సున్నం చెరువులు చేపట్టిన హైడ్రా పనులను తక్షణ నిలిపివేసి ఎఫ్ టి ఎల్ మరియు బప్పర్ జోన్ సరిహద్దులను గుర్తించాలని పిఏసి చైర్మన్ అరికపూడి గాంధీ అన్నారు. సోమవారం సున్నపుచెరువు ప్రాంతాల్లో నిర్మించిన కొన్ని కట్టడాల ను పరిశీలించడానికి వచ్చిన అధికారులను కలిసి పూర్తిస్థాయిలో ఎఫ్డీఎల్ మరియు బొపర్ జోన్లు గుర్తించి తరువాత తగిన చర్యలు తీసుకోవాలని అప్పటిదాకా ఎటువంటి కూల్చివేతలు చేయకూడదని పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ అన్నారు. గతంలో రెవెన్యూ ఇరిగేషన్ అధికారుల తప్పిదాల వలన చెరువు సరిహద్దులను మార్చడం జరిగిందని చెరువు పూర్తిస్థాయిలో సరిహద్దులు నిర్ణయించిన తర్వాతే పనులు చేపట్టాలని గతంలో జరిగిన తప్పిదాలు చేసి వాస్తవాలను కప్పిపుచ్చి హైడ్రాధికాలను తప్పుదో పట్టించిన అధికారులు కఠినంగా శిక్షించాలని ఆయన కోరారు. ఈ వ్యవహారంలో గౌరవ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి గార చెరువుల రక్షణకై తీసుకునే చర్యలకు పూర్తి మద్దతు ఉంటుందని, కానీ కొందరి అధికారులు అత్యుత్సాహంతో హద్దులు నిర్ణయించకుండా చర్యలు తీసుకోవడం సరికాదని ఆయన తెలిపారు. ప్రతి దశలో హైడ్రాను తప్పుదోవ పట్టిస్తున్న రెవెన్యూ సిబ్బంది పై చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. చెరువులను రక్షించే బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని ప్రజల సహకారం కూడా ఉంటుందని కానీ పారగదర్శికతతో అధికారులు ప్రవర్తించాలని ఆయన కోరారు. గతంలో సున్నం చెరువు ఎఫ్ టి ఎల్ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను వెంటనే కూల్చివేయాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్, మరియు ఇరిగేషన్ సి ఈ , సైబరాబాద్ సీపీ లకు లెటర్ రాశానని ఆయన తెలిపారు. చెరువును ఒకపక్క పూడ్చివేసి నా వారిని వదిలేసి సి ఎస్ సొసైటీలో ఉండే పేద మధ్యతరగతి ప్రజలను ఇబ్బంది పెట్టడం సరికాదని వారన్నారు. ఏది ఏమైనా మధ్యతరగతి మరో పేదలకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోమని అసలైన కబ్జాదారులను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులతోపాటు ప్రజలు విరివిగా పాల్గొన్నారు.

# నాగార్జునసాగర్ ప్రాజెక్టు తాజా సమాచారం

నాగార్జునసాగర్, జూన్ 30(వుదయం ప్రతినిధి): నాగార్జునసాగర్ ప్రాజెక్టు సమాచారాన్ని ప్రాజెక్ట్ అధికారులు శనివారం వెల్లడించారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా, ప్రస్తుతం 514.20 అడుగులుగా ఉందని అధికారులు తెలిపారు. కుడి, ఎడమ కాలువలకు నీటిని విడుదల చేయడం లేదన్నారు. ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టుకు 450 క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. జలాశయానికి అవుట్ ఫ్లో 450 క్యూసెక్కులు, ఇన్ ఫ్లో నిల్ క్యూసెక్కులుగా ఉందని తెలిపారు.

# ఊర చెరువు తూముకు షెట్టర్ బిగించండి సారు

బాన్సువాడ, జూన్ 30(వుదయం ప్రతినిధి): కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలం కోనాపూర్ గ్రామ ఊర చెరువు తూముకు షట్టర్ చెడిపోయి సంవత్సరం అయింది. గతంలో కూడా ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేసినచో వచ్చి తాడులతో కట్టినారు. ఇప్పుడు వర్షానికి చెరులోకి వచ్చిన నీరంతా వృధాగా పోతుందని రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే షట్టర్ బిగించాలని రైతులు కోరుకుంటున్నారు.

# గురుకుల పాఠశాలలో విద్యార్థిని ఆత్మహత్య



పరకాల జూన్ 30 (వుదయం ప్రతినిధి): పరకాల మల్లక్క పేట సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పదవ తరగతి విద్యార్థిని ఏకు శ్రీవాణి ఆత్మహత్యకు పాల్పడింది. ఉదయం టిఫిన్ సమయంలో శ్రీవాణి వాష్ రూమ్ కు వెళ్ళి చున్నీతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్టు సమాచారం. ప్రస్తుతం విద్యార్థిని మృతదేహాన్ని పరకాల సివిల్ హాస్పిటల్ లోని మార్చురికి తరలించడం జరిగింది. ఘటనకు సంబంధించి సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలలో పరకాల తాసిల్దార్ తోట విజయలక్ష్మి, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కోఆర్డినేటర్ అధికారుల సమక్షంలో స్థానిక సీఐ క్రాంతి కుమార్ విచారణ నిర్వహిస్తున్న నేపథ్యంలో పూర్తి వివరాలు పోలీసులు వెల్లడించాల్సివుంది.

# ఘనంగా పదవి విరమణ మహోత్సవం

**–సైమన్ ను మిగతా కార్మికులు ఆదర్శంగా తీసుకోవాలి:వైస్ ప్రెసిడెంట్ రజాక్**



భద్రాద్రి కొత్తగూడెం జూన్ 30 (వుదయం ప్రతినిధి).కొత్తగూడెం ఏరియా సింగరేణి పీవీకే 5 బొగ్గు గనిలో కన్వేయర్ ఆపరేటర్ గా గత 40 సంవత్సరాలుగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందుతున్న ఐ ఎన్ టి యు సి బ్రాంచ్ సెక్రటరీ బండారి సైమన్ ను కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్ ఆధ్వర్యంలో ఐ ఎన్ టి సి నాయకులు కార్యకర్తలు శాలువలు ,పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గని మేనేజర్ శ్యాంప్రసాద్ , ఐ ఎన్ టి యు సి సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా సైమన్ గురించి ఐ ఎన్ టి యు సి నాయకులు మాట్లాడుతూ సైమన్ తన 40 ఏళ్ల సర్వీస్ లో ఎంతో క్రమశిక్షణ నిబద్ధతతో ఎలాంటి రీమార్క్ లేకుండా విదులు నిర్వహించారని వారిని మిగతా కార్మికులు ఆదర్శంగా తీసుకోవాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి రీజినల్ జనరల్ సెక్రెటరీ ఆల్బర్ట్, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ బూటుక రాజేశ్వరరావు ,చిలక రాజయ్య, సకినాల సమ్మయ్య, రామ్మోహనరావు ,శ్రీనివాస్, రామారావు ,మంగళ్ అశోక్, నవీన్ ,కుమ్మ సాంబయ్య, వల్లాల సాంబమూర్తి ,సీతారాం, వీరన్న, శంకర్, బిక్షపతి, వెంకటస్వామి ,శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# మూడు నెలల పాటు జంగిల్ సఫారీ నిలిపివేత



జన్నారం, జూన్ 30(వుదయం విలేకరి) జన్నారం మండలంలోని వివిధ అటవీ క్షేత్రాలలో జంగల్ సఫారీని నిలిపివేశామని జన్నారం ఇంచార్జి ఎస్ఆర్ఎ సుష్మారావు తెలిపారు. సోమవారం రోజున ఆమె మాట్లాడుతూ ఎన్టిసిఏ ఆదేశాల మేరకు జూలై 1 నుండి సెప్టెంబర్ 30 వరకు మూడు నెలలపాటు అభయారణ్యంలో జంగల్ సఫారీ నిలిపివేయడం జరిగిందన్నారు. అక్టోబర్ 1 నుండి జంగల్ సఫారీ పునః ప్రారంభమవుతుందని ఆమె స్పష్టం చేశారు. ఈ విషయాన్ని పర్యాటకులు,ప్రకృతి ప్రేమికులు, ప్రజలు గమనించి అటవీ అధికారులకు సహకరించాలని కోరారు

**ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే వారి తరపున భారతీయ జనతా పార్టీ పోరాడుతుంది.......**

**భారతీయ జనతా పార్టీ నాయకుడు రవికుమార్ యాదవ్**



శేర్లింగంపల్లి జూన్ 30(వుదయం ప్రతినిధి): ప్రజా అవసరాల ku విఘాతం కలిగిస్తూ ప్రైవేటు వ్యక్తుల కనుసన్నలలో ఇబ్బందులకు గురి చేస్తే భారతీయ జనతా పార్టీ ఉద్యమ బాట పడుతుందని శేర్లింగంపల్లి భారతీయ జనతా పార్టీ నాయకులు రవికుమార్ యాదవ్ అన్నారు. సోమవారం మాదాపూర్ డివిజన్లోని నవభారత్ నగర్ కాలనీ మరియు కాకతీయ హిల్స్ ను కలుపుతూ ఎన్నో సంవత్సరాలుగా ప్రజలు వాడుకుంటున్న రోడ్డును కొందరు ప్రైవేటు వ్యక్తులు తమ ప్రాపర్టీ అని ఫెన్సింగ్ వేయటం దుర్మార్గమైన చర్య అని బిజెపి నాయకులు రవికుమార్ యాదవ్ అన్నారు. గత 30 ,40 సంవత్సరాల నుంచి ప్రజలందరూ ఉపయోగిస్తున్న నవభారత్ నగర్ మరియు కాకతీయ హిల్స్ రోడ్డును పునరుద్ధరించాలని, సదరు వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. గతంలో మేము పాదయాత్ర చేసేటప్పుడు కూడా అదే రోడ్డుపైన మేము వివిధ కార్యక్రమాలు చేయడం జరిగిందని, ఇప్పుడు అది ప్రైవేటు రోడ్డు అనటం దుర్మార్గమైన ఆలోచనని ఆయన అన్నారు. ఇప్పటికైనా అధికారులు మేల్కొని స్థానిక ప్రజలకు న్యాయం చేయాలని లేని పక్షంలో కాలనీవాసులతో కలిసి పెద్ద ఎత్తున నిరసనలు తెలియజేస్తామని వారు హెచ్చరించారు. ఇదే సందర్భంలో జోనల్ కమిషన్ కలిసి వినతి పత్రం కూడా సమర్పించడం జరిగిందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాదాపూర్ డివిజన్ నాయకులు రాధాకృష్ణ యాదవ్, డివిజన్ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి శ్రీశైలం కురుమ, పార్టీ నాయకులు మహేందర్ యాదవ్, విజయ రెడ్డి, సుమన్ నాయక్, సత్యనారాయణ ,లక్ష్మణ్, వినోద్, గణేష్ రెడ్డి, శ్రీనివాస్, సతీష్, సాయి, స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# సదానందం సేవలు స్ఫూర్తి దాయకం

**–జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**



జయశంకర్ భూపాలపల్లి జూన్ 30(వుదయం ప్రతినిధి) పోలీసు శాఖలో 42 ఏళ్లు సేవలు అందించి, సోమవారం పదవి విరమణ పొందిన ఆర్ ఎస్ ఐ కే. సదానందం సేవలు స్ఫూర్తిదాయకమని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో పదవి విరమణ పొందిన సదానందంను ఎస్పీ శాలువా, పులమాలలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ఎన్నో రకాల త్యాగాలతో పాటు కుటుంబాలకు దూరంగా ఉంటూ, ప్రజలకు సేవలందించడం ఎంతో గర్వకారణమన్నారు. ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పదని అన్నారు. విజయవంతంగా సర్వీస్ పూర్తి చేసిన అధికారుల సేవలను ఈ సందర్భంగా గుర్తు చేస్తూ వారి అనుభవం, సేవలు భవిష్యత్ తరాలకు ఎంతో స్ఫూర్తివంతంగా నిలుస్తాయని చెప్పారు. పదవీవిరమణ అనంతరం ఎలాంటి సమస్యలు ఎదురయినా తనను సంప్రదించవచ్చని అన్నారు. పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షినారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి అదనపు ఎస్పీ. ఏ. నరేష్ కుమార్, రిజర్వు ఇన్స్పెక్టర్ లు నగేష్, రత్నం, శ్రీకాంత్, పోలీసు అధికారుల నేత యాది రెడ్డి, పదవి విరమణ పొందిన సదానందం కుటుంబ సభ్యులు. పాల్గొన్నారు.

# దళితవాడల సమస్యలు పరిష్కరించండి

**–కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గుంపల్లి అశోక్**



నాగర్ కర్నూల్ జూన్ 30(వుదయం ప్రతినిధి) మున్సిపాలిటీ పరిధిలోని దళిత వాడల సమస్యలు పరిష్కరించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం( కెవిపిఎస్) జిల్లా ఉపాధ్యక్షులు గుంపల్లి అశోక్ డిమాండ్ చేశారు సోమవారం కెవిపిఎస్ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ కమిషనర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన నాగిరెడ్డి గారికి పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేస్తూ అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికి వీలిన గ్రామాలలోని దళితవాడలలో కనీసం రోడ్లు డ్రైనేజీ సక్రమంగా లేవని వీధి దీపాలు కూడా పోతే త్వరలో కొత్త వీధి దీపాలు ఏర్పాటు చేసే పరిస్థితి లేదని అన్నారు మున్సిపాలిటీ శానిటేషన్ సిబ్బంది వారానికి ఒక రోజు నామమాత్రంగా శుభ్రం చేస్తున్నారని దీంతో ఈగలు దోమలు ఎక్కువ అయ్యి అనేక రోగాల బారిన దళితులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు సీజన్ వ్యాధులు ప్రారంభమవుతున్నాయని దళిత కాలనీలలో వెంటనే పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు సత్యనారాయణ, కొన్నాగుల శివరాం, గుంపల్లి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణిలో వచ్చిన వినతుల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలి

**–జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



జయశంకర్ భూపాలపల్లి జూన్ 30(వుదయం ప్రతినిధి) ప్రజావాణిలో వచ్చిన వినతుల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఐడిఓసి కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల వినతులను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్వీకరించారు. అనంతరం ఆయా సమస్యలపై సంబంధిత అధికారులతో చర్చించి, పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 57 దరఖాస్తులు అందాయనీ, వాటి పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధతో పని చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజలు వ్యక్తపరిచిన సమస్యలను సున్నితంగా తీసుకుని, పెండింగ్‌లో ఉంచకుండా వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే హైదరాబాద్ ప్రజాభవన్ నుండి వచ్చిన దరఖాస్తుల విషయంలో కూడా తగిన చర్యలు తీసుకొని తక్షణ నివేదికలు పంపించాలని ఆయన స్పష్టం చేశారు. ప్రజావాణిలో వచ్చిన సమస్యలపై దరఖాస్తు దారులకు సమన్య పరిష్కారానికి తీసుకున్న చర్యలను తెలియచేయాలని ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశం ప్రజల సమస్యలు పరిష్కరించడమేనని కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డిఓ రవి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు గృహవసతి కల్పించడంలో దేశానికే తెలంగాణ తలమానికం

**–ఇప్పటివరకు 3 లక్షల ఇండ్ల మంజూరు**

**–రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



పాలేరు. జూన్ 30 (వుదయం ప్రతినిధి): హైదరాబాద్ నిరుపేదలకు గృహ వసతి కల్పించడంలో భారత దేశంలోనే తెలంగాణ రాష్ట్రం తలమానికంగా నిలిచేలా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని చేపడుతున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. దేశంలో ఏ ప్రభుత్వంకూడా 5లక్షల రూపాయిలతో ఇండ్లను నిర్మించడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసే ఇండ్లతో సంబంధం లేకుండా రాష్ట్రంలో అర్హులైన ప్రతిఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్నామని వెల్లడించారు. పేదవాడికి మరింత చేయూత ఇవ్వాలన్న ఆశయంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఒక్కో ఇంటికి 40 మెట్రిక్ టన్నుల ఇసుకను ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లపై సోమవారం నాడు మంత్రిగారు అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ పేదవారికోసం ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడం ద్వారా రాష్ట్రంలో గుడిసెలు అనేవి లేకుండా చేయాలన్నదే ఈ ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమన్నారు. స్వరాష్ట్రంలో సొంత ఇంటి కోసం నిరుపేదలు కన్న కలలు గత ప్రభుత్వ నిర్వాకం వల్ల కలగానే మిగిలిపోయాయన్నారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం పేదలు కన్న కలలను సాకారం చేస్తోందన్నారు. ఈ ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గానికి 3,500 ఇండ్ల చొప్పున 22,500 కోట్ల రూపాయిలతో 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని ఈ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని ఇప్పటి వరకు 3 లక్షల ఇండ్లను మంజూరు చేశామని ఇందులో 1 లక్షా 23 వేల ఇండ్లు వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయని తెలిపారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణ బిల్లుల కోసం లబ్దిదారులు ఎదురు చూడాల్సిన పరిస్తితి లేకుండా ప్రతి సోమవారం నేరుగా లబ్దిదారుల బ్యాంకు ఖాతాల్లోకే నిధులను జమచేస్తున్నట్లు వెల్లడించారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, నిర్మాణంలో కొన్ని జిల్లాల పనితీరు మెరుగుపడాల్సిన అవసరం ఉందని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ కొలిక్కివచ్చిన నేపధ్యంలో పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై దృష్టి సారించాలని ఇందుకు అవసరమైన స్థలాలను గుర్తించాలని వీలైనంత త్వరలో పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన కార్యాచరణను రూపొందించాలని అధికారులకు సూచించారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు వరంగల్, మహబూబ్‌నగర్, నిజామాబాద్, కరీంనగర్, నల్గొండ, తదితర పట్టణాలలో కూడా ఇదే విధానాన్ని అమలుచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.




# బిజినెస్




## తగ్గుతున్న బంగారం ధరలు..

కొన్ని రోజుల క్రితంతో పోలిస్తే బంగారం ధరలు కాస్త ఊరటనిస్తున్నాయి.. ఇటీవల లక్ష మార్క్ దాటి పరుగులు పెట్టిన పసిడి ధర వెనక్కి తగ్గుతూ వస్తోంది.. ఇరాన్– ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు సద్దుమణగడం.. డిమాండ్ తగ్గడంతో అంతర్జాతీయంగా బంగారం, వెండి ధరలు క్రమంగా దిగివస్తున్నాయి. పసిడి ప్రియులకు గుడ్ న్యూస్.. కొన్ని రోజుల క్రితంతో పోలిస్తే బంగారం ధరలు కాస్త ఊరటనిస్తున్నాయి.. ఇటీవల లక్ష మార్క్ దాటి పరుగులు పెట్టిన పసిడి ధర వెనక్కి తగ్గుతూ వస్తోంది.. ఇరాన్–ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు సద్దుమణగడం.. డిమాండ్ తగ్గడంతో అంతర్జాతీయంగా బంగారం, వెండి ధరలు క్రమంగా దిగివస్తున్నాయి. కొన్ని రోజులక్రితం లక్షా రెండు వేలకు పైగా పెరిగిన తులం బంగారం ధర.. ఇప్పుడు 97 వేలకు తగ్గింది.. అంటే దాదాపు రూ.5వేల వరకు ధర తగ్గింది. అయితే.. భవిష్యత్తులో ధరలు మరింత తగ్గే అవకాశం ఉందంటున్నారు బులియన్ మార్కెట్ నిపుణులు.. అయితే.. తాజాగా.. బంగారం, వెండి ధరలు స్వల్పంగా తగ్గాయి.. జూన్ 30 2025 సోమవారం ఉదయం పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. దేశీయంగా 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర 97,260 ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.89,150 గా ఉంది. 10 గ్రాముల బంగారం పై రూ.160 మేర ధర తగ్గింది. వెండి కిలో ధర రూ. 100 తగ్గి.. రూ.1,07,700లుగా ఉంది. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం ధర రూ.97,260 ఉంటే.. 22 క్యారెట్ల గోల్డ్ ధర రూ.89,150 లుగా ఉంది. కిలో వెండి ధర రూ.1,17,700లుగా ఉంది. విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.97,260, 22 క్యారెట్ల ధర రూ.89,150లుగా ఉంది. వెండి కిలో ధర రూ.1,17,700 లుగా ఉంది. ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.97,410, 22 క్యారెట్ల ధర రూ.89,300 లుగా ఉంది. కిలో వెండి ధర రూ.1,07,700 లుగా ఉంది. ముంబైలో 24 క్యారెట్ల ధర రూ.97,260, 22 క్యారెట్ల ధర రూ.89,150 ఉంది. వెండి ధర కిలో రూ.1,07,700 గా ఉంది. చెన్నైలో 24 క్యారెట్ల ధర రూ.97,260 లు ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.89,150 గా ఉంది. వెండి ధర కిలో రూ.1,17,700 లుగా ఉంది. బెంగళూరులో 24 క్యారెట్ల ధర రూ.97,260, 22 క్యారెట్ల ధర రూ.89,150 గా ఉంది. వెండి ధర కిలో రూ.1,07,700 లుగా ఉంది.






## రంగంలోకి దిగిన ఐటీ శాఖ.. వీరికి నోటీసులు పంపుతోంది

ఈసారి ఆదాయపు పన్ను రిటర్న్‌లను దాఖలు చేసే ప్రక్రియలో కొత్త ఫారమ్‌లు, పన్ను పట్టికలో సవరణలు, నియమాలలో ముఖ్యమైన మార్పులు వంటి అనేక ప్రధాన మార్పులు జరిగాయి. 2025–26 అసెస్‌మెంట్ సంవత్సరంలో ఆదాయపు పన్ను రిటర్న్‌ను ఆదాయపు పన్ను శాఖ కఠినంగా దర్యాప్తు చేయబోతోంది. ఆదాయపు పన్ను శాఖ దీనికి సంబంధించి నోటీసు కూడా పంపుతుంది. ఇందులో ఐటీఆర్‌లో నమోదు చేయబడిన ఆదాయం, పన్ను, తగ్గింపు, పెట్టుబడి, పన్ను మినహాయింపులను పరిశీలిస్తారు. ఈసారి ఆదాయపు పన్ను రిటర్న్‌లను దాఖలు చేసే ప్రక్రియలో కొత్త ఫారమ్‌లు, పన్ను పట్టికలో సవరణలు, నియమాలలో ముఖ్యమైన మార్పులు వంటి అనేక ప్రధాన మార్పులు జరిగాయి. ఇప్పుడు ఆదాయపు పన్ను శాఖ అనేక కేసులలో పూర్తి దర్యాప్తు నిర్వహించబోతోంది. కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు 14 జూన్ 2025న జారీ చేసిన కొత్త మార్గదర్శకాలలో దీనిని స్పష్టం చేసింది. ఆదాయపు పన్ను శాఖ మీ ఐటీఆర్‌ను నిశితంగా పరిశీలిస్తుంది. ఈ సమయంలో మీ ఆదాయం, తగ్గింపులు, పెట్టుబడులు, పన్ను మినహాయింపుల గురించిన ప్రతి సమాచారం సరిపోలి ఉండాల్సి ఉంటుంది. పేర్కొన్న షరతులు ఏవైనా వర్తిస్తే 30 జూన్ 2025 నాటికి దర్యాప్తు నోటీసు పంపిస్తుంది ఆదాయపు పన్ను శాఖ. దర్యాప్తు నుండి కేసును మినహాయించడానికి ప్రిన్సిపల్ CIT ఆమోదం తప్పనిసరి. NACFACE ప్రక్రియ విదేశీ పన్ను కేసులు, కేంద్ర వర్గాలకు వర్తించదు. ఆదాయపు పన్ను శాఖ క్రిప్టో లావాదేవీలపై సరైన పన్ను చెల్లించని లేదా ఐటీఆర్ షెడ్యూల్ వీడీఏలో క్రిప్టో ట్రాన్సాక్షన్లను నివేదించని పన్ను చెల్లింపుదారులకు పెద్ద ఎత్తున నోటీసులు పంపిస్తోంది ఐటీ శాఖ. 2023–24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆదాయపు పన్ను రిటర్నుల్లో క్రిప్టో కరెన్సీ ట్రాన్సాక్షన్లను వెల్లడించాలని వివరాలను ఈ–మెయిల్ ద్వారా కోరుతోంది. పన్ను చెల్లింపుదారులు తమ రిటర్నులను సరిదిద్దుకునేందుకు, తగిన పన్నులు చెల్లించేందుకు మరో అవకాశం ఇస్తోంది. చాలా మంది పన్ను చెల్లింపుదారులు క్రిప్టో ఆదాయాన్ని తక్కువగా చూపడం లేదా అసలు చూపకపోవడం వంటివి చేసినట్లు గుర్తించిన క్రమంలో ఈ నోటీసులు జారీ చేస్తున్నట్లు తెలుస్తోంది. క్రిప్టో ఎక్స్ఛేంజ్‌ల నుంచి సేకరించిన డేటా ఆధారంగా ఆదాయపు పన్ను శాఖ ఈ చర్యలు తీసుకుంటోంది. ఐటీఆర్‌లో వెల్లడించని విషయాలను గుర్తించి వారికి నోటీసులు పంపుతోంది. దీనికి సరైన సమాధానం లేకుంటే పెనాల్టీ, కేసులలో ఇరుక్కునే అవకాశాలు ఉన్నాయంటున్నారు ఆర్థిక నిపుణులు.

## అదానీ గ్రీన్ ఎనర్జీ మరో రికార్డు.. భారతదేశ చరిత్రలోనే తొలిసారిగా..

అదానీ గ్రూప్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న భారతీయ బ్రాండ్‌గా అవతరించిందని, దాని బ్రాండ్ విలువ 82 శాతం పెరిగిందని ఒక కొత్త నివేదిక తెలిపింది. దూకుడుగా సమగ్ర మౌలిక సదుపాయాల దృష్టి, గ్రీన్ ఎనర్జీ ఆశయాలలో పెరుగుదల, కీలకమైన వాటాదారులలో బ్రాండ్ ఈక్విటీ పెరుగుదల కారణంగా గ్రూప్ వృద్ధి చెందిందని లండన్‌కు చెందిన బ్రాండ్ ఫైనాన్స్ 'మోస్ట్ వాల్యూయబుల్ ఇండియన్ బ్రాండ్స్ 2025' నివేదిక పేర్కొంది. భారతదేశంలో అతిపెద్ద పునరుత్పాదక ఇంధన సంస్థ అయిన అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్.. 15,539.9 మెగావాట్లతో అద్భుతమైన కార్యాచరణ సామర్థ్యాన్ని అధిగమించింది.. ఇది ఇప్పటివరకు దేశంలోని పునరుత్పాదక ఇంధన రంగంలో అత్యంత వేగవంతమైన.. అతిపెద్ద సామర్థ్య జోడింపుగా నిలిచింది. ఈ పోర్ట్‌ఫోలియోలో దాదాపు 11,005.5 MW సౌరశక్తి, 1,977.8 MW పవనశక్తి, 2,556.6 MW పవన–సౌర హైబ్రిడ్ సామర్థ్యం ఉన్నాయి. ముఖ్యంగా, AGEL భారతదేశంలో ఈ స్థాయికి చేరుకున్న



మొదటి.. ఏకైక పునరుత్పాదక ఇంధన సంస్థ.. ఎక్కువ సామర్థ్యం గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టుల ద్వారా అభివృద్ధి చేయబడింది. ఈ కార్యాచరణ సామర్థ్యం దాదాపు 7.9 మిలియన్ల గృహాలకు విద్యుత్తును అందించగలదు.. మొత్తం ఈశాన్య ప్రాంతంతో సహా పదమూడు భారతీయ రాష్ట్రాలకు స్వచ్ఛమైన శక్తిని అందించగలదు. భారతదేశం అంతటా స్వచ్ఛమైన, సరసమైన శక్తిని సాటిలేని వేగం, కొలతలతో అందించే లక్ష్యంతో AGEL పనిచేస్తోంది.. ఈ సంవత్సరం అదానీ గ్రూప్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న భారతీయ బ్రాండ్‌గా అవతరించిందని, దాని బ్రాండ్ విలువ 82 శాతం పెరిగిందని ఒక కొత్త నివేదిక తెలిపింది.

దూకుడుగా సమగ్ర మౌలిక సదుపాయాల దృష్టి, గ్రీన్ ఎనర్జీ ఆశయాలలో పెరుగుదల, కీలకమైన వాటాదారులలో బ్రాండ్ ఈక్విటీ పెరుగుదల కారణంగా గ్రూప్ వృద్ధి చెందిందని లండన్‌కు చెందిన బ్రాండ్ ఫైనాన్స్ 'మోస్ట్ వాల్యూయబుల్ ఇండియన్ బ్రాండ్స్ 2025' నివేదిక పేర్కొంది. ఈ మేరకు అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ X లో కీలక పోస్ట్ చేశారు. అదానీ గ్రీన్ 15,000 మెగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని అధిగమించిందని, ఇది భారతదేశ చరిత్రలో అతిపెద్ద.. వేగవంతమైన గ్రీన్ ఎనర్జీ నిర్మాణాన్ని సూచిస్తుందని పంచుకోవడానికి సంతోషంగా ఉందన్నారు. ఇది తమ నిబద్ధతను, భారతదేశ గ్రీన్ పునరుజ్జీవనాన్ని నడిపించాలనే తమ సంకల్పాన్ని ప్రతిబింబిస్తుందన్నారు. అదానీ బ్రాండ్ విలువ 2024లో $3.55 బిలియన్ల నుండి $6.46 బిలియన్లకు పెరిగింది. దీని వలన $ 2.91 బిలియన్ల గణనీయమైన లాభం లభించింది.. ఇది గ్రూప్ వ్యూహాత్మక స్పష్టత, స్థితిస్థాపకత, స్థిరమైన వృద్ధికి నిబద్ధతకు నిదర్శనం. ఈ సంవత్సరం విలువ పెరుగుదల 2023లో నివేదించబడిన మొత్తం బ్రాండ్ వాల్యుయేషన్ కంటే ఎక్కువగా ఉంది.. దీని వలన అదానీ గ్రూప్ గత సంవత్సరం 16వ స్థానంలో నుండి 13వ స్థానానికి ఎగబాకిందని నివేదిక పేర్కొంది. కంపెనీ రికార్డు స్థాయిలో ఆదాయం, అపూర్వమైన వృద్ధి, చారిత్రాత్మక లాభదాయకతను చూసింది.


## జీడీపీకి వ్యవసాయం దన్ను

దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముఖగా ఉన్న వ్యవసాయ రంగం స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ)కి ప్రధాన మద్దతును అందించింది. ఆర్థిక సంవత్సరం 2023–24లో ఈ రంగం 7 శాతం వృద్ధితో రూ.29.49 లక్షల కోట్ల విలువైన ఉత్పత్తిని నమోదు చేసిందని ప్రభుత్వ గణంకాలు తెలిపాయి. ఇంతక్రితం ఆర్థిక సంవత్సరం 2022–23లో రూ.27.56 లక్షల కోట్ల విలువను నమోదు చేసింది. కేంద్ర గణాంకాల మంత్రిత్వ శాఖ విడుదల చేసిన తాజా రిపోర్ట్ ప్రకారం.. వ్యవ సాయం,



పశుసంవర్ధకం, ఫిషరీస్, అటవీ రంగాల సమిష్టి ఫలితంగా ఈ వృద్ధి సాధ్యమయ్యింది. విభాగాల వారీగా పరిశీలిస్తే వ్యవసాయ రంగం ఒక్కటే రూ.22.73 లక్షల కోట్ల విలువైన ఉత్పత్తిని అందించింది. ఇది మొత్తం ఉత్పత్తిలో ప్రధాన భాగం. పశుసంవర్ధక రంగం రూ.4.12 లక్షల కోట్లు, ఫిషరీస్ రంగం రూ.1.62 లక్షల కోట్లు, అటవీ రంగం రూ.1.02 లక్షల కోట్ల విలువైన ఉత్పత్తిని సమకూర్చాయి. ఈ రంగాలన్నీ కలిసి దేశ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయ రంగం కీలక పాత్రను మరోసారి నొక్కి చెప్పాయి. మొత్తం జిడిపిలో వ్యవసాయ రంగం వాటా 18 శాతంగా ఉంది. వ్యవసాయాన్ని చిన్న చూపు చూసే కేంద్ర ప్రభుత్వానికి ఈ గణంకాలు కనువిప్పు కావాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈ స్థాయిలో వృద్ధి ఉన్నప్పటికీ వ్యవసాయ రంగం ఇంకా అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని నివేదిక సూచించింది. వాతావరణ మార్పులు, అనియత వర్షపాతం, నీటి కొరత, మార్కెట్ ధరలలో హెచ్చు తగ్గులు రైతుల ఆదాయంపై ప్రతికూల ప్రభావం చూపుతు న్నాయి. ఎరువులు, విత్తనాలు, కీటక నాశినులు తదితర ఇన్‌పుట్ ఖర్చులు పెరగడం కూడా రైతులకు ఆర్థిక ఒత్తిడిని కలిగిస్తోంది. ఈ సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం మరిన్ని చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని విశ్లేషకులు సూచిస్తున్నారు. రైతులకు మెరుగైన నీటిపారుదల సౌకర్యాలు, రుణ సౌలభ్యం కల్పించడం ద్వారా వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయవచ్చని భావిస్తున్నారు.

## నష్టాలతో ప్రారంభం.. ఈరోజు టాప్ ఫైవ్ స్టాక్స్ ఇవే..




మొదట ఫ్లాట్‌గా మొదలైన సూచీలు ఆ తర్వాత నష్టాల బాటపట్టాయి. ఆసియా–పసిఫిక్ ప్రధాన మార్కెట్లు అన్నీ సానుకూలంగానే కదలాడుతున్నాయి. దేశీయ సూచీల నష్టాలకు లాభాల స్వీకరణ మాత్రమే కారణంగా కనిపిస్తోంది. దీంతో ప్రస్తుతం సెన్సెక్స్, నిఫ్టీ నష్టాల్లో కొనసాగుతున్నాయి. వరుసగా మూడ్రోజులు లాభాలు ఆర్జించిన దేశీయ స్టాక్ మార్కెట్లు ఈ వారాన్ని నష్టాలతో ప్రారంభించాయి. దేశీయ సూచీలు తొమ్మిది నెలల గరిష్టానికి చేరడంతో మదుపర్లు లాభాల స్వీకరణకు దిగారు. మొదట ఫ్లాట్‌గా మొదలైన సూచీలు ఆ తర్వాత నష్టాల బాట పట్టాయి. ఆసియా–పసిఫిక్ ప్రధాన మార్కెట్లు అన్నీ సానుకూలంగానే కదలాడుతున్నాయి. దేశీయ సూచీల నష్టాలకు లాభాల స్వీకరణ మాత్రమే కారణంగా కనిపిస్తోంది.

దీంతో ప్రస్తుతం సెన్సెక్స్, నిఫ్టీ నష్టాల్లో కొనసాగుతున్నాయి. గత శుక్రవారం ముగింపు (84, 058)తో పోల్చుకుంటే సోమవారం ఉదయం ఫ్లాట్‌గా మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత వెంటనే నష్టాల్లోకి కూరుకుపోయింది. టెక్, టెలికామ్ రంగాలు ప్రధానంగా నష్టాల్లో కొనసాగుతున్నాయి. ప్రస్తుతం ఉదయం 10 గంటల సమయంలో సెన్సెక్స్ 221 పాయింట్ల నష్టంతో 83, 837 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే సాగుతోంది. ప్రస్తుతానికి 58 పాయింట్ల లాభంతో 25, 578 వద్ద కొనసాగుతోంది. సెన్సెక్స్‌లో బ్యాంక్ ఆఫ్ బరోడా, హిందుస్థాన్ కాపర్, కెనరా బ్యాంక్, అరబిందో ఫార్మా, ఫెడరల్ బ్యాంక్ షేర్లు లాభాల్లో ఉన్నాయి. మహానగర్ గ్యాస్, హీరో మోటోకార్ప్, రెడ్డీస్ ల్యాబ్స్, పేజ్ ఇండస్ట్రీస్, ఎస్బీఐ కార్డ్స్ షేర్లు నష్టాల బాటలో కొనసాగుతున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 104 పాయింట్ల లాభంతో ఉంది. బ్యాంక్ నిఫ్టీ 20 పాయింట్ల నష్టంతో కొనసాగుతోంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 85.47గా ఉంది.

# జాతీయం – అంతర్జాతీయం

## త్వరలో కర్ణాటక సిఎంగా డికె శివకుమార్



ప్రస్తుతం కర్ణాటక డిప్యూటీ ముఖ్యమంత్రిగా ఉన్న డికె శివకుమార్ 2,3 నెలల్లో సిద్దరామయ్య స్థానే ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడతారని కాంగ్రెస్ ఎమ్మెల్యే హెచ్ ఏ ఇక్బాల్ హుస్సేన్ పేర్కొన్నారు. కొద్ది నెలలుగా కర్ణాటక లో ముఖ్యమంత్రిని అధిష్ఠానం మార్చే అవకాశం ఉందని ప్రచారం సాగుతోంది. సెప్టెంబర్ తర్వాత కర్ణాటక రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు చోటు చేసుకుంటాయని ఈ మధ్యనే సహకార శాఖమంత్రి కెఎన్. రాజన్న సంచలన ప్రకటన చేశారు. ఈ నేపథ్యంలోనే డికె శివకుమార్ కు సన్నిహితుడైన ఇక్బాల్ హుస్సేన్ చేసిన తాజా ప్రకటన చర్చనీయాంశం అయింది.

కర్ణాటకలో కాంగ్రెస్ తిరిగి అధికారంలోకి వచ్చేందుకు డికె శివకుమార్ తీవ్రంగా కృషి చేశారన్న విషయం అందరికీ తెలుసునని, అధిష్టానం కూడా డికె శివకుమార్ పట్ల సానుకూల ధోరణితోనే ఉందని హుస్సేన్ తెలిపారు. ఊహాగానాల మీద తనకు నమ్మకం లేదని, ప్రస్తుతం రాష్ట్రంలో పరిస్థితి పూర్తిగా హైకమాండ్ కు తెలుసునని, తగిన సమయంలో కాంగ్రెస్ అధిష్టానం తగిన నిర్ణయం తీసుకుంటుందన్న పూర్తినమ్మకం తనకు ఉందని ఇక్బాల్ హుస్సేన్ వివరించారు. 2024 మేలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచిన తర్వాత సీఎం పదవికి సిద్దరామయ్య, శివకుమార్ మధ్య గట్టి పోటీ నెలకొంది. అధిష్టానం నచ్చచెప్పడంతో డికే శివకుమార్ డిప్యూటీ సీఎం పదవి చేపట్టారు. అప్పట్లోనే రొటేషన్ సిఎం ఫార్ములా అంటూ వార్తలు వచ్చాయి. అంటే రెండున్నర ఏళ్లపాటు సిద్దరామయ్య, మరో రెండున్నర సంవత్సరాల పాటు డికే శివకుమార్ ముఖ్యమంత్రిపదవిలో కొనసాగుతారనే ప్రచారం సాగింది. అయితే,దీనిని అధికారికంగా పార్టీ నాయకత్వం ధ్రువీకరించలేదు. ముఖ్యమంత్రి మార్పు వార్తలను కేవలం ఊహాగానాలుగా సిఎం సిద్దరామయ్య కుమారుడు ఎమ్మెల్సీ యతీంద్ర సిద్దరామయ్య తోసి పుచ్చారు. 2023లో కాంగ్రెస్ హైకమాండ్ సిద్దరామయ్యను సీఎంగా ఎంపిక చేసిన విషయాన్ని గుర్తు చేశారు. కాగా ప్రస్తుతం కర్ణాటక ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా, డిప్యూటీ ముఖ్యమంత్రిగా ఉన్న డికె శివకుమార్ ఎన్నడూ తాను ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నట్లు సుస్పష్టంగా చెబుతూ వచ్చారు. 2023 లో సిద్దరామయ్యను సిఎంగా నిర్ణయించిన కాంగ్రెస్ అధిష్టానమే త్వరలో డికె విషయంలోనూ కచ్చితంగా నిర్ణయం తీసుకుంటుందని, ఇక్బాల్ హుస్సేన్ ఇతరులు అంటున్నారు.

## ఏకపక్ష పోకడలు సహించం

## అమెరికా వాణిజ్య ఒప్పందాలపై చైనా హెచ్చరిక

ప్రతీకార సుంకాల పేరుతో అమెరికా అనుసరిస్తున్న ఏకపక్ష వాణిజ్య వ్యూహాలను తాము సహించే ప్రసక్తే లేదని చైనా ప్రకటించింది. అంతర్జాతీయ వాణిజ్యంలో ఒంటెద్దు పోకడలు సరికాదని హితవు పలికింది. ఈ క్రమంలో ఇతర దేశాలతో అమెరికా కుదుర్చుకుంటున్న వాణిజ్య ఒప్పందాల కారణంగా తమ ప్రయోజనాలు దెబ్బతింటే తాము సైతం ప్రతీకార చర్యలు తీసుకోక తప్పదని గట్టి హెచ్చరిక జారీ చేసింది. 'ఒకవేళ అలాంటి పరిస్థితే ఎదురైతే దానిని చైనా అంగీకరించదు. తన చట్టబద్ధమైన హక్కులు, ప్రయోజనాల పరిరక్షణ కోసం ప్రతీకార చర్యలు చేపడుతుంది' అని చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ శనివారం ఓ ప్రకటనలో స్పష్టం చేసింది. వాణిజ్య భాగస్వాములపై ప్రతీకార సుంకాల అమలును అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ 90 రోజుల పాటు నిలిపివేసిన విషయం తెలిసిందే. ఆ గడువు జులై 9వ తేదీతో ముగుస్తుంది. దానికి ముందే



పలు దేశాలతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకోవాలని అమెరికా కోరుకుంటోంది. ఈ నేపథ్యంలో చైనా జారీచేసిన హెచ్చరిక ప్రాధాన్యతను సంతరించుకుంది. 'ఏ దేశమైనా విలువలకు కట్టుబడి దృఢమైన వైఖరిని ప్రదర్శించినప్పుడే తన చట్టబద్ధమైన హక్కులను పరిరక్షించుకుంటుందన్నది ఇప్పటికే నిరూపితమైన వాస్తవం' అని వాణిజ్య మంత్రిత్వ శాఖ ప్రతినిధి చెప్పారు. ప్రతీకార సుంకాల విధింపుపై ట్రంప్ ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యూహాన్ని ఆయన ప్రస్తావిస్తూ ఇలాంటి ఏకపక్ష చర్యలు బహుపాక్షికవాణిజ్య వ్యవస్థను దెబ్బతీస్తాయని, సాధారణ అంతర్జాతీయ వాణిజ్య క్రమాన్ని అస్తవ్యస్థం చేస్తాయని తెలిపారు.

అమెరికాతో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకునేందుకు చర్చలు జరుపుతున్న దేశాలలో భారత్ కూడా ఉంది. అమెరికాతో సాధ్యమైనంత త్వరగా వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవాలని భావిస్తున్నామని, ఈ విషయంలో మంచి పురోగతి కన్పిస్తోందని వాణిజ్య కార్యదర్శి సునీల్ బర్త్వాల్ ఈ నెల ప్రారంభంలోనే చెప్పారు.

## ఒప్పందం ఉల్లంఘిస్తే తడాఖా చూపిస్తాం

కాల్పుల విరమణ ఒప్పందం పాటించడంలో ఇజ్రాయిల్ నిబద్ధతపై పలు అనుమానాలు ఉన్నాయని ఇరాన్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ అబ్దుల్ రహీం మౌసావి అన్నారు. ఆ దేశం ఒప్పందాన్ని ఉల్లంఘించి మరోసారి దాడులు చేస్తే, దీటుగా బదులిచ్చేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. సౌదీ అరేబియా రక్షణశాఖ మంత్రి ప్రిన్స్ ఖలీద్ బిన్ సల్మాన్‌తో ఆదివారం జరిగిన భేటీ సందర్భంగా మౌసావి ఈ వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ ఇప్పటి వరకు యుద్ధం ప్రారంభించలేదనీ, కేవలం ఇజ్రాయిల్ దాడులకు పూర్తి స్థాయిలో ప్రతిస్పందించామని అన్నారు. ఈ విషయాన్ని ఇరాన్ అధికారిక మీడియా సంస్థ తస్నిమ్ న్యూస్ ఏజెన్సీ వెల్లడించింది. ఇజ్రాయిల్, ఇరాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన విషయం తెలిసిందే. ప్రస్తుతానికి ఆ ఒప్పందాన్ని ఇరు దేశాలు పాటిస్తున్నా, పరస్పర అనుమానాలు, ఉద్రిక్తతలు కొనసాగుతూనే ఉన్నాయి. గాజాలో హమాస్‌తో ఒప్పందం చేసుకోవాలని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఇజ్రాయిల్‌ను కోరారు. యుద్ధాన్ని ముగించి, సంధి కుదుర్చుకోవా లన్నారు. ఈ మేరకు తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్రూత్‌లో పోస్ట్ పెట్టారు. గాజాతో ఒప్పందం చేసుకొని, బందీలను వెనక్కి తీసుకురావాలని ఇజ్రాయిల్‌కు సూచించారు. గాజాలో కూడా కాల్పుల విరమణ పాటించాలని ట్రంప్ ప్రతిపాదించిన విషయం



తెలిసిందే. దీనిపై ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహుపై ఆయన ఒత్తిడి పెంచారు. గాజాతో వచ్చేవారం సంధి కుదురుతుందని ప్రకటించిన కొన్ని గంటల్లోనే, ఒప్పందం కుదుర్చుకోమంటూ సోషల్ మీడియాలో మళ్లీ పోస్ట్ పెట్టారు. అదే సమయంలో నెతన్యాహుపై కేసులను వదిలేయాలని ఇజ్రాయిల్ ప్రాసిక్యూటర్లను అభ్యర్థించారు. ఇటీవలి కాలంలో ఇజ్రాయిల్‌కు అమెరికా సహాయాన్ని గణనీయంగా పెంచింది. వాషింగ్టన్ నుంచి ప్రపంచంలో మరే దేశానికి అంత స్థాయిలో ఆర్థిక సాయం అందలేదు.

## లా విద్యార్థినిపై అత్యాచార ఘటన.. ఆ రూమ్‌లో మరో విద్యార్థిని!




కోల్‌కతా న్యాయ విద్యార్థినిపై జరిగిన సామూహిక అత్యాచార ఘటన కేసులో కీలక మలుపు చోటుచేసుకుంది. కాలేజీకి వచ్చిన బాధితురాలిని ముగ్గురు వ్యక్తులు బలవంతంగా సెక్యూరి గార్డు గదిలో తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడిన ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ ఘటనపై ప్రత్యేక సిట్ దర్యాప్తు జరుపుతోంది. తాజాగా ఈ ఘటనలో ఓ కీలక విషయం బయటకు వచ్చింది. ఘటన జరిగిన రోజు.. ముందుగా కాలేజీ యూనియన్ రూంలో బాధితురాలిని కూర్చోబెట్టి తర్వాత సెక్యూరీ గదిలోకి తీసుకెళ్లి నిందితులు అఘాయిత్యానికి పాల్పడ్డారు. అయితే, అత్యాచారం జరిగిన రోజు పగలు మొత్తం యూనియన్ రూమ్‌లోనే మరో విద్యార్థిని ఉన్నట్లు తెలుస్తోంది. అత్యాచారం జరగడానికి కొద్ది సమయం ముందు ఆమె అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు సమాచారం. ఈ క్రమంలో విచారణలో భాగంగా ఆమెను కూడా సిట్ బృందం ప్రశ్నించనుంది. కాగా, నిందితులు అత్యంత పైశాచికంగా యువతిపై 4 గంటల పాటు దారుణ రీతిలో అఘాయిత్యానికి పాల్పడినట్లు బాధితురాలు స్థానిక కస్బా పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. ప్రధాన నిందితుడి కాళ్లు పట్టుకున్నా వినలేదని, పైగా ఏం ఫర్వాలేదు పెళ్లి చేసుకుంటానని వెటకారానికి దిగాడని తెలిపింది. తనకు స్నేహితుడితో పెళ్లి నిశ్చయం అయిందని, తనను వదిలిపెట్టాలని ప్రాధేయపడినా తరువాత ప్రధాన నిందితుడు మరింత రెచ్చిపోయాడని, తనకు చివరికి ఓ దశలో శ్వాస తీసుకోవడం కూడా కష్టం అయిందని ఫిర్యాదులో వాపోయింది. ఇన్‌హేలర్ కావాలని కోరితే కాసేపటి తర్వాత నిందితుల్లో ఒకడు తెచ్చి ఇచ్చాడని వివరించింది. సాయంత్రం నాలుగు తరువాత తాను బయటపడ్డానని తెలియచేసింది.

## థాయిలాండ్‌లో ఆందోళనలు ప్రధాని రాజీనామాకు డిమాండ్




ప్రముఖ పర్యాటక దేశం థాయిలాండ్‌లో నిరసనలు హోరెత్తాయి. ఆ దేశ ప్రధాని పెతాంగ్‌టార్న్ షినవత్రా రాజీనామా కోరుతూ లక్షలాది థాయి ప్రజలు శనివారం నాడు రోడ్డెక్కారు. కంబోడియా మాజీ ప్రధాని హున్‌సేన్ జరిపిన ఫోన్ సంభాషణ లీక్ కావడంతో ప్రజలు ఆగ్రహించారు. బ్యాంకాక్‌లోని విక్టరీ మాన్యుమెంట్ వద్ద నిరసనకారులు జాతీయ జెండాలు, బ్యానర్లతో రోడ్లను ఆక్రమించారు. ఈ ర్యాలీలో ప్రజలు భారీగా పాల్గోని, ప్రధాని రాజీనామా చేయాలని నినదించారు. థాయిలాండ్, కంబోడియా మధ్య సరిహద్దు వివాదాలు దీర్ఘకాలంగా కొనసాగుతున్నాయి. 1962లో ఐసీజే తీర్పు ప్రకారం, ప్రే%ు% విహార్ ఆలయం ఉన్న వివాదాస్పద ప్రాంతం కంబోడియాకు చెందుతుందని కోర్టు తీర్పు ఇచ్చింది. 2011లో అక్కడ ఘర్షణలు చెలరేగిన నేపథ్యంలో 2013లో మరోసారి ఆ తీర్పును యుఎన్ కోర్టు ధృవీకరించింది. మే 28న ఇరు దేశాల సరిహద్దులోని వివాదాస్పద ప్రాంతంలో ఘర్షణలు సంభవించి ఒక కంబోడియన్ సైనికుడు మరణించాడు. ఈ ఘటన రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలకు దారి తీసింది. ఈ నెల15న పెతాంగ్‌టార్న్ , హున్‌సెన్‌ల మధ్య ఫోన్ సంభాషణలు లీక్ అయ్యాయి. థారు ఆర్మీ జనరల్‌ను కించపరిచేవిదంగా అందులోని వాఖ్యలున్నాయని, ఇది థాయిలాండ్‌ను, సైన్యాన్ని అవమానించడమేనని నిరసనకారులు ఆరోపించారు. ఈ నిరసనలో థారు రాజవంశ విధేయుల సంస్థ యెల్లో షర్ట్స్ సభ్యులు పాల్గొన్నారు. ఈ ఫోన్ కాల్ లీక్ కావడంతో థాయిలాండ్ ప్రభుత్వ రాజ్యాంగ కోర్టు, జాతీయ అవినీతి నిరోధక సంస్థ దర్యాప్తు చేస్తున్నాయి. ఈ వివాదం రాజకీయ సంక్షోభానికి దారి తీసింది. పెతాంగ్‌టార్న్ సంకీర్ణ ప్రభుత్వంలో పెద్ద భాగస్వామి భుమ్‌జైతాయి పార్టీ తన మద్దతు ఉపసంహరించుకుంది. దీంతో 10 పార్టీల సంకీర్ణ ప్రభుత్వం 255 సీట్లతో స్వల్ప ఆధిక్యంతో ప్రభుత్వాన్ని నడుపుతుంది. ఇది త్వరలోనే కూలిపోతుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నాం

## లెబనాన్‌పై మళ్లీ ఇజ్రాయిల్ వైమానిక దాడులు

లెబనాన్‌తో కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఇజ్రాయిల్ ఉల్లంఘించింది. చాలా కాలం తర్వాత లెబనాన్‌పై ఏకపక్షంగా నివాస భవంతిపై వైమానిక దాడులకు దిగింది. శుక్రవారం రాత్రి జరిగిన దాడిలో ఒక మహిళ మరణించగా, డజనుమందికి పైగా గాయపడ్డారని ఆరోగ్య శాఖ వర్గాలు తెలిపాయి. నబతియా ప్రాంతంలో నివాస భవంతిని లక్ష్యంగా చేసుకుని ఈ వైమానిక దాడి జరిగిందని, నగర శివార్లలో జరిగిన దాడుల్లో మరో ఏడుగురు గాయపడ్డారని లెబనాన్ ప్రభుత్వ వార్తా సంస్థ నేషనల్ న్యూస్ ఏజెన్సీ తెలిపింది. ఆకాశంలో విమానాల రొద వినబడుతుండగా, దాడులు జరిగిన ప్రాంతంలో కొండపై నుండి దట్టంగా పొగ కమ్ముకోవడం కనిపిస్తోంది. ఈ మేరకు మీడియా ఫుటేజీ విడుదల చేసింది. తాజాగా దాడులకు పాల్పడడం ద్వారా ఇప్పటికే ఉభయపక్షాలు నవంబరులో కుదుర్చుకున్న ఒప్పందాన్ని ఉల్లంఘించిందని లెబనాన్ అధ్యక్షుడు జోసెఫ్ ఔన్ విమర్శించారు. దక్షిణ లెబనాన్‌లో ఎలాంటి ప్రభుత్వ ఆయుధాలు లేదా పోరు బాట పట్టే కార్యకర్తలు వుండరాదని కాల్పుల విరమణ ఒప్పందం పేర్కొంటోంది. ఇజ్రాయిల్ సైనికులు దక్షిణ లెబనాన్‌ను వీడాలని స్పష్టం చేస్తోంది. ఎందుకంటే అక్కడ లెబనాన్ బలగాలను మోహరించాల్సి వుంది. ఒప్పందం నేపథ్యంలో ఏడాదికి పైగా ఇజ్రాయిల్, లెబనాన్ మధ్య కాల్పులు నిలిచిపోగా, రెండు మాసాల నుండి యుద్ధం ఆగిపోయింది. తాజాగా దాడులు చేయడం ద్వారా ఇజ్రాయిల్ మరోసారి తన దురహంకార పూరిత వైఖరిని బయటపెట్టుకుంది.

## ఉత్తరకాశీలో భారీ వర్షాలు..

## కూలీల గుడారాలపై విరిగిపడిన కొండచరియలు

ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశీలో ఆకస్మిక కుండపోత వర్షాలతో జనం నానా ఇక్కట్లకు గురి అయ్యారు. ఉత్తరకాశీ జిల్లాలోని యమునోత్రి జాతీయ రహదారి వెంబడి నివసిస్తున్న కూలీల గుడారాలపై కొండచరియలు విరిగిపడ్డాయి. ఆదివారం ఘటనలో ఇద్దరు కూలీలు మృతి చెందారు. ఏడుగురు గల్లంతు అయ్యారు. వీరి కోసం సహాయక బృందాలు గాలిస్తున్నాయి. యమునా నది వరదలకు కూలీలు కొట్టుకుపోయారు. 18 కిలోమీటర్ల దూరంలోని టిలాది షహీద్ స్మారక్ వద్ద ఇద్దరు కూలీలు చనిపోయి ఉండగా కనుగొన్నారు. మిగిలినవారు వరదలకు కొట్టుకుపోయారు. ఉత్తరకాశీ పలు ప్రాంతాలలో వరదలు తలెత్తాయి. దీనితోజనజీవితం స్తంభించింది. దూర ప్రాంతాల నుంచి వచ్చి కూలీపనులు చేసుకుంటున్న కుటుంబాలకు ఈ భారీ వర్షాలు నిండు విషాదం నింపాయి. వీరంతా నేపాలీలు అని తేలింది. ఉత్తరకాశీలోని పాలిగడ్‌కు ఎగువన 4 కిలోమీటర్ల దూరంలో ఉన్న సిలాయ్ బెండ్ వద్ద కూలీల గుడిసెలు దెబ్బతిన్నాయి. ఈ ప్రాంతంలో ఓ హోటల్ భవన నిర్మాణ పనులకు కూలీలు వచ్చారు. నిర్మాణ పనుల్లో ఉండగానే వీరిపై బండరాళ్లు వచ్చిపడినట్లు వెల్లడైంది. మరికొందరు కూలీలు గుడిసెల్లో ఉన్నప్పుడు దెబ్బతిన్నారు. ఇక్కడ 29 మంది వరకూ కూలీలు ఉన్నారు. గల్లంతయిన కూలీలు క్షేమంగా ఉండాలని తాను ప్రార్థిస్తున్నానని ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి తెలిపారు. వారి జాడకోసం గాలిస్తున్నారని వివరించారు. భారీ వర్షాలతో యమునోత్రి నుంచి వచ్చే వేలాది మంది యాత్రికులు మార్గమధ్యంలో చిక్కుపడ్డారు. తదుపరి సూచనల వరకూ ఎక్కడివారు అక్కడనే ఉండాలని స్థానిక అధికారులు సూచించారు.

## ఫ్రాన్స్‌లో బహిరంగ ధూమపానం నిషేధం

ఫ్రాన్స్‌లోని బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం నిషేధించబడింది. ఉల్లంఘించిన వారికి 700 యూరోల జరిమానా విధించబడుతుందని తెలిపింది. పార్కులు, క్రీడా వేదికలు, బీచ్‌లు, బస్ స్టాప్‌లు, పాఠశాలలు, పిల్లలు ఉండే ప్రదేశాలలో ధూమపానం నిషేధిస్తున్నట్లు ప్రభుత్వం శనివారం అధికారిక నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ చట్టం ఆదివారం నుండి అమలులోకి వచ్చింది.అయితే ఎలక్ట్రానిక్ సిగరెట్లకు నిషేధం వర్తించదు. బార్‌లు మరియు రెస్టారెంట్‌లపై ఎటువంటి నిషేధం లేదు. బీచ్‌లో పొగ నుండి పిల్లలను రక్షించడానికి ఈ నిషేధం విధించబడిందని అధికారులు తెలిపారు. పాఠశాలలు, స్విమ్మింగ్ పూల్స్, లైబ్రరీలు, మైనర్లు ఉండే ఇతర ప్రదేశాల నుండి 10 మీటర్ల లోపల ప్రజలు ధూమపానం చేయకూడదు. ఈ ప్రాంతాల్లో ధూమపానం చేయడానికి కనీస దూరాన్ని రాబోయే రోజుల్లో ప్రకటిస్తామని ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. అటువంటి ప్రాంతాలను గుర్తించడానికి ఉపయోగించే గుర్తును కూడా విడుదల చేస్తామని మంత్రిత్వ శాఖ తెలిపింది. నిషేధాన్ని ఉల్లంఘించిన వారికి 135 యూరోలు నుండి గరిష్టంగా 700 యూరోల వరకు జరిమానా విధిస్తామని పేర్కొంది. కేఫ్ టెర్రస్‌లపై ధూమపానం చేయడానికి అనుమతి కొనసాగడాన్ని నేషనల్ కమిటీ అగైన్స్ట్ స్మోకింగ్(సిఎన్సిటి) విమర్శించింది. బహిరంగ ప్రదేశాల్లో ధూమపానంపై నిషేధం స్వాగతించదగినదే కానీ చట్టం సరిపోదని సిఎన్సిటి నాయకత్వం తెలిపింది.

## గగనతలంపై ఇరాన్ ఆంక్షలు ఎత్తివేత

ఇజ్రాయిల్‌తో తీవ్ర ఉద్రిక్తతల నేపథ్యంలో మూసివేసిన తమ గగనతలాన్ని అంతర్జాతీయ విమాన సర్వీసుల కోసం తిరిగి తెరుస్తున్నట్లు ఇరాన్ ప్రకటించింది. దేశంలోని మధ్య, పశ్చిమ ప్రాంతాల మీదుగా విమానాల రాకపోకలకు అనుమతి ఇస్తున్నట్లు ఆ దేశ రోడ్లు, పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఇజ్రాయెల్‌తో 12 రోజుల పాటు సాగిన వైమానిక ఘర్షణల అనంతరం ఈ కీలక నిర్ణయం వెలువడింది. పశ్చిమాసియాలో ఇరాన్ ఇజ్రాయిల్ దేశాల మధ్య ఉద్రిక్తతలు తలెత్తిన విషయం తెలిసిందే. అమెరికా అండతో నెతాన్యాహు ఆపరేషన్ రైజింగ్ లయన్ పేరుతో ఆ దేశ అణు స్థావరాలపై దాడులు చేశారు. ఆ తర్వాత ఆపరేషన్ ప్రామిస్ ట్రూ పేరుతో ఇరాన్ ఇజ్రాయిల్ సైన్యంపై ప్రతీదాడులకు దిగింది. రెండు దేశాల తమ గగనతలాన్ని మూసివేశాయి. భారత్ ప్రభుత్వం విజ్ఞప్తి మేరకు తన గగనతలం గుండా ఇండియన్ పౌరులను తరలించడానికి అంగీకరించింది. రెండు రోజుల తర్వాత అన్యూహంగా అమెరికా ఇరాన్ దేశంపై బాంబుల వర్షం వేసింది. ఆగ్రహించిన ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేని..కువైట్, ఖతార్ దేశాల్లో ఉన్న యూఎస్ ఎయిర్ బేస్‌లపై క్షిపణుల వర్షం కురిపించారు. దీంతో బిత్తరపోయిన ట్రంప్ ..ఖతర్ రాయబారంతో రెండు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందంతో గల్ఫ్ యుద్ధం ముగిసిపోయింది.

## పెళ్లి కోసం అమెరికా వెళ్లి

### యువతి మిస్సింగ్..!

పెళ్లి చేసుకునేందుకు అమెరికా వెళ్లిన ఓ భారతీయ అమ్మాయి మిస్ అయినట్లు తెలుస్తోంది. అమెరికాలోని న్యూజెర్సీ రాష్ట్రంలో పెద్దలు కుదిర్చిన వివాహం కోసం వచ్చిన కొద్ది రోజులకే 24 ఏళ్ల భారతీయ అమ్మాయి అదృశ్యమైందని అక్కడి అధికారులు తెలిపారు. న్యూయార్క్ పోస్ట్ ప్రకారం.. జూన్ 20న భారత్ నుండి వివాహం కోసం వచ్చిన సిమ్రాన్ న్యూజెర్సీలో అదృశ్యమైంది. న్యూజెర్సీలోని లిండెన్‌వోల్డ్ లో బుధవారం సిమ్రాన్ అదృశ్యమైన విషయాన్ని తెలుసుకున్న పోలీసులు.. నిఘా ఫుటేజ్‌లో ఆ మహిళ తన ఫోన్‌ను చూస్తూ ఎవరికోసమో వేచి చూస్తున్నట్లు కనిపిస్తున్నట్లు తెలిపారు. వీడియోలో ఆమె బాధలో ఉన్నట్లు కనిపించడం లేదని చెప్పారు. వివాహం కోసం సదరు మహిళ అమెరికాకు వచ్చిందని.. అయితే, ఆమెకు వివాహం చేసుకునే ఉద్దేశ్యం లేదని, అమెరికాకు ఉచిత ప్రయాణాన్ని పొందడానికి ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని ఉండవచ్చని పోలీసులు తెలిపారు. సిమ్రాన్‌కు అమెరికాలో తెలిసిన బంధువులు ఎవరూ లేరని, ఆమెకు ఇంగ్లీష్ మాట్లాడటం రాదు అని పోలీసులు తెలిపారు. ఆమె అంతర్జాతీయ ఫోన్ Wi-Fi ద్వారా మాత్రమే పనిచేస్తుందని చెప్పారు.

# చక్కని ఆరోగ్యం

## ప్రతి రోజూ పాలకూర తింటున్నారా?



పాలకూరలో ఫైబర్ పుష్కలంగా ఉండటంతో జీర్ణక్రియ మెరుగుపడుతుంది. మలబద్ధకం వంటి సమస్యలు తగ్గుతాయి. పాలకూరలోని ల్యూటిన్. జియాక్సంతిన్ వలన మాక్యులర్ డీజెనరేషన్, కంటిశుక్లం వంటి కంటిం సంబంధిత సమస్యలు తగ్గుతాయి. పాలకూరలో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. ఇది రక్తహీనతను నివారిస్తుంది. పాలకూరలోని పోషకాలు రక్తపోటును నియంత్రించి గుండెకు మేలు చేస్తుంది. శరీరంలో పేరుకుపోయిన చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. ఆకుకూరలు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి..ఇది అందరికీ తెలిసిందే. అలాంటి ఆకు కూరల్లో అతి ముఖ్యమైనది పాలకూర. శరీరానికి అవసరమైన కేలరీలు పాలకూరలో పుష్కలంగా ఉన్నాయి. బరువు తగ్గే ప్రయత్నంలో ఉన్నవారికి పాలకూర ఎంత గానో ఉపయోగపడుతుంది. పాలకూరలో ప్రోటీన్స్, పిండి పదార్థాలు, ఫైబర్ కలిగి ఉంటుంది. పాలకూరలో ఆమ్లం, విటమిన్ ఏ, విటమిన్ బి6 వంటివి కూడా ఉంటాయి. అలానే ఇతర పోషకాలు కూడా ఉంటాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.. పాలకూరను తీసుకుంటే జ్ఞాపక శక్తి పెరుగుతుంది. మెదడు పని తీరులో కూడా వేగం పెరుగుతుంది. పాలకూరలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది శరీర రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. పాలకూరలో విటమిన్ కె, ఎ, ఫోలేట్, ఐరన్, క్యాల్షియం, మెగ్నీషియం పుష్కలంగా లభిస్తాయి. ఇవి ఎముకలను దృఢంగా చేస్తాయి.. విటమిన్ ఎ రోగనిరోధక శక్తిని పెంచి జబ్బుల బారిన పడకుండా రక్షిస్తుంది. ఫోలేట్ గర్భవతులకు, శిశువుల అభివృద్ధికి అవసరం. రక్తహీనతను నివారించడానికి సహాయపడుతుంది. పాలకూరలో ఫోలేట్ సమృద్ధిగా ఉంటుంది. దీని వలన కణాల పెరుగుదల మెరుగవుతుంది,DNA సంశ్లేషణకు అవసరమైన B విటమిన్ ఇందులో సమృద్ధిగా ఉంటుంది. తక్కువ కేలరీలు, అధిక పోషక విలువలు కలిగి ఉండటంతో పాలకూర ఆరోగ్య ప్రయోజనాలకు నిలయంగా పిలుస్తారు. పాలకూరలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది శరీర రోగ నిరోధక శక్తిని పెంచి, పిల్లలు తరచుగా అనారోగ్యం బారిన పడకుండా కాపాడుతుంది. పాలకూరలోని ఆక్సీకరణ నిరోధకాలు కొన్ని రకాల క్యాన్సర్ల నుంచి రక్షించడానికి సహాయపడతాయి. పాలకూరలో ఫైబర్ పుష్కలంగా ఉండటంతో జీర్ణక్రియ మెరుగుపడుతుంది. మలబద్ధకం వంటి సమస్యలు తగ్గుతాయి. పాలకూరలోని ల్యూటిన్. జియాక్సంతిన్ వలన మాక్యులర్ డీజెనరేషన్, కంటిశుక్లం వంటి కంటిం సంబంధిత సమస్యలు తగ్గుతాయి. పాలకూరలో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. ఇది రక్తహీనతను నివారిస్తుంది. పాలకూరలోని పోషకాలు రక్తపోటును నియంత్రించి గుండెకు మేలు చేస్తుంది. శరీరంలో పేరుకుపోయిన చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది.

## మెదడును ఆరోగ్యంగా ఉంచే సూపర్ ఫుడ్స్..!



ప్రస్తుత రోజుల్లో బిజీ లైఫ్ లో ఉద్యోగ భారం, వ్యక్తిగత బాధ్యతలు పెరిగిపోవడం వల్ల ఎంతోమంది యువత, మధ్య వయస్కులు.. జ్ఞాపకశక్తి తగ్గడం, ఏకాగ్రత లోపం, మానసిక అలసట వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారు. శారీరక ఆరోగ్యానికి ఎంత ప్రాధాన్యత ఇస్తావెూ.. మెదడు ఆరోగ్యానికీ అంతే ప్రాధాన్యత ఇవ్వడం చాలా ముఖ్యం. మెదడును ఆరోగ్యంగా ఉంచుకోవడం మన మొత్తం శ్రేయస్సుకు కీలకం. మెదడుకు సహజంగా శక్తిని ఇవ్వాలంటే కొన్ని ప్రత్యేకమైన జీవనశైలి అలవాట్లు.. సరైన ఆహార పద్ధతులు అవసరమని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. మెదడులో ఎసిటైల్కోలిన్ అనే ముఖ్యమైన న్యూరోట్రాన్స్ మిటర్ ఉంటుంది. ఇది నాడీ కణాల మధ్య సమాచారాన్ని చేరవేస్తూ శరీరం కదలికల నుంచి జ్ఞాపకశక్తి వరకు ఎన్నో కీలక పనుల్లో పాల్గొంటుంది. ఈ రసాయనం స్థాయి తగ్గితే జ్ఞాపకశక్తి సమస్యలు, కండరాల బలహీనత, ఏకాగ్రత లోపం వంటి లక్షణాలు కనిపిస్తాయి.వయసు పెరిగే కొద్దీ ముఖ్యంగా అల్జీమర్స్ వంటి న్యూరో సమస్యలతో ఎసిటైల్కోలిన్ స్థాయిలు తగ్గుతాయి. అందుకే ఈ స్థాయిలను సహజంగా పెంచడం ద్వారా మెదడు పనితీరును మెరుగుపరచవచ్చు. జ్ఞాపకశక్తిని మెరుగుపరచడానికి కొన్ని జీవనశైలి మార్పులు పాటించడం చాలా అవసరం. ఇందులో ప్రతిరోజూ 7 నుంచి 8 గంటల గాఢ నిద్ర తీసుకోవడం ద్వారా మెదడుకు తగిన విశ్రాంతి లభిస్తుంది. ఇది ఎసిటైల్కోలిన్ ఉత్పత్తిని మెరుగుపరుస్తుంది. మెదడుకు కసరత్తు ఇవ్వడం కూడా ముఖ్యమే. చదరంగం,


పజిల్స్, సంగీతం నేర్చుకోవడం, కొత్త భాషలు నేర్చుకోవడం వంటి మేధో కృషి వలన మెదడులో కొత్త కనెక్షన్లు ఏర్పడతాయి. ఇది న్యూరోట్రాన్స్ మిటర్ ఉత్పత్తికి తోడ్పడుతుంది. అలాగే ధ్యానం, యోగా, లోతైన శ్వాసలు వంటి విశ్రాంతి పద్ధతుల ద్వారా ఒత్తిడిని నియంత్రించడం వలన మెదడు ఆరోగ్యంగా ఉంటుంది. ఒత్తిడి తగ్గడం వల్ల మెదడు మెరుగ్గా పనిచేస్తుంది. ఎసిటైల్కోలిన్ స్థాయిలను పెంచే ఆహారాలు కూడా ఉన్నాయి. గుడ్డు పచ్చసొనలో కోలిన్ అనే పోషకం అధికంగా ఉంటుంది. ఇది మెదడుకు నిత్యం అవసరమైన పోషకాన్ని అందిస్తుంది. బాదం, అవిసె విత్తనాలు వంటి గింజలు న్యూరోట్రాన్స్ మిటర్ ను బలోపేతం చేస్తాయి. సాల్మన్, మాకెరెల్ వంటి కొవ్వు చేపల్లో ఉండే ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలు మెదడును సురక్షితంగా ఉంచుతాయి. చివరగా పాలకూర, మెంతికూర వంటి ఆకుకూరల్లో శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ K ఉంటాయి ఇవి మెదడు కణాలను వాపు నుంచి రక్షిస్తాయి. శారీరక ఆరోగ్యాన్ని కాపాడుకునే విధంగానే మానసిక ఆరోగ్యాన్ని బలోపేతం చేయడంలో కూడా సరైన ఆహారం, జీవనశైలి మార్పులు కీలక పాత్ర పోషిస్తాయి. మీరు జ్ఞాపకశక్తిని బలపరచాలనుకుంటే.. నిద్ర, ఆహారం, వ్యాయామం వంటి చిన్న విషయాలపై శ్రద్ధ పెట్టండి.

## పని ఒత్తిడి డయాబెటిస్‌కు దారి తీస్తుందా..?



ప్రస్తుతం ఉద్యోగ జీవితం ఎన్నో సవాళ్లతో నిండి ఉంది. రోజురోజుకీ పనిలో ఒత్తిడి పెరుగుతూ ఉండటంతో ఆరోగ్య సమస్యలు కూడా అంతే వేగంగా పెరుగుతున్నాయి. తాజాగా జరిగిన ఒక అంతర్జాతీయ పరిశోధనలో ఉద్యోగ ప్రదేశంలోని ఒత్తిడి, డయాబెటిస్ మధ్య సంబంధం బయటపడింది. ఇది ప్రతి ఉద్యోగి తెలుసుకోవాల్సిన ముఖ్యమైన విషయం. ఈ అధ్యయనం ప్రముఖ వైద్య పరిశోధనా పత్రిక అయిన ఆక్యుపేషనల్ అండ్ ఎన్విరాన్ మెంటల్ మెడిసిన్ జర్నల్ లో ప్రచురించారు. దీన్ని స్వీడన్ కు చెందిన కరోలిన్స్కా ఇన్ స్టిట్యూట్ పరిశోధకులు రూపొందించారు. ఈ అధ్యయనం లక్ష్యం.. ఉద్యోగ ప్రదేశంలో ఎదురయ్యే మానసిక ఒత్తిడి, మనుషుల మధ్య సంబంధాల్లో కలిగే తేడాలు, ఆరోగ్యంపై ప్రభావాన్ని విశ్లేషించడం. పనిలో ఎక్కువ ఒత్తిడి, ముఖ్యంగా సహోద్యోగులతో కలిగే భావోద్వేగ సంబంధిత గొడవలు, టైప్ 2 డయాబెటిస్ వచ్చే ప్రమాదాన్ని మహిళలలో 24 శాతం, పురుషులలో 20 శాతం వరకు పెంచుతాయని ఈ అధ్యయనం స్పష్టంగా చెబుతోంది. ఇది ఉద్యోగ ప్రదేశంలో మానసిక ఆరోగ్యం ఎంత ముఖ్యమో తెలియజేస్తుంది. ఈ పరిశోధనలో 2005లో స్వీడన్ లో నమోదైన దాదాపు 30 లక్షల మందికి పైగా వ్యక్తుల డేటాను పరిశీలించారు. వీరిలో వైద్యం, విద్య, ప్రభుత్వం వంటి 20 వేర్వేరు రంగాల ఉద్యోగులు ఉన్నారు. వీరిలో 2006 నుంచి 2020 మధ్య కాలంలో 2 లక్షలకు పైగా వ్యక్తులు టైప్ 2 డయాబెటిస్ తో బాధపడుతున్నారు. వీరిలో ఎక్కువ మంది పురుషులే. పని వాతావరణంలో ఎదురయ్యే ఒత్తిడికి ప్రధాన కారణాలుగా సహోద్యోగులతో మనస్పర్థలు, భావోద్వేగపూరిత ఒత్తిడి, మానసిక అవమానాలు లేదా బెదిరింపులు, ఉద్యోగ భద్రతపై స్పష్టత లేకపోవడం వంటివి ఉన్నాయి. ఈ అంశాలన్నీ కలగలిసి శరీరంలోని హార్మోన్ల స్థాయిలను అస్తవ్యస్తం చేస్తాయని.. దీనివల్ల ఇన్సులిన్ నిరోధకత పెరిగి చివరికి టైప్ 2 డయాబెటిస్ కు దారితీస్తుందని శాస్త్రజ్ఞులు వివరించారు. పనిలో ఒత్తిడికి గురైనప్పుడు శరీరంలో కోర్టిసోల్ అనే హార్మోన్ ఎక్కువగా విడుదల అవుతుంది. ఇది రక్తంలో గ్లూకోజ్ స్థాయిని పెంచుతుంది. ఎక్కువ కాలం ఇలాగే కొనసాగితే.. శరీరంలో ఇన్సులిన్ తక్కువగా పనిచేసే పరిస్థితి ఏర్పడి.. చివరకు టైప్ 2 డయాబెటిస్ వస్తుంది.ఈ సమస్యల నుంచి బయటపడాలంటే ఉద్యోగ స్థలాల్లో సానుకూల వాతావరణం, సహృదయ సంభాషణ, ఒత్తిడి నియంత్రణ, మెడిటేషన్, ఫిట్ నెస్ చర్యలు తప్పనిసరి. ముఖ్యంగా ఉద్యోగులు వారానికి ఒకసారి తమ ఆరోగ్యాన్ని స్వయంగా పరిశీలించుకోవడం మంచిది.

## ఈ లక్షణాలను నిర్లక్ష్యం చేయకండి



ప్రస్తుతం వైద్య సదుపాయాలు బాగా అభివృద్ధి చెందినప్పటికీ క్యాన్సర్ అనే పేరు వినగానే చాలా మందిలో ఇంకా భయం ఉంటుంది. ఈ వ్యాధి వ్యక్తి ఆరోగ్య పరిస్థితి, జీవనశైలి, శరీర నిర్మాణం ఆధారంగా భిన్నంగా ఉంటుంది. అందులో ముఖ్యంగా కడుపు క్యాన్సర్ ఒక ప్రాణాంతక సమస్యగా నిలుస్తోంది. దీని లక్షణాలు మొదటి దశలో చిన్నవిగా ఉండి అంతగా గుర్తించబడవు. కానీ కొన్ని ఉదయం కనిపించే లక్షణాలు దాన్ని ముందే గుర్తించేందుకు సాయపడతాయి. ఉదయం లేవగానే కడుపులో బరువు లేదా మంట అనిపిస్తే.. అది సాధారణ అజీర్తిగా భావించి వదిలేయకండి. ఈ సమస్య తరచూ కొనసాగితే అది కడుపులో ఏర్పడిన గడ్డ లేదా కణితి సూచన కావచ్చు. సాధారణ మంటకు పనిచేసే మందులు పని చేయకపోతే వెంటనే వైద్య పరీక్ష చేయించుకోవాలి. కొద్దిగా తిన్న తర్వాతే పూర్తిగా తిన్నట్టు అనిపించడం, ఆకలి తగ్గిపోవడం వంటి లక్షణాలు కొన్ని రోజులు కనిపించినా ఇది సాధారణం కాదు. కడుపులో ఏర్పడిన కణితి వల్ల ఆహార మోతాదు తగ్గిపోవచ్చు. దీని వల్ల బరువు తగ్గడం మొదలవుతుంది. శరీర పోషకాల లోపం ఏర్పడుతుంది. మలంలో రంగు మారడం, తరచుగా విరేచనాలు కావడం లేదా కాస్త రక్తం కనిపించడం.. ఇవి లోపలి రక్తస్రావానికి సూచనలు. ముఖ్యంగా మలంలో ముదురు రంగు కనిపిస్తే అది కడుపు లోపల రక్తం లీకవుతున్న సూచన కావచ్చు. ఇది కంటికి కనిపించకపోయినా శరీరం లోపల జరిగే మార్పులకు సూచన. తిన్న ఆహారం వెంటనే జీర్ణం కాకపోవడం.. ఉదయం లేవగానే వికారం రావడం వంటి లక్షణాలు కూడా వ్యాధి పెరుగుదలకు సూచనలుగా పరిగణించాలి. ఎలాంటి ఆహార ప్రభావం లేకుండానే ఇలా జరిగితే కడుపులో గడ్డలు ఆహార ప్రవాహాన్ని అడ్డుకోవడం వల్ల కావచ్చు. ఎటువంటి ప్రత్యేక డైట్ పాటించకపోయినా.. బరువు తగ్గిపోవడం కూడా ప్రమాద సూచన. క్యాన్సర్ కణాలు శరీర పోషకాలను ఆక్రమించడం వల్ల శక్తి తగ్గి అలసటగా అనిపించడం మొదలవుతుంది. సాధారణం కంటే ఎక్కువగా నిద్రపోయినా అలసిపోయినట్టే అనిపిస్తే శరీరంలో ఉన్న లోపాన్ని గుర్తించి వైద్యులను కలవాలి. ఉదయం కనిపించే ఈ లక్షణాలన్నీ ఖచ్చితంగా కడుపు క్యాన్సర్ గుర్తులు అని చెప్పలేం. కానీ అవి కొనసాగితే మరింత తీవ్రమైతే నిర్లక్ష్యం చేయడం తప్పు. అల్సర్లు, యాసిడ్ రిఫ్లక్స్, ఇన్ఫెక్షన్లు వంటి ఇతర జీర్ణ సమస్యలు కూడా ఇలాంటి లక్షణాలను కలిగిస్తాయి. కానీ అసలు కారణం తెలుసుకోవడానికి కచ్చితమైన వైద్య పరీక్షలు తప్పనిసరి. ప్రారంభ దశలో గుర్తిస్తే క్యాన్సర్ పై విజయవంతంగా పోరాడే అవకాశం ఎక్కువగా ఉంటుంది.

## నానబెట్టిన అంజీర్ తింటే ఆరోగ్యమే..!



నానబెట్టిన అంజీర్ పండ్లను రోజూ తినడం వల్ల ఎన్నో వ్యాధుల నుండి శరీరాన్ని రక్షించడంలో సహాయపడుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మహిళలు, పురుషులు అనే తేడా లేకుండా అంజీర పండ్లు అందరికీ మేలు చేస్తాయి. నానబెట్టిన అంజీర్‌ను చిన్నారులకు అందిస్తే పిల్లలకి చాలా ప్రయోజనాలు కలుగుతాయని చెబుతున్నారు.. గర్భిణీలు కూడా వీటిని తీసుకోవడం వల్ల ఐరన్ లోపం నుంచి బయట పడొచ్చు అంటున్నారు. అంజీర్ లో పోషకాలు ఎక్కువగా ఉంటాయి. మెగ్నీషియం, ఐరన్ వంటివి ఇందులో పుష్కలంగా ఉంటాయి. ఇవి కండరాలను బలంగా మార్చుతాయి. అంజీర్ తీసుకోవడం వల్ల ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. పేగులకి మంచిది. జీర్ణ సమస్యలను తొలగిస్తుంది. ఎముకలు ఆరోగ్యంగా, బలంగా ఉండడానికి అంజీర్ తినటం వల్ల మేలు చేస్తుంది. ఇందులో కాల్షియం సమృద్ధిగా ఉంటుంది. ఇది ఎముకలను బలంగా మార్చుతుంది.

షుగర్ లెవెల్స్‌ను కంట్రోల్‌లో ఉంచడానికి ఇది బాగా ఉపయోగపడుతుంది. షుగర్ ఉన్న వాళ్లు అంజీర్ తీసుకోవడం మంచిది. పొటాషియం ఇందులో ఎక్కువ మోతాదులో ఉంటుంది. హైబీపీని కంట్రోల్ చేయడానికి అంజీర్‌ను తీసుకోవడం మంచిది. ఇందులో విటమిన్ సి, విటమిన్ ఈ, విటమిన్ ఏ సమృద్ధిగా ఉంటుంది. చర్మ సమస్యలను నయం చేసి చర్మ ఆరోగ్యానికి తోడ్పడుతుంది. అంజీర్‌ను తీసుకోవడం వల్ల అనేక సమస్యలు తగ్గుతాయి. ఆరోగ్యంగా ఉండొచ్చు. అలాగే యాక్టివ్‌గా కూడా రోజంతా ఉండడానికి సహాయం చేస్తుంది. మార్కెట్లో మనకి డ్రై అంజీర్ దొరుకుతుంది. వాటిని నానబెట్టి తీసుకోవడం వల్ల ముందు చెప్పిన ప్రయోజనాలు అన్నీ పొందవచ్చు. అంజీర్ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. చర్మ ఆరోగ్యానికి అవసరమైన విటమిన్లు సి, విటమిన్ ఇ, విటమిన్ ఎ కూడా ఉన్నాయి. అంజీర్ పండ్లు చర్మాన్ని మెరిసేలా చేస్తాయి. దీనివల్ల చర్మం యవ్వనంగా, ప్రకాశవంతంగా కనిపిస్తుంది.

## లివర్ ఆరోగ్యానికి కాఫీ..!

మనలో చాలా మంది రోజును కాఫీతో ప్రారంభిస్తారు. కాఫీ తాగడం వల్ల శరీరానికి అనేక లాభాలు ఉంటాయని మనం చాలా సార్లు వింటుంటాం. నిజానికి కాఫీలో ఉన్న కొన్ని రసాయనాలు మన ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి. యూరోపియన్ కార్డియాలజీ సొసైటీ చేసిన పరిశోధన ప్రకారం.. సుమారు 36 శాతానికి పైగా ప్రజలు ఉదయం కాఫీ తాగుతారని తెలుస్తుంది. 1966 నుండి 2007 వరకు జరిగిన అనేక పరిశోధనలు సమీక్షించి నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్ లో ప్రచురించిన అధ్యయనం ఒక ముఖ్యమైన విషయాన్ని వెల్లడించింది. ప్రతిరోజూ రెండు కప్పుల కాఫీ తాగడం వల్ల కాలేయ క్యాన్సర్ రాకపోవడమే కాకుండా.. కాలేయానికి సంబంధించిన మరికొన్ని సమస్యలు కూడా తగ్గుతాయని ఆ అధ్యయనం చెప్పింది. దీని వల్ల కాలేయ ఆరోగ్యం మెరుగుపడుతుంది. కాలేయ సంబంధ వ్యాధుల ప్రమాదం గణనీయంగా తగ్గుతుంది. ఇంకా నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ అనే సమస్యకు కూడా కాఫీ తాగడం మంచిదని పరిశోధనలు వెల్లడిస్తున్నాయి. ఈ వ్యాధి లోపల కాలేయంలో కొవ్వు పేరుకుపోవడం వల్ల వస్తుంది. కాఫీలో ఉన్న కెఫిన్, క్లోరోజెనిక్ ఆమ్లం, ట్రైగోనెల్లిన్, డైటెర్పెన్లు, మెలనాయిడిన్లు వంటి పోషక పదార్థాలు ఈ వ్యాధి పురోగతిని అడ్డుకుంటాయి. ఇవి క్యాన్సర్ నిరోధక లక్షణాలు కలిగి ఉండటమే కాకుండా శరీరంలోని ఆక్సిడేటివ్ స్ట్రెస్ తగ్గించే విధానంలో కూడా సహాయపడతాయి. 3 నుంచి 4 కప్పుల కాఫీ తాగడం వల్ల డీజెనరేటివ్ జబ్బులు (మానసిక నష్టాలు, జీర్ణక్రియ సంబంధ సమస్యలు, గుండె సంబంధ వ్యాధులు) వచ్చే అవకాశం తగ్గుతుందని వివిధ పరిశోధనలు సూచిస్తున్నాయి.

కాఫీ తాగడం వల్ల రక్తనాళాల్లోని కొలెస్ట్రాల్, రక్తపోటు కూడా నియంత్రణలో ఉండే అవకాశం ఉంది. అయితే కాఫీ అధికంగా తాగడం వల్ల కొందరికి అనారోగ్య సమస్యలు ఎదురవుతాయి. అందువల్ల కాఫీ పరిమితంగా తాగడం చాలా ముఖ్యం. 2025లో యూరోపియన్ హార్ట్ జర్నల్ లో విడుదలైన పరిశోధన ప్రకారం.. ఉదయం కాఫీ తాగేవారికి హృదయ వ్యాధుల కారణంగా మరణించే అవకాశాలు సుమారు 31 శాతం తక్కువగా ఉంటాయని తెలిపింది.

మన ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే కాఫీని సరైన పరిమాణంలో మాత్రమే తీసుకోవడం ఉత్తమం. కాఫీ తీసుకునేటప్పుడు మీ శరీర పరిస్థితిని కూడా గమనించండి. అవసరమైతే వైద్యుని సలహా తీసుకోవడం మంచిది.

# సినిమా




## మంచు విష్ణు కన్నప్ప.. రెండు రోజుల్లో ఎన్ని కోట్లంటే?

మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా థియేటర్లలోకి వచ్చిన కన్నప్ప బాక్సాఫీస్ వద్ద సందడి చేస్తోంది. తొలి రోజే పాజిటివ్ టాక్ రావడంతో వసూళ్లపరంగా రాణిస్తోంది. మొదటి రోజు రూ. 9.35 కోట్ల నికర వసూళ్లు సాధించింది. అయితే రెండో రోజు రూ.7 కోట్లకు పైగా రాబట్టినట్లు తెలుస్తోంది. దీంతో రెండు రోజుల్లో కలిపి ఇండియా వ్యాప్తంగా రూ. 16.35 కోట్ల నెట్ కలెక్షన్స్ వసూలు చేసినట్లు సమాచారం. కాగా.. ఈ చిత్రంలో ప్రభాస్‌తో పాటు మోహన్ లాల్, అక్షయ్ కుమార్, కాజల్ అగర్వాల్ కీలక పాత్రల్లో నటించారు. కాగా.. ఈ సినిమాకు బాలీవుడ్ డైరెక్టర్ ముకేశ్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు. రాబోయే రోజుల్లోనూ ఇదే జోరు కొనసాగితే విష్ణు మంచు కెరీర్‌లో అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా కన్నప్ప నిలవనుంది. గతంలో మంచు విష్ణు చిత్రాలైన జిన్నా, మోసగాళ్లు సినిమాలకు చాలా తక్కువ వసూళ్లు వచ్చాయి. ఈ సినిమాలో ప్రభాస్ రుద్ర పాత్రలో మెప్పించగా.. మంచు విష్ణు తిన్నడు పాత్రలో ఆకట్టుకున్నారు. ఈ మూవీలో విష్ణు సరసన ప్రీతి ముకుందన్ కనిపించింది. అంతేకాకుండా మోహన్ బాబు, అర్పిత్ రంకా, బ్రహ్మానందం, బ్రహ్మాజీ, శివ బాలాజీ, కౌశల్ మంద, రాహుల్ మాధవ్, దేవరాజ్, ముఖేష్ రిషి, రఘు బాబు, మధు కీలక పాత్రల్లో నటించారు.

## ఆ సినిమాతో మొదలు కానున్న రవితేజ మల్టీ ప్లెక్స్.. ఫ్యాన్స్ వెయిటింగ్




స్టార్ హీరోలు మల్టీప్లెక్స్ బిజినెస్‌లలోకి వస్తుండడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. ఏషియన్ సునీల్ టాలీవుడ్ హీరోలందరితోనూ మల్టీ ప్లెక్సులను కట్టించేస్తున్న నేపథ్యంలో ఆ థియేటర్స్‌కి గిరాకి బాగానే ఉంటుంది. ఏఎంబీతో ఏషియన్ –మహేష్ బాబు ప్రయాణం మొదలైంది. ఆ తరువాత బన్నీతో కలిసి ట్రిబుల్ ఏ థియేటర్ ఏర్పాటు చేశారు. ఈ థియేటర్‌లో కూడా సందడి బాగానే ఉంటుంది. ఇప్పుడు వెంకీమామ, రవితేజలు కూడా మల్టీప్లెక్సులను కట్టించేసుకుంటున్నారు. ఇక విజయ్ దేవరకొండతో ఏవీడీ సినిమాస్ ను నిర్మించగా, దీనికి ప్రేక్షకులు బాగానే వస్తున్నారు. అయితే కొన్ని నెలల క్రితం మాస్ మహారాజా రవితేజతో కలిసి ఏసియన్ సంస్థ ఓ మల్టీప్లెక్స్ నిర్మాణాన్ని ప్రకటించింది. హైదరాబాద్ శివారు వనస్థలిపురం ప్రాంతంలో ఈ మల్టీప్లెక్స్ నిర్మాణం పూర్తి స్థాయిలో ముగింపు దశకు చేరుకుంది. ఇంటీరియర్ వర్క్ ప్రస్తుతం జరుగుతోంది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, జూలైలో ఈ మల్టీప్లెక్స్‌ను గ్రాండ్‌గా ప్రారంభించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ మల్టీప్లెక్స్ ప్రారంభోత్సవాన్ని పవన్ కళ్యాణ్ నటించిన హరి హర వీరమల్లుతో ప్రారంభించాలని అనుకుంటున్నారట.. ఈ చిత్రం జూలై 24న విడుదల కానుంది. అదే రోజున రవితేజ మల్టీప్లెక్స్ ప్రారంభం అయ్యే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. అయితే, దీనిపై అధికారిక ప్రకటన ఇంకా రావలసి ఉంది. ఈ మల్టీప్లెక్స్‌ను అత్యాధునిక సాంకేతికతతో రూపొందించారు. 57 అడుగుల వెడల్పుతో భారీ స్క్రీన్, డాల్బీ అట్మాస్ సౌండ్ సిస్టమ్, సినిమా ప్రేమికులకు కొత్త అనుభూతిని అందించే విధంగా సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ అందించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. ఇప్పటికే టెస్టింగ్ ప్రక్రియ పలు దఫాలు పూర్తయినట్టు తెలుస్తుంది. త్వరలో టాలీవుడ్ ప్రముఖులతో గ్రాండ్ ఓపెనింగ్ నిర్వహించబోతున్నట్లు టాక్ నడుస్తుంది.. ఇటీవల మల్టీప్లెక్స్‌లకు ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ లభిస్తున్న నేపథ్యంలో, రవితేజ మల్టీప్లెక్స్‌కు కూడా ప్రేక్షకాదరణ బాగానే ఉంటుందని భావిస్తున్నారు. మొత్తానికి జూలైలో రవితేజ మల్టీప్లెక్స్ ప్రారంభం, హరి హర వీరమల్లు విడుదల.. ఈ రెండూ కలిపి టాలీవుడ్ ప్రేక్షకులకు ఓ స్పెషల్ ఫీస్ట్‌గా మారనుంది.

## ఓటీటీలో దూసుకెళ్తున్న తెలుగు క్రైమ్ డ్రామా!




చిన్న సినిమాలో ఓటీటీలో దూసుకెళ్తున్నాయి. థియేటర్స్‌లో అంతగా ఆకట్టుకోలేకపోయినా.. ఓటీటీలో మాత్ర సూపర్ హిట్‌గా నిలుస్తున్నాయి. ఆ లిస్ట్‌లోకి ఇప్పుడు 23 మూవీ కూడా చేరింది. మల్లేశం'ఫేం రాజ్ రాచకొండ దర్శకత్వం వహించిన ఈ క్రైమ్ డ్రామా మే 16న థియేటర్స్‌లో విడుదలై ఆశించిన స్థాయిలో విజయం సాధించలేదు. ఇక రీసెంట్‌గా ఓటీటీలో విడుదలై మంచి వ్యూస్‌తో దూసుకెళ్తోంది. ఒకేసారి మూడు ఓటీటీల్లో ఈ చిత్రం ప్రీమియర్ అవుతోంది. అమెజాన్ ప్రైమ్‌తో పాటు ఆహా, ఈటీవీ విన్‌లోనూ ఈ చిత్రం స్ట్రీమింగ్ అవుతుంది. ప్రైమ్ వీడియోలో ఈ చిత్రం ట్రెండింగ్‌లో ఉంది. అలాగే ఆహాలో ట్రెండింగ్ అవుతున్న టాప్ 10 సినిమాలో టాప్ 2 ప్లేస్‌లో ఈ చిత్రం ఉంది. 23 విషయానికొస్తే..1991లో చిలకలూరిపేటలో జరిగిన బస్సు దహనం సంఘటన ఆధారంగా ఈ సినిమాను తెరకెక్కించారు. సాగర్(తేజ) ఓ పల్లెటూరిలో ఉంటాడు. లోన్ తీసుకుని ఇడ్లీ బండి పెట్టుకోవాలనేది కోరిక. కానీ అప్పు దొరకదు. పొగాకు కూలీ సుశీల(తన్మయి)ని ప్రేమిస్తుంటాడు. పెళ్లి కాకుండానే ఈమెకు ప్రెగ్నెన్సీ వస్తుంది. ఆమెని పెళ్లి చేసుకుని ప్రశాంతంగా జీవించాలంటే డబ్బు కావాలి. దీంతో తన ఫ్రెండ్ దాస్‌తో కలిసి బస్సు దోపిడీ చేయాలని అనుకుంటాడు. కానీ అది అమలు చేసే క్రమంలో ప్రయాణికులు తిరగబడతారు. అనుకోకుండా నిప్పంటుకుని 23 మంది సజీవ దహనం అయిపోతారు. తర్వాత ఏమైంది? కోర్టు ఏం తీర్పు ఇచ్చిందనేదే మిగతా స్టోరీ.

## ‘ఉస్తాద్ భగత్ సింగ్’ షూటింగ్ జోరు.. అన్నపూర్ణ స్టూడియోస్‌లో పవన్ కళ్యాణ్!

టాలీవుడ్ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మరియు దర్శకుడు హరీష్ శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న చిత్రం ‘ఉస్తాద్ భగత్ సింగ్’ గబ్బర్‌సింగ్ తర్వాత వీరిద్దరి కాంబోలో ఈ సినిమా రానుంటడంతో భారీ అంచనాలు ఏర్పడ్డాయి. పవన్ కళ్యాణ్ ప్రస్తుతం రాజకీయాలకు విరామం ఇచ్చి సినిమాలను కంప్లీట్ చేస్తున్నాడు. ఇప్పటికే హరిహర వీరమల్లు, ఓజీ సినిమా షూటింగ్‌లను కంప్లీట్ చేసిన పవన్ ప్రస్తుతం ఉస్తాద్ భగత్ సింగ్‌ని కూడా పూర్తి చేస్తున్నాడు. అయితే ఈ సినిమా షూటింగ్‌కి సంబంధించి ప్రస్తుతం ఒక అప్‌డేట్ వైరలవుతుంది. ప్రస్తుతం అన్నపూర్ణ స్టూడియోస్‌లో ఈ సినిమా చిత్రీకరణ జరుగుతున్నట్లు సమాచారం. పలు కీలక సన్నివేశాలను పవన్ కళ్యాణ్‌తో తెరకెక్కిస్తున్నాడు హరీశ్ శంకర్. ఈ చిత్రంలో పవన్ కళ్యాణ్ సరసన యువ నటి శ్రీలీల సందడి చేయనుంది. ఈ సినిమాకు దర్శకుడు దశరథ్ స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు. సాక్షి వైద్య, అశుతోష్ రానా, గౌతమి, నాగ మహేష్, టెంపర్ వంశీ, కేజీఎఫ్ ఫేమ్ అవినాష్ వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు. నవీన్ యెర్నేని, రవిశంకర్ ఈ భారీ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు.



## ఫ్యాన్స్‌కు రష్మిక అదిరిపోయే ఆఫర్.. ఆ ఒక్కపని చేస్తే లుస్తానంటూ పోస్ట్

స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న వరుస విజయాలతో దూసుకుపోతుంది. కన్నడ ఇండస్ట్రీ నుంచి వచ్చిన ఈ ముద్దుగుమ్మ తక్కువ సమయంలోనే టాలీవుడ్ లో తోప్ హీరోయిన్ గా మారిపోయింది. చలో సినిమాతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టిన రష్మిక తొలి సినిమాతోనే మంచి విజయాన్ని అందుకుంది. ఆతర్వాత గీతగోవిందం సినిమాతో మరో హిట్ ను తన ఖాతాలో వేసుకుంది. ఇలా వరుసగా సినిమాలు చేస్తున్న క్రమంలోనే సూపర్ స్టార్ మహేష్ బాబు సరసన నటించే అవకాశం అందుకుంది. మహేష్ అనిల్ రావిపూడి కాంబోలో వచ్చిన సరిలేరు నీకెవ్వరూ సినిమాలో హీరోయిన్ గా చేసింది. ఈ సినిమా బ్లాక్ బస్టర్ అయ్యింది. ఆతర్వాత పుష్ప సినిమాతో పాన్ ఇండియా స్టార్ అయ్యింది. కేవలం తెలుగులోనే కాదు తమిళ్, హిందీ భాషల్లోనూ సినిమాలు చేసి సక్సెస్ అయ్యింది రష్మిక.ప్రస్తుతం మోస్ట్ వాంటెడ్ బ్యూటీగా మారిపోయింది ఈ చిన్నది. రీసెంట్ గా కుబేర సినిమాతో మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది.. ఈ నేషనల్ క్రష్. అయితే రష్మికాకు ఉన్న ఫ్యాన్ బేస్ గురించి ప్రేత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. రష్మికకు డై హార్ట్ ఫ్యాన్స్ ఉన్నారు. అయితే రష్మికాను కలవాలని చాలా మంది అభిమానులు ఎదురుచూస్తుంటారు. తాజాగా తనను కలవడానికి ఓ క్రేజీ అఫర్ ఇచ్చింది రష్మిక. నేనే నేరుగా మీ వద్దకు వచ్చి కలుస్తాను అని చెబుతుంది ఈ చిన్నది. తాను వచ్చి కలవాలంటే తాను చెప్పిన పని చేయాలి అని అంటుంది.



# ఆ గ్యాప్ కొనసాగుతూనే వచ్చింది. పార్టీకి ఇలా దూరం చేసింది!

రాజాసింగ్.. నిన్న మొన్నటి వరకూ బీజేపీలో ఓ సంచలనం. తెలంగాణలో బీజేపీ ఎదుగుదల కోసం కృషి చేసిన నాయకుల జాబితాలో రాజాసింగ్ కచ్చితంగా ఉంటారు. అయితే పార్టీకి ఉన్నపళంగా రాజీనామా చేశారు రాజాసింగ్. తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవి ఆశించి నామినేషన్ వేయడానికి బీజేపీ కార్యాలయానికి వచ్చిన రాజాసింగ్.. ఆపై కొద్ది సేపటికే పార్టీకి గుడ్ బై అంటూ ప్రకటించారు.

'మీకో దండం.. మీ పార్టీకో దండం' అని రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ' రాంచందర్‌రావుకు పార్టీ పగ్గాలు అప్పగించడంపై తీవ్ర అసంతృప్తితో ఉన్నా. బీజేపీ అధ్యక్ష పదవికి నామినేషన్ వేయాలనుకున్నా. కానీ, నా మద్దతుదారుల్ని బెదిరించారు. నామినేషన్ వేయడానికి వస్తే.. వేయనివ్వలేదు. వాళ్లు అనుకున్న వాళ్లకే పదవి ఇచ్చారు. అందుకే బీజేపీకి రాజీనామా చేస్తున్నా' అని రాజాసింగ్ ప్రకటించారు. అసలు బీజేపీ అధిష్టానంతో రాజాసింగ్‌కు గ్యాప్ ఎలా ఏర్పడింది.. ఎక్కడ ఏర్పడింది అనే అంశాల్లో కొన్నింటిని పరిశీలిస్తే..



**ఆనాటి గ్యాప్.. కొనసాగుతూనే వచ్చింది..!**

రాజాసింగ్ అంటే బీజేపీ అధిష్టానానికి నమ్మకం. అది ఒకప్పుడు మాట. అది క్రమేపీ దూరం అయ్యింది. మూడేళ్ల క్రితం బీజేపీ అధికార ప్రతినిధి నుపూర్ శర్మ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై ప్రత్యక్షంగా మద్దతు ప్రకటించారు రాజాసింగ్. 2022లో నుపూర్ శర్మ ఇస్లాం మత ప్రవక్తపై చేసిన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా తీవ్ర దుమారానికి దారితీశాయి. ఆ వ్యాఖ్యలపై ఆమెను బీజేపీ సస్పెండ్ చేసిన తర్వాత, రాజాసింగ్ ఆమెను సమర్థిస్తూ వీడియో విడుదల చేశారు. ఇది బీజేపీ అధిష్టానం వైఖరిని తప్పుబట్టినట్లయ్యింది. అధిష్టానాన్ని చాలెంజ్ చేసినట్లు ఉండటంతో రాజాసింగ్‌ను వివరణ ఇవ్వాలని కోరింది అధిష్టానం. ఈ క్రమంలోనే రాజాసింగ్ సస్పెన్షన్‌కు గురయ్యారు. 2022 ఆగస్టు 23వ తేదీన రాజాసింగ్‌ను బీజేపీ సస్పెండ్ చేసింది. ఆ తర్వాత 2024 అక్టోబర్ 22వ తేదీన రాజాసింగ్‌పై సస్పెన్షన్ ఎత్తివేయడంతో తిరిగి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం దొరికింది రాజాసింగ్‌కు. అయితే అప్పట్నుంచి అధిష్టానంతో గ్యాప్ మాత్రం కొనసాగుతూనే వచ్చింది. 2024 ఎంపీ ఎన్నికల్లో బీజేపీ నుంచి హైదరాబాద్ ఎంపీగా ఎమ్మెల్యే రాజాసింగ్‌ను పోటీ చేయిస్తే అనూహ్య ఫలితాలు సాధించవచ్చనే చర్చ పార్టీ వర్గాల్లో జోరుగా నడిచింది. అధిష్టానం రాజాసింగ్‌ను హైదరాబాద్ నుంచి పోటీ చేయించాలని చూసింది. ఇక్కడ రాజాసింగ్ మాత్రం ఎంపీగా విముఖత వ్యక్తం చేసిన కారణంగానే ఆయన మళ్లీ ఎమ్మెల్యేగా పోటీ చేశారనేది మరో చర్చ. సస్పెన్షన్ గురైన సందర్భంతో పాటు తరచూ వివాదాలు కూడా రాజాసింగ్-అధిష్టానం మధ్య గ్యాప్‌కు కారణమైంది. ఇటీవల కాలంలో పార్టీ లైన్‌కు భిన్నంగా రాజాసింగ్ వ్యవహరించడంతో ఆయన్ను అధిష్టానం పెద్దగా పట్టించుకోలేదు. ప్రధానంగా తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డిని టార్గెట్ చేస్తూ చేసిన వ్యాఖ్యలతో పాటు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలకు సైతం రాజాసింగ్ మద్దతు పలికారు.

బీఆర్ఎస్-బీజేపీ మధ్య రహస్య ఒప్పందాలు ఉన్నాయన్న కవిత వ్యాఖ్యలను రాజాసింగ్ సమర్థించారు. ఇవన్నీ కూడా అధిష్టానానికి కోపం తెప్పించాయి. రాజాసింగ్ రాజీనామా చేసే క్రమంలో అధిష్టానం పెద్దలు ఎవరూ కూడా ఆయన్ను బుజ్జగించే పని చేయకపోవడమే ఇందుకు ఉదాహరణ. ప్రధానంగా చూసుకుంటే 2022 నుంచే అధిష్టానంతో రాజాసింగ్‌కు సఖ్యత చెడిపోతూ వచ్చిందని, అదే ఇంతవరకూ తెచ్చిందనేది విశ్లేషకుల అభిప్రాయం.

**ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామాపై బీజేపీ సీరియస్**

**హైదరాబాద్:** బీజేపీకి గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామాపై ఆ పార్టీ స్పందించింది. మా పార్టీకి వ్యక్తుల కంటే పార్టీ ముఖ్యం అంటూ ఓ ప్రకటన విడుదల చేసింది. రాజాసింగ్ ఆరోపణల్లో నిజం లేదని.. రాజాసింగ్ క్రమశిక్షణా రాహిత్యం పరాకాష్టకు చేరిందంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది. "రాజాసింగ్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలనుకుంటే స్పీకర్‌కు లేఖ ఇవ్వాలి. పార్టీ అధ్యక్షులకు ఇచ్చిన రాజీనామా లేఖను జాతీయ అధ్యక్షుడికి పంపిస్తున్నాం" అని బీజేపీ పేర్కొంది. కాగా, రాజాసింగ్ తీసుకున్న సంచలన నిర్ణయం.. తెలంగాణ బీజేపీలో కల్లోలం రేపుతోంది. బీజేపీకి రాజీనామా చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. రాంచందర్‌రావుకు పార్టీ పగ్గాలు అప్పగించడంపై తీవ్ర అసంతృప్తితో ఉన్నా.. బీజేపీ అధ్యక్ష పదవికి నామినేషన్ వేయాలనుకున్నా.. కానీ, నా మద్దతుదారుల్ని బెదిరించారు. నామినేషన్ వేయడానికి వస్తే.. వేయనివ్వలేదు. వాళ్లు అనుకున్న వాళ్లకే పదవి ఇచ్చారు. అందుకే బీజేపీకి రాజీనామా చేస్తున్నానని పేర్కొన్నారు.

తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాలని ఎంతో పోరాడాం. కానీ, పార్టీ అధికారంలోకి రాకూడదనే ఎక్కువ మంది కోరుకుంటున్నారు. బీజేపీ కోసం సర్వం ధారపోశాను. నేను, నా కుటుంబం టెర్రరిస్టుల టార్గెట్‌లో ఉన్నాం. పార్టీ కోసం ఇంత పని చేసినా ఏం లాభం?. అందుకే పార్టీకి లవ్ లెటర్ ఇచ్చి వెళ్తున్నా. మీకో దండం.. మీ పార్టీకో దండం. లక్షల మంది కార్యకర్తల బాధను ప్రతిబింబించే రాజీనామా ఇది(అంటూ లేఖను చూపించారాయన). బీజేపీకి రాజీనామా చేసినా.. హిందుత్వం కోసం పోరాడుతూనే ఉంటాను అని రాజాసింగ్ ప్రకటించారు.

# పాశమైలారంలో పేలిన రియాక్టర్

**సంగారెడ్డి : పటాన్‌చెరు అర్బన్:** పాశమైలారం పారిశ్రామికవాడలో జరిగిన పేలుడులో ఎనిమిది మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. పేలుడు ధాటికి వంద మీటర్ల దూరం ఎగిరిపడ్డ కార్మికుల్లో ఐదుగురు అక్కడికక్కడే మరణించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరో ముగ్గురు కార్మికులు చనిపోయారని అధికార వర్గాలు తెలిపాయి. సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామికవాడలో భారీ పేలుడు సంభవించింది. సిగాచీ రసాయన పరిశ్రమలో రియాక్టర్ పేలడంతో మంటలు ఎగిసిపడ్డాయి. ఈ ప్రమాదంలో 26 మంది కార్మికులకు గాయాలయ్యాయి. వీరిలో తీవ్రంగా గాయపడిన 12 మంది మృతిచెందారు. ఘటనాస్థలంలో ఐదుగురు.. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ 7 గురు చనిపోయారు.

పేలుడు ధాటికి కార్మికులు సుమారు 100 మీటర్ల దూరం ఎగిరిపడ్డారు. పేలుడు తీవ్రతకు ఉత్పత్తి విభాగం ఉన్న భవనం కూలిపోగా.. మరో భవనానికి బీటలు వచ్చాయి. పరిశ్రమ లోపల మరికొందరు చిక్కుకున్నట్లు సమాచారం. కార్మికుల్లో పలువురు ఫోన్లు పనిచేయకపోవడంతో వారి కుటుంబసభ్యుల్లో ఆందోళన నెలకొంది.

ఈ ప్రమాదంలో గాయపడిన వారిని చందానగర్, మదీనాగూడలోని ప్రైవేటు ఆస్పత్రులకు తరలించారు. చికిత్స పొందుతున్న వారిలో మరికొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. 11 ఫైరింజన్లతో అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చేందుకు యత్నిస్తున్నారు. ఘటనాస్థలాన్ని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ఎస్పీ పరితోష్ పరిశీలించారు. సహాయక చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. పరిశ్రమ నుంచి ఘాటైన వాసనలు వెలువడుతున్నాయి. దీంతో పరిసర ప్రాంతాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.



**ఘటనాస్థలాన్ని పరిశీలించిన దామోదర రాజనర్సింహ**

సంఘటనా స్థలాన్ని మంత్రులు దామోదర రాజనర్సింహ, వివేక్ వెంకటస్వామి పరిశీలించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సాయాన్ని అందించాలని జిల్లా కలెక్టర్‌ను మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశించారు. వెంటనే సహాయక చర్యలు చేపట్టాలన్నారు. మరోవైపు మాజీ మంత్రి, భారాస నేత హరీశ్‌రావు సంఘటనా స్థలిని పరిశీలించారు. కార్మికులను అడిగి ప్రమాద వివరాలు సేకరించారు. మదీనాగూడలోని ప్రణామ్ ఆస్పత్రిలో 18 మంది చికిత్స పొందుతున్నారని ఆస్పత్రి ఎండీ మనీష్‌గౌర్ తెలిపారు. వీరిలో ఇద్దరు మృతిచెందగా.. ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందన్నారు. మిగిలినవారి పరిస్థితి నిలకడగా ఉందని చెప్పారు.

**క్షతగాత్రుల వివరాలు..**

నగ్నజిత్ బారి (20) (ఒడిశా) రామ్ సింగ్ (50) (ఒడిశా) రాంరాజ్ (25) (బిహార్) రాజశేఖర్ రెడ్డి (40) (ఆంధ్రప్రదేశ్) సంజయ్ ముఖయా (25) (బిహార్) ధన్‌బీర్ కుమార్ దాస్ (28) (బిహార్) నీలాంబర్ (19) (ఒడిశా) సంజయ్ కుమార్ యాదవ్ (28) (ఒడిశా) గణేశ్ కుమార్ (26) (బిహార్) దేవ్‌చంద్ (30) (బిహార్) యశ్వంత్ (30) (విజయవాడ) అభిషేక్ కుమార్ (బిహార్) నాగర్‌జిత్ తివారీ (ఒడిశా)

**పాశమైలారంలో పరిశ్రమ వద్ద ఉద్రిక్తత..**

పాశమైలారంలోని సిగాచి పరిశ్రమలో పేలుడు సంభవించి 12 మంది మృతిచెందిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆ పరిశ్రమ వద్ద ఉద్రిక్తత నెలకొంది. పరిశ్రమలోకి చొచ్చుకెళ్లేందుకు కార్మికుల కుటుంబాలు యత్నించాయి. తమ వారి ఆచూకీ తెలపాలంటూ బంధువులు ఆవేదన వ్యక్తం చేశారు. వారిని పరిశ్రమలోకి వెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నారు.

ఈ క్రమంలో పోలీసులు, కుటుంబసభ్యుల మధ్య తోపులాట చోటు చేసుకుంది. కాగా, ఘటనా స్థలి వద్ద కుటుంబాల రోదనలు మిన్నంటాయి. మరోవైపు మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముందని అధికారులు చెబుతున్నారు. పలువురు కార్మికులు ఇంకా పరిశ్రమలోనే చిక్కుకున్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. ఈ ప్రమాదం జరిగిన సమయంలో పరిశ్రమలో 108 మంది కార్మికులు ఉన్నట్లు సమాచారం. అయితే గాయపడి.. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. వారికి ఐసీయూలో చికిత్స అందిస్తున్నారు.

పాశమైలారం పారిశ్రామికవాడలోని సిగాచి పరిశ్రమలో సోమవారం భారీ పేలుడు సంభవించి మంటలు ఎగసిపడ్డాయి. భారీ పేలుడు సంభవించడంతో ఆ ధాటికి కార్మికులు సుమారు 100 మీటర్ల దూరంలో ఎగిరిపడ్డారు. దీంతో 12 మంది ప్రాణాలు కోల్పోయారు. మరికొంతమంది తీవ్రంగా గాయపడ్డారు. కాగా, ఈ ఘటనతో విషాద ఛాయలు అలుముకున్నాయి.

పేలుడు ధాటికి మూడంతస్తుల భవనం కూలిపోయింది. మరో భవనం బీటలు వారింది. ఇంకోవైపు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈ ఘటనపై ప్రధాని మోదీతోపాటు తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సీఎం రేవంత్ రెడ్డి తదితరులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించాలని ఉన్నతాధిరులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. మరోవైపు.. ఈ పరిశ్రమ వద్ద భారీగా పోలీసులు మోహరించారు.

## బీజేపీ హైకమాండ్ కీలక నిర్ణయం.. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా రామచందర్ రావు!

-మొదటిపేజీ తరువాయి

నామినేషన్ల స్వీకరణ ఉంటుంది. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు నామినేషన్లను స్వీకరిస్తారు. అదేరోజు సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు పరిశీలన, ఉపసంహరణకు అవకాశం కల్పించారు. జూలై 1వ తేదీన అధ్యక్ష ఎన్నిక, ప్రకటన ఉంటుంది. అధ్యక్ష ఎన్నిక ప్రక్రియలో 119 మంది రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, 38 జిల్లా శాఖల అధ్యక్షులు, 17 మంది జాతీయ కౌన్సిల్ సభ్యులు పాల్గొంటారు. రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నికకు సంబంధించిన అంశంపై పార్టీ నాయకత్వం ఇప్పటికే సన్నాహక సమావేశం నిర్వహించింది. రంగారెడ్డి జిల్లా మన్నెగూడ సమీపంలోని ఓ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జ్ అభయ్‌పాటిల్, సంస్థాగత ఇన్‌చార్జ్ చంద్రశేఖర్ తివారి తదితరులు పార్టీ రాష్ట్ర నాయకత్వానికి దిశానిర్దేశం చేశారు.

## శాంతి భద్రతలు, దేశ రక్షణ విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదు

-మొదటిపేజీ తరువాయి

ఫాసిస్ట్ మోడీ పాలనకు వ్యతిరేకంగా ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే తెలంగాణకు వస్తున్నారని తెలిపారు. జూలై 4నఎల్బీస్టేడియంలో జరిగే గ్రామస్థాయి అధ్యక్షుల సభలో ఖర్గే పాల్గొంటారని తెలిపారు. గ్రామ శాఖ అధ్యక్షులు నుంచి మండల, జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, అనుబంధ సంఘాలు రాష్ట్ర స్థాయి నేతల వరకు 25 వేల మంది ఈ సభలో పాల్గొంటారని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. కాగా.. ఎల్బీ స్టేడియంలో జులై 4న ఏర్పాటు చేయనున్న సభ ఏర్పాట్లను ఈరోజు (సోమవారం) కాంగ్రెస్ నేతలు పరిశీలించారు. జూలై 4న ఎల్బీస్టేడియంలో నిర్వహించనున్న గ్రామస్థాయి అధ్యక్షుల సమ్మేళనం సభకు ఏఐసీసీ చీఫ్ ఖర్గే ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ సందర్భంగా సభ ఏర్పాట్లను పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిట శ్రీహరి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి తదితరులు పరిశీలించారు.

## 'మీకో దండం.. మీ పార్టీకో దండం'

**హైదరాబాద్ :** తెలంగాణ బీజేపీలో రాష్ట్ర అధ్యక్ష ఎన్నికల కల్లోలం రేపింది. గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. బీజేపీకి రాజీనామా చేస్తున్నట్లు సోమవారం ప్రకటించారు. చాలాకాలం తర్వాత బీజేపీ కార్యాలయానికి వచ్చిన ఆయన.. కాసేపటికే ఈ ప్రకటన చేయడం గమనార్హం. రాంచందర్‌రావుకు పార్టీ పగ్గాలు అప్పగించడంపై తీవ్ర అసంతృప్తితో ఉన్నా. బీజేపీ అధ్యక్ష పదవికి నామినేషన్ వేయాలనుకున్నా. కానీ, నా మద్దతుదారుల్ని బెదిరించారు. నామినేషన్ వేయడానికి వస్తే.. వేయనివ్వలేదు. వాళ్లు అనుకున్న వాళ్లకే పదవి ఇచ్చారు. అందుకే బీజేపీకి రాజీనామా చేస్తున్నా. రాష్ట్ర అధ్యక్షుడికి రాజీనామా లేఖ ఇవ్వడానికే వచ్చా. నాకు మద్దతుగా ముగ్గురు కౌన్సిల్ సభ్యులు కూడా రాజీనామా చేశారు. రాజాసింగ్ మా పార్టీ సింబల్ మీద గెలిచాడు ఇప్పుడు బీజేపీ ఎమ్మెల్యే కాదని, సస్పెండ్ చేయాలని కిషన్‌రెడ్డే స్పీకర్‌ను కోరాలి. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాలని ఎంతో పోరాడాం. కానీ, పార్టీ అధికారంలోకి రాకూడదనే ఎక్కువ మంది కోరుకుంటున్నారు. బీజేపీ కోసం సర్వం ధారపోశాను. నేను, నా కుటుంబం టెర్రరిస్టుల టార్గెట్‌లో ఉన్నాం. పార్టీ కోసం ఇంత పని చేసినా ఏం లాభం?. అందుకే పార్టీకి లవ్ లెటర్ ఇచ్చి వెళ్తున్నా. మీకో దండం.. మీ పార్టీకో దండం. లక్షల మంది కార్యకర్తల బాధను ప్రతిబింబించే రాజీనామా ఇది(అంటూ లేఖను చూపించారాయన). బీజేపీకి రాజీనామా చేసినా.. హిందుత్వం కోసం పోరాడుతూనే ఉంటాను అని రాజాసింగ్ ప్రకటించారు.

## క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలి

సంగారెడ్డి జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. పాశమైలారం పారిశ్రామిక వాడలోని సిగాచీ రసాయన పరిశ్రమలో సోమవారం ఘోర ప్రమాదం జరిగింది. పరిశ్రమలోని రియాక్టర్ ఒక్కసారిగా భారీ శబ్దంతో పేలిపోవడంతో ఎనిమిది మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే... పాశమైలారంలోని సిగాచీ పరిశ్రమలో రియాక్టర్ పేలడంతో పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడ్డాయి. పేలుడు తీవ్రత ఎంత భారీగా ఉందంటే, ప్రమాద సమయంలో పనిచేస్తున్న కార్మికులు సుమారు 100 మీటర్ల దూరం వరకు ఎగిరిపడ్డారు. ఈ పెను విస్ఫోటనానికి ఉత్పత్తి విభాగం ఉన్న భవనం పూర్తిగా కుప్పకూలింది. సమీపంలోని మరో భవనానికి కూడా బీటలు వారాయి. ప్రమాదం జరిగిన వెంటనే ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ అలుముకుని భయానక వాతావరణం నెలకొంది. ఈ దుర్ఘటనలో మొత్తం ఎనిమిది మంది కార్మికులు మృతి చెందినట్లు అధికారులు ధ్రువీకరించారు. వీరిలో ఐదుగురు ప్రమాదం జరిగిన వెంటనే ఘటనాస్థలంలోనే ప్రాణాలు కోల్పోగా, తీవ్రంగా గాయపడిన మరో ముగ్గురు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు. మరికొందరు కార్మికులు గాయపడినట్లు సమాచారం.

**సీఎం రేవంత్ రెడ్డి స్పందన**

పాశమైలారం పేలుడు ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రమాదం గురించి తెలిసిన వెంటనే ఆయన ఉన్నతాధికారులతో మాట్లాడారు. శిథిలాల కింద చిక్కుకున్న కార్మికులను కాపాడేందుకు అవసరమైన అన్ని సహాయక చర్యలను తక్షణమే చేపట్టాలని ఆదేశించారు. గాయపడిన వారికి సాధ్యమైనంత మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. సీఎం ఆదేశాల మేరకు అధికారులు సహాయక చర్యలను ముమ్మరం చేశారు. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు.

## ఒకే రూట్‌లో వెళ్లేవారుంటే.. వారికి ప్రత్యేక బస్సులు: మంత్రి పొన్నం ప్రభాకర్




**హైదరాబాద్:** నగరంలో కొత్తకాలనీలు పెరుగుతున్నాయని, అందుకు అనుగుణంగా కొత్త రూట్లలో ప్రయాణికుల సౌకర్యాలు పెంచేలా ఆర్టీసీ బస్సులు నడిపిస్తున్నామని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఒకే రూట్‌లో వెళ్లే వారుంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని, వారికి ప్రత్యేక బస్సులు వేస్తామని హామీ ఇచ్చారు. ముషీరాబాద్‌లో పదవీవిరమణ పొందుతున్న 14 మంది ఆర్టీసీ ఉద్యోగులకు మంత్రి శు భాకాంక్షలు తెలిపారు. వారి సేవల్ని కొనియాడారు. అంతకుముందు అధునాతన టెక్నాలజీ ద్వారా ఆర్టీసీ అమలు చేస్తోన్న డిజిటల్ పేమెంట్స్ అమలును మంత్రి పొన్నం పరిశీలించారు. రవాణా శాఖ చెక్‌పోస్టుల మూసివేత అంశం కేంద్రం ప్రతిపాదనలో ఉందని, దానిపై నిర్ణయం తీసుకోవాల్సి ఉందని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం ఈవీ పాలసీ తీసుకొచ్చిందని, రిజిస్ట్రేషన్ ప్రాసెస్‌లో మార్పులు తీసుకొస్తున్నామని తెలిపారు. ఆటోమెటిక్ డ్రైవింగ్ టెస్టులు సాంకేతికంగా అమలు చేసేలా మార్పులు చేస్తున్నామని చెప్పారు. ఆర్టీసీలో అనేక సంస్కరణలు, ఆర్టీసీ ఉద్యోగులకు సంక్షేమ కార్యక్రమాలు చేస్తూ పాత బకాయిలు చెల్లిస్తూ, నూతన నియామకాలు చేపట్టామని, కొత్త బస్సులు కొనుగోలు చేస్తున్నామని వివరించారు. ఆర్టీసీలో ఇప్పటి వరకు 191 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని, వారి ప్రయాణం విలువ రూ.6,300 కోట్లు ఉంటుందని మంత్రి తెలిపారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020, Telangana. **Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: TELTEL/2000/00272. E-mail :** voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.